ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

అనంతపురం

: fb.com/vaartha Digital

Published from Anantapur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

12-4-2026 ఆదివారం సంపుటి: 32 సంచిక: 71 పేజీలు: 08+4 వెల: 8.00

## ఇరాన్ ధ్వంసం పూర్తి.. ఇక ప్లాన్-బి లేదు: ట్రంప్

## ఆర్టెమిస్ సురక్షితంగా భూమికి రాక

# వికసించని 'శాంతి'



చర్చలకోసం పాక్ వచ్చిన ఇరాన్ ప్రతినిధుల బృందం

### ఇస్లామాబాద్‌లో 'అమెరికా, ఇరాన్ మధ్య తొలిరోజు నాలుగు గంటలు చర్చలు

### పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ మధ్యవర్తిత్వం

### స్తంభించిన ఆస్తులు, నిధులు విడుదల చేయాలని ఇరాన్ డిమాండ్

### కొత్త షరతులతో ముందుకు సాగని చర్చలు

### హార్ముజ్‌పై కొనసాగుతున్న ప్రతిష్టంభన



శనివారం ఇస్లామాబాద్ చేరుకున్న జెడివాన్స్ బృందం

**ఇస్లామాబాద్, ఏప్రిల్ 11:** ఇరాన్‌పై యుద్ధం ముగింపు కోసం అమెరికా, ఇరాన్ దేశాలమధ్య జరుగుతున్న శాంతి చర్చల్లో పురోగతి కనిపించకపోయినా ఒకరి డిమాండ్ల చార్టర్ మరొకరు పంచుకున్నారు. >>2



శనివారం మహాత్మా జ్యోతిబా పూలే జయంతిసందర్భంగా ఆయన విగ్రహానికి నివాళి అర్పిస్తున్న మంత్రులు

# సామాజిక సమానత్వం పూలే చూపిన మార్గం

### ఆయన ఆశయాలకు అనుగుణంగానే గురుకుల పాఠశాలలు

### బిసిల అభ్యున్నతికి పలు కార్యక్రమాలు అమలు

### రాష్ట్ర పండుగగా ఘనంగా జ్యోతిబా పూలే జయంతి

### పూలే కలలను నిజం చేద్దామన్న మంత్రులు

### అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, సవిత, సత్యకుమార్

**విజయవాడ, ఏప్రిల్ 11, ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలోని తుమ్మలపల్లి కళా క్షేత్రంలో శనివారం బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతి బా పూలే 200 వ జయంతి (ద్విశతాబ్ది) రాష్ట్ర స్థాయి వేడుకలు ఘనంగా పండుగ వాతావరణంలో నిర్వహించారు. ఈసందర్భంగా రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖామాత్యులు ఎస్.సవిత మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబా పూలే ఆశయాలను కొనసాగిస్తూ ఈ స్థాయిలో సేవచేసే అవకాశం తనకు గర్వకారణమని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు >>2

# పాజిటివ్ ఓట్లు పెంచుకోండి



శనివారం టిడిపి కార్యకర్తల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న సిఎం చంద్రబాబు నాయుడు

### పార్టీనేతలు, కార్యకర్తలకు సిఎం చంద్రబాబు సలహా

### పార్టీ బలోపేతానికి 'ఇ-3' కార్యక్రమం

### ప్రభుత్వం కష్టాలు ప్రజలకు వివరించాలి

### శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి

**విజయవాడ,ఏప్రిల్ 11,ప్రభాతవార్తప్రతినిధి:** పార్టీ కార్యకర్తల ఆర్థిక బలోపేతానికి ఇ3(ఎథికల్ ఎకనమిక్ ఎంపవర్మెంట్) కార్యక్రమం అమలు చేస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. క్లీన్ ఎనర్జీని ఎంకరేజ్ చేస్తూ, క్లీన్ పాలిటిక్స్ కూడా చేస్తున్నాంమన్నారు. టీడీపీని క్లీన్ పాలిటిక్స్‌కు కేరాఫ్ అడ్రస్‌గా నిలిపేలా కార్యకర్తలు పనిచేయాలని సూచించారు. పాజిటివ్ పాలిటిక్స్ చేయాలని, పాజిటివ్ ఓట్లు పెంచుకోవాలన్నారు. ప్రభుత్వం పడుతున్న కష్టాన్ని కూడా ప్రజలకు అర్థమయ్యేలా చెప్పాలని పార్టీ నేతలు, కార్యకర్తల కోసం ఈ3 కార్యక్రమం తీసుకొస్తానని సీఎం చంద్రబాబు అన్నారు. ఎన్టీఆర్ భవన్‌లో శిక్షణ తీసుకుంటున్న నేతలు, కార్యకర్తలతో సీఎం చంద్రబాబు కాఫీ తాగుతూ ముచ్చటించారు. వారికి పలు సూచనలు చేశారు. రాష్ట్రంలో క్లీన్ అండ్ గ్రీన్ చేపట్టామని, క్లీన్ ఎనర్జీని ఎంకరేజ్ చేస్తున్నామన్నారు. అదేవిధంగా క్లీన్ పాలిటిక్స్ కూడా చేస్తున్నామన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. రాష్ట్రం కోసం ప్రభుత్వం పడుతున్న కష్టాన్ని కూడా ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని దిశానిర్దేశం చేశారు. క్షేత్రస్థాయిలో పథకాల అమలు తీరుపై నాయకులు, కార్యకర్తల నుంచి ఆయన ఫీడ్‌బ్యాక్ తీసుకున్నారు. ప్రత్యర్థి పార్టీల దుర్మార్గాలను సామాన్య కార్యకర్త సైతం మెరుగ్గా విశ్లేషించేలా రాజకీయ అవగాహన పెంచుకోవాలని సూచించారు. తన కుటుంబం మాదిరిగానే టీడీపీ కుటుంబం కోసమూ ఆలోచిస్తున్నా అని అన్నారు. టీడీపీ కార్యాలయంలో శిక్షణా తరగతులకు హాజరైన సీఎం చంద్రబాబు పార్టీ నేతలు, కార్యకర్తలకు శిక్షణ ఇప్పిస్తున్నామన్నారు. నేతలు, కార్యకర్తలతో తన అభిప్రాయాలను పంచుకున్నారు. క్షేత్రస్థాయిలో కార్యక్రమాల అమలుపైనా అభిప్రాయాలు తీసుకున్న చంద్రబాబు ప్రత్యర్థి పార్టీ దుర్మార్గాలను మెరుగ్గా విశ్లేషించేలా అవగాహన పెంచుకోవాలని సూచించారు. వివిధ పథకాల అమలుపైనా నేతలు, కార్యకర్తల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. క్షేత్రస్థాయిలో వివిధ పథకాలు, కార్యక్రమాలు, రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను ప్రత్యర్థి పార్టీ దుర్మా ర్గాలను సామాన్య కార్యకర్తలైనా మెరుగ్గా విశ్లేషించేలా అవగాహన పెంచుకోవాలని నేతలకు ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. పార్టీ కార్య కర్తల ఆర్థికబలోపేతానికి ఇ3 కార్యక్రమం అమలు >>2

## అభివృద్ధి నిరంతర ప్రక్రియ: సిఎం చంద్రబాబు 2లో

# కీచక పోలీసుపై సస్పెన్షన్ వేటు



### జంటల ఏకాంత వీడియోలు తీసి మాచర్ల ఎఎస్ఐ బెదరింపులు

### డబ్బులతో పాటు కోరికలు తీర్చాలని మహిళలకు వేధింపులు

### సస్పెండ్ చేసిన గుంటూరు ఐజి త్రిపాఠి

**గుంటూరు ఏప్రిల్ 11 ప్రభాత వార్త ప్రతినిధి :** ప్రజల మాన, ప్రాణాలకు రక్షణగా నిలవాల్సిన పోలీసులు కీచక పర్వానికి తెర తీస్తున్నారు. డబ్బులు ఇవ్వాలని, కోరికలు తీర్చాలని మహిళలను వేధింపులకు గురి చేస్తున్నారు. పల్నాడుజిల్లా మాచర్లలో ఏకాంతంగా వున్న జంటలను >>2


# మహిళలపై దాడులు జరిపితే కఠిన చర్యలు

### సిఎం చంద్రబాబు

**విజయవాడ ఏప్రిల్ 11 ప్రభాతవార్త ప్రతనిధి:** కడప జిల్లా ఖాజీపేటలో బాలిక గొంతుకోసి హత్య చేసిన ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరా తీశారు. మహిళలు, బాలికలపై దాడులకు తెగబడితే కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. బాధితులకు న్యాయం చేసే విషయంలో నిందితులని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించరాదని స్పష్టం చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చూడాలని పోలీసులు, ఉన్నతాధికారులను సీఎం ఆదేశించారు.

# వ్యూహాత్మకంగా అమరావతి ఔటర్ రింగ్‌రోడ్డు

**విజయవాడ,ఏప్రిల్ 11,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీరాజధాని అమరావతిలో గుంటూరు, విజయవాడ చుట్టూ నిర్మించనున్న ఔటర్ రింగ్ రోడ్‌లో మొత్తం 19 ప్రాంతాల్లో ఇంటర్‌ఛేంజ్‌లు ఏర్పాటు చేసే దిశలో కార్యచరణ అమలు కానున్నది.విజయవాడ హైదరాబాద్ జాతీయ రహదారిలో కంచికచర్ల సమీప ప్రాంతం నుంచి ఓఆర్ఆర్ అనేది ప్రారంభమవుతుంది. ఇక్కడ అమరావతి ఔటర్ రింగ్ రోడ్డులో భాగంగా తొలి ఇంటర్‌ఛేంజ్‌ను నిర్మించనున్నారు. ఔటర్ రింగ్ రోడ్ యాక్సెస్ కంట్రోల్ గ్రీన్‌ఫీల్డ్ రోడ్ అవ్వడంతో వాహనదారులు ఎక్కడపడితే అక్కడ ఓఆర్ఆర్‌లోకి ప్రవేశించేందుకు గానీ, అందులోనుంచి బయటకు వచ్చేందుకుగానీ ఎటువంటి అవకాశం ఉండదు.అమరావతి ఔటర్ రింగ్ రోడ్డులో 4వ కిలోమీటర్ల వద్ద పొన్నవరం సమీపంలో రెండవ ఇంటర్‌ఛేంజ్ వస్తుంది. చెవిటికల్లు నుంచి కంచికచర్ల, జుజ్జూరు మీదుగా ఎర్రుపాలెం వైపు వెళ్లేటువంటి స్టేట్ రహదారి అమరావతి ఔటర్ రింగ్ రోడ్డులో 4వ కిలోమీటరు వద్ద క్రాస్ అవుతుంది.విజయవాడ – ఖమ్మం– నాగపూర్ ఎకనమిక్ కారిడార్‌ను దుగ్గిరాలపాడు




### 19 ప్రాంతాల్లో ఇంటర్‌ఛేంజ్‌ల ఏర్పాటు

### కేంద్రం పరిశీలనలో ఒఆర్ఆర్ డిపిఆర్

### ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు, గుంటూరు, పల్నాడు జిల్లాల పరిధిలో 190 కి.మీ మేర ఒఆర్ఆర్

సమీపంలో అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు క్రాస్ చేసిన ప్రాంతంలో ఇంటర్‌ఛేంజ్ నిర్మించనున్నారు. అమరావతి ఔటర్ రింగ్ రోడ్డులో 18వ కిలోమీటర్ల వద్ద ఇది వస్తుంది.విజయవాడ నుంచి భద్రాచలం, రాయ్‌పూర్, జబల్‌పూర్ మీదుగా ఉత్తరాఖండ్‌లోని సితార్‌గంజ్ వరకు వెళ్లేటువంటి జాతీయ రహదారి మైలవరానికి దగ్గరలో ఓఆర్ఆర్‌ను 31వ కిలోమీటరు వద్ద క్రాస్ చేస్తుంది. ఓఆర్ఆర్‌లో 4243వ కిలోమీటర్లలకు మధ్య ఐదవ ఇంటర్‌ఛేంజ్ అనేది వస్తుంది. విజయవాడ నుంచి ఈదర, సీతారామపురం మీదుగా నూజివీడు వైపు వెళ్లేటువంటి రాష్ట్ర రహ దారి బొద్దనపల్లి సమీపంలో ఓఆర్ఆర్‌ను క్రాస్ >>2



కీసర దగ్గర రోడ్డు ప్రమాద దృశ్యం, ఇన్‌సెట్ మృతుడు శ్రీనివాసరావు

## బిఎండబ్ల్యు కారుపై

# భారీ ట్యాంకర్ బోల్తా

### కీసర్ టోల్‌గేట్ వద్ద ఘోర ప్రమాదం

### హైదరాబాద్‌కు చెందిన సీనియర్ న్యాయవాది శ్రీనివాసరావు మృతి

### విజయవాడ నుంచి హైదరాబాద్ వెళ్తుండగా దుర్ఘటన

**విజయవాడ,ఏప్రిల్11,ప్రభాతవార్తప్రతినిధి:** కంచికచర్ల మండలం కీసర టోల్ గేట్ వద్ద ఘోర రోడ్డుప్రమాదం జరిగింది. బీఎండబ్ల్యూ కారుపై సిమెంట్ లోడుతో వెళ్తున్న భారీ ట్యాంకర్ బోల్తాపడింది. విజయవాడ నుంచి హైదరాబాద్ వెళ్తున్న కారు, టోల్ కట్టేందుకు ప్లాజా వద్ద ఆగింది. వేగంగా వచ్చిన ట్యాంకర్ అదుపుతప్పి దానిపై బోల్తాపడింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న హైదరాబాద్‌కు చెందిన ఏపీ, తెలంగాణ హైకోర్టుల సీనియర్ న్యాయవాది బొద్దులూరి శ్రీనివాసరావు మృతిచెందారు.ప్రమాదం జరిగిన వెంటనే అప్రమత్తమైన టోల్ గేట్ సిబ్బంది, పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. మూడు జేసీబీల సహాయంతో అతికష్టంగా మీద లారీని పైకి లేపారు. >>2

## రోడ్డు ప్రమాద బాధితులకు

# రూ.1.5 లక్షల ఫ్రీ వైద్యం

**విజయవాడ, ఏప్రిల్ 11, ప్రభాతవార్తప్రతినిధి:** రోడ్డు ప్రమాదాల క్షతగాత్రులకు ఉచిత తక్షణ వైద్యం సహాయం అందించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎంరాహత్ పథకాన్ని డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు ద్వారా అమలుకు అవసరమైన చర్యలు పూర్తి కావచ్చాయని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. త్వరలోనే పూర్తిస్థాయిలో పథకం అమలులోనికి వస్తుందని చెప్పారు. రోడ్డు ప్రమాద బాధితులకు ఖిగోల్డెన్ఖి అవర్లో రూ.1.5 లక్షల వైద్యాన్ని ఉచితంగా అందించేందుకు ఉద్దేశించిన పీఎంరాహత్ పథకాన్ని ట్రస్టు అనుబంధ గుర్తింపు పొంది ఆర్థో, పాలీట్రామా సేవలు అందుబాటులో ఉన్న 687 ప్రైవేట్, 17 ప్రభుత్వాసుపత్రుల్లో అమలు చేస్తున్నామని ప్రకటించారు. పీఎం రాహత్ పథకం అమలు కోసం ట్రస్టు కార్యాలయంలో ఓ ప్రత్యేకవిభాగాన్ని ఏర్పాటు చేసి నట్లు




### పిఎం రాహత్ పథకం ఎన్టీఆర్ వైద్య సేవాట్రస్టు ద్వారా అమలుకు చర్యలు

### గోల్డెన్ అవర్‌లో చికిత్స ద్వారా బాధితుల ప్రాణాలకు భరోసా: మంత్రి సత్యకుమార్

తెలిపారు. రోడ్డు ప్రమాద బాధితుల ఆర్థిక పరిస్థితులు, స్థానికతతో సంబంధం లేకుండా ఎవరికైనా సరే అసుపత్రుల్లో చేరినప్పుడు తక్షణ సాయం కింద ఏడు రోజులపాటు లేదా రూ.1.5 లక్షల విలువైన వైద్యాన్ని ఉచితంగా అసుపత్రులు అందించాలని మంత్రి సత్యకుమార్ స్పష్టంచేశారు. ఇన్ పేషెంట్ గా ఏడు రోజులు పాటు ఆసుపత్రిలో ఉండే అవకాశం ఉందని చెప్పారు. ఈ పథకం అమలులో ముఖ్యంగా ఖిగోల్డెన్ అవర్లో నగదు రహిత విధానంలో చికిత్స అందించడంవల్ల విలువైన ప్రాణాలు దక్కుతాయన్నారు. సత్వర చికిత్సతో త్వరగా క్షతగాత్రులు కోలుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. మినిస్ట్రీ ఆఫ్ రోడ్డు ట్రాన్స్ పోర్ట్ అండ్ హైవేస్ మోటారు వెహికల్ యాక్ట్162, 1988 అనుగుణంగా తీసుకో వాల్సిన చర్యలపై ట్రస్టు ద్వారా >>2

# చెన్నైలో రజనీకాంత్, ధనుష్ ఇళ్లకు బాంబు బెదిరింపులు

12-4pg2exHMNWJQE.qxd:12-4pg2exHMNWJQE.qxd 12/04/26 12:10 AM Page 1





శనివారం జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న సిఎం చంద్రబాబు, మంత్రులు అనగాని, సవిత

# పాజిటివ్ ఓట్లు పెంచుకోండి

>> చేస్తామని ప్రకటించారు.క్లీన్ అండ్ గ్రీన్ చేపట్టాం, క్లీన్ ఎనర్జీని ఎంకరేజ్ చేస్తున్నాం, గతానికంటే టీడీపీ ఓట్ బ్యాంక్ పెరగాల్సి అని సీఎం చంద్రబాబు సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలతో పాటు.. ప్రభుత్వం పడుతున్న కష్టాన్ని కూడా ప్రజలకు అర్థమయ్యేలా చెప్పాలని నేతలకు తెలియజేసారు. పార్టీ నేతలు, కార్యకర్తల కోసం ని3 ప్రోగ్రాం తీసుకొస్తామని చెప్పారు. ట చేపడతామన్నారు. నా కుటుంబం కోసం ఏ విధంగా ఆలోచన చేశానో... టీడీపీ కుటుంబం కోసం అదేవిధంగా ఆలోచన చేస్తున్నామని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. గత ప్రభుత్వ వైఖరిని దుయ్యబడుతూ, రాష్ట్రంపై పగ పట్టినట్లుగా వ్యవహరించారని చంద్రబాబు ఆరోపించారు. బాబాయిని చంపి నా చేతిలో కత్తి పెట్టిన వాళ్లు ఎలాంటి రాజకీయమైనా చేస్తారు. అమరావతి పనులు వేగంగా జరుగుతుంటే చూసి సహించలేక అవినీతి జరిగిందని ఆరోపణలు చేస్తున్నారు. ఫ్యాక్షనిస్టులు, ముఠా నాయకుల కంటే ఘోరంగా రాష్ట్రాభివృద్ధిని అడ్డుకుంటున్నార్శు అని మండిపడ్డారు. రాష్ట్రానికి రాజధాని అమరావతేనని పార్లమెంట్ చట్టబద్ధత కల్పించడంపై సీమ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని, సభకు హాజరైన ప్రజలు జై అమరావతి నినాదాలతో తమ మద్దతు తెలిపారని గుర్తుచేశారు.



మారిషస్‌కు ఎలక్ట్రిక్ బస్సులను అందించి సందర్భంగా ఆదేశ ప్రధాని నవీన్ రామ్‌గులామ్, ఇతర ప్రతినిధులతో భారత విదేశాంగమంత్రి జైశంకర్

# వ్యూహాత్మకంగా అమరావతి ఔటర్ రింగ్‌రోడ్డు

>>చేస్తుండటంతో ఇక్కడ ప్రధానంగా ఇంటర్‌ఛేంజ్ ను నిర్మించనున్నారు. అమరావతి ఔటర్ రింగ్ రోడ్డులో 48వ కిలోమీటర్ల వద్ద ఆరవ ఇంటర్‌ఛేంజ్ అనేది విజయవాడ నుంచి ఆగిరిపల్లి మీదుగా నూజివీడు వెళ్లే రాష్ట్ర రహదారిలో ఆగిరిపల్లి సమీపంలో అమరావతి ఔటర్ రింగ్ రోడ్డును దాటుతుంది. ఓఆర్ఆర్‌లో 66వ కిలోమీటర్ల వద్ద ఏడో ఇంటర్‌ఛేంజ్ అనేది కోల్‌కతాచెన్నై జాతీయ రహదారిని పొట్టిపాడు వద్ద అమరావతి ఔటర్ రింగ్ రోడ్డులో క్రాస్ చేస్తుంది. అమరావతి ఔటర్ రింగ్ రోడ్డులో 72 కిలోమీటర్ల వద్ద ఎనిమిదవ ఇంటర్‌ఛేంజ్ అనేది గన్నవరం నుంచి ఉంగుటూరు, పుట్టగుంట మీదుగా హనుమాన్‌జంక్షన్ వెళ్లేటటువంటి రాష్ట్ర రహదారిని ఔటర్ రింగ్ రోడ్డు వెన్నూతల వద్ద దాటుతుంది. అమరావతి ఔటర్ రింగ్ రోడ్డులో 8081వ కిలోమీటర్ల వద్ద తొమ్మిదో ఇంటర్‌ఛేంజ్ అనేది ముఖ్యంగా కంకిపాడు నుంచి మానికొండ, కలవపాముల మీదుగా గుడివాడ వెళ్లే రాష్ట్రరహదారిని మానికొండ సమీపంలో ఉన్న ఔటర్ రింగ్ రోడ్డును దాటుకొని వెళ్తుంది. అమరావతి ఔటర్ రింగ్ రోడ్డులో 86వ కిలోమీటర్ల వద్ద పదో ఇంటర్‌ఛేంజ్ ముఖ్యంగా మచిలీపట్నం- విజయవాడ హైవేని చలివేంద్రపాలెందావులూరు మధ్య ఔటర్ రింగ్ రోడ్డును దాటుతుంది. అమరావతి ఔటర్ రింగ్ రోడ్డులో 106వ కిలోమీటర్ల వద్ద 11వ ఇంటర్‌ఛేంజ్ గుంటూరు నుంచి కొలకలూరు, నందివెలుగు, అత్తోట మీదుగా తూములూరు వైపు వెళ్లే రాష్ట్ర రహదారిని నందివెలుగు వద్ద ఔటర్ రింగ్ రోడ్డును క్రాస్‌చేస్తుంది. తెనాలి సమీపంలో అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు నుంచి కోల్‌కతాచెన్నై హైవేలో కాజ వరకు 17.5 కిలోమీటర్ల స్పర్ రోడ్ నిర్మిస్తున్నారు. దీంతో ఈ స్పర్ రోడ్ మొదలయ్యేచోట ఔటర్ రింగ్ రోడ్డులోని 110వ కిలోమీటర్ల వద్ద ఇంటర్‌ఛేంజ్ ను నిర్మించనున్నారు. అమరావతి ఔటర్ రింగ్ రోడ్డులో నారాకోడూరు సమీపం నుంచి కోల్‌కతాచెన్నై హైవేలో గుంటూరు శివారు బుడంపాడు వరకు 5.5 కి.మీ.ల మరో స్పర్ రోడ్ నిర్మించనున్నారు. ఔటర్ రింగ్ రోడ్డులో 123 కిలోమీటర్ల వద్ద ఈ స్పర్ రోడ్ మొదలవనుండగా, ఇక్కడ ఇంటర్‌ఛేంజ్ ను నిర్మిస్తారు. అమరావతి ఔటర్ రింగ్ రోడ్డులో 129వ కిలోమీటర్ల వద్ద 14వ ఇంటర్‌ఛేంజ్ కేకేఆర్, కేఎస్ఆర్ ఇంజినీరింగ్ కళాశాలకు సమీపంలోకి వస్తుంది. అమరావతి ఔటర్ రింగ్ రోడ్డులో 135వ కిలోమీటర్ల వద్ద 15వ ఇంటర్‌ఛేంజ్ గుంటూరు నుంచి ప్రత్తిపాడు వెళ్లేటటువంటి రాష్ట్ర రహదారిని పుల్లడిగుంట వద్ద ఔటర్ రింగ్ రోడ్డు దాటుతుంది.

**ఇంటర్‌ఛేంజ్16:** అమరావతి ఔటర్ రింగ్ రోడ్డులో 140వ కిలోమీటర్ల వద్ద 16వ ఇంటర్‌ఛేంజ్ అనేది కోల్‌కతాచెన్నై హైవేని గుంటూరు శివారు లింగాయపాలెం సమీపంలో అమరావతి ఔటర్ రింగ్ రోడ్డులో క్రాస్ చేస్తుండటం గమనార్హం. అమరావతి ఔటర్ రింగ్ రోడ్డులో 149వ కిలోమీటర్ల వద్ద 17వ ఇంటర్‌ఛేంజ్ ప్రధానంగా అనంతపురంగుంటూరు హైవే, కొండమోడు నుంచి పేరేచెర్ల హైవేలను మేడికొండూరు సమీపంలో అమరావతి ఔటర్ రింగ్ రోడ్డులో దాటుతుంది. అమరావతి ఔటర్ రింగ్ రోడ్డులో 170 171 కిలోమీటర్ల మధ్య 18వ ఇంటర్‌ఛేంజ్ అనేది పెదకూరపాడు నుంచి అమరావతి వెళ్లేటటువంటి రాష్ట్ర రహదారిని బలుసుపాడు వద్ద ఉన్న ఔటర్ రింగ్ రోడ్డు వద్ద క్రాస్ చేస్తుంది. కోల్‌కతాచెన్నై హైవేలో కాజ వద్ద 19వ ఇంటర్‌ఛేంజ్ అనేది ఔటర్ రింగ్ రోడ్డులో తెనాలివైపు నుంచి వచ్చేటటువంటి స్పర్‌రోడ్ కాజ వద్ద కోల్‌కతా చెన్నై హైవేలో కలుస్తుంది. ఈ పాయింట్ వద్ద 19వ ఇంటర్‌ఛేంజ్ ను నిర్మించనున్నారు.

ఈ నూతనంగా నిర్మించేటటువంటి 19 ఇంటర్‌ఛేంజ్ జంక్షన్ల వద్ద మాత్రమే ఇందుకు అవకాశం ఉంటుంది. ప్రధానంగా ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు, గుంటూరు, పల్నాడు జిల్లాల పరిధిలో 190 కిలోమీటర్ల ఔటర్ రింగ్ రోడ్ ఉంటుంది. అది ఎన్ని జాతీయ, రాష్ట్ర రహదారులను అధిగమిస్తుందో ఆ ప్రాంతాల్లో ఇంటర్ ఛేంజ్‌లు నిర్మించేలా అధికారులు ప్రతిపాదించారు. అది కోల్‌కతా చెన్నై హైవేని, మచిలీపట్నంవిజయవాడహైదరాబాద్ హైవేని రెండేసి చోట్ల క్రాస్‌చేస్తుంది. ముందుగా 17 ఇంటర్‌ఛేంజ్ లనే జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ ప్రతిపాదించింది. అంతే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం కోరడంతో మరో రెండింటిని పెంచారు. ప్రస్తుతం ఔటర్ రింగ్ రోడ్ డీపీఆర్ కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ పరిశీలనలో ఉంది. మరో రెండు మూడు నెలల వ్యవధిలో దీనికి కేంద్రం ఆమోదం తెలిపే అవకాశం ఉంది.

# అభివృద్ధి నిరంతర ప్రక్రియ: సిఎం చంద్రబాబు

## మావిగన్ ప్రకటనలకు ప్రజలే సమాధానం చెబుతారు

**విజయవాడ,ఏప్రిల్ 11,ప్రభాతవార్తప్రతినిధి:** జగన్ మావిగన్ విమర్శలకు అమరావతి అభివృద్ధే సమాధానం ఇస్తుందని సీఎం చంద్రబాబు తెలిపారు. పిచ్చిపట్టినట్లు చేసే మావిగన్ ప్రకటనలకు ప్రజలే సమాధానం చెబుతారని అన్నారు. తెలంగాణ మొత్తం ఆదాయంలో 70శాతం హైదరాబాద్ నుంచి వస్తోందని, తలసరి ఆదాయంలో తెలంగాణ తొలి స్థానంలో ఉందంటే హైదరాబాదే కారణమన్నారు. రాజధాని అమరావతి స్వయం ఆర్థికాభివృద్ధి ప్రాజెక్టు అని ఇక అభివృద్ధికి ముగింపు అనేది ఉండదని సీఎం చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌కు ఓఆర్ఆర్, ఎయిర్‌పోర్ట్, ఐటీలు ఆదాయాన్ని పెంచాయని, సైబరాబాద్ వల్ల హైదరాబాద్ అభివృద్ధి చెందుతూనే ఉందన్నారు. హైదరాబాద్, బెంగళూరు నగరాలు నిరంతరం విస్తరిస్తూనే ఉన్నాయని గుర్తుచేశారు. ఔటర్ రింగ్ రోడ్డు, ఎయిర్ పోర్ట్, ఐటీ, నాలెడ్జ్ ఎకానమీ అన్నీ హైదరాబాద్ ఆదాయాన్ని అమాంతం పెంచాయన్నారు. తెలంగాణ రాష్ట్ర మొత్తం ఆదాయంలో 70 శాతం కేవలం హైదరాబాద్ నుంచే వస్తోందని తెలిపారు. తలసరి ఆదాయంలో తెలంగాణ దేశంలోనే తొలి స్థానంలో ఉందంటే, దానికి కారణం హైదరాబాద్ నగరమేనని స్పష్టం చేశారు. సైబరాబాద్ వల్ల హైదరాబాద్ నేటికీ అభివృద్ధి చెందుతూనే ఉందన్నారు. రాజధాని అమరావతి కూడా అచ్చం ఇదే హైదరాబాద్ తరహాలో అభివృద్ధి చెందుతుందని సీఎం విశ్వాసం వ్యక్తం చేశారు. అమరావతి కూడా ఇదే తరహాలో అభివృద్ధి చెందుతుందని, అభివృద్ధి ఒక్కరోజుతో ఆగదు, అది నిరంతర ప్రక్రియ అని సీఎం పేర్కొన్నారు. అమరావతి భవిష్యత్తుపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టమైన విజన్‌ను వివరించారు. రాజధాని అమరావతి అనేది ఒక స్వయం ఆర్థికాభివృద్ధి (సెల్ఫ్ ఫైనాన్స్) ప్రాజెక్టు అని ఆయన స్పష్టం చేశారు. ఇక్కడ ప్రభుత్వానికి ఏకంగా 5 వేల ఎకరాల ల్యాండ్ బ్యాంక్ ఉందన్నారు. ప్రస్తుత మార్కెట్ రేట్ల ప్రకారం ఎకరం రూ. 10 కోట్లు విలువ వేసుకున్నా, ఆ భూమి మొత్తం విలువ రూ. 50 వేల కోట్లు అవుతుందని లెక్కలు చెప్పారు. భవిష్యత్తులో ఎకరం రూ. 20 కోట్లకు చేరితే, ఆ భూమి విలువ ఏకంగా లక్ష కోట్లకు చేరుతుందని వివరించారు. అమరావతి గురించి, ఇటువంటి వాస్తవాలు తెలియని వారు చేసే విమర్శలను అస్సలు పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. తెలియకుండా మాట్లాడుతున్నారని అన్నారు. "విధ్వంసం చేసే వ్యక్తులు స్వేచ్ఛగా తిరిగితే రాష్ట్రంలోని మహిళలకు భద్రత ఎలా ఉంటుంది? అలాంటి వారిని అరెస్టు చేయడానికి నాకు నిమిషం పట్టదు, కానీ చట్టం తన పని తాను చేసుకుపోతుంది" అని హెచ్చరించారు. రాష్ట్ర పునర్నిర్మాణ ప్రక్రియ మొదలైందని, విధ్వంసకర శక్తులను ఐక్యంగా ఓడించాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు.

# వికసించని 'శాంతి'

>> తొలిరోజు నాలుగు గంటలపాటు జరిగిన చర్చల్లో ఇరాన్ తన ప్రధాన డిమాండ్ స్తంభించిన ఆస్తులు, నిధులు విడుదలచేయాలని, హర్మూజ్ మాదేనని చెపుతూ లెబనాన్ దాడులు నిలిపివేయాలని డిమాండ్లుపెట్టింది. పాకిస్తాన్ రాజధాని ఇస్లామాబాద్‌లో అమెరికాఇరాన్ దేశాల మధ్య జరుగుతున్న చర్చల్లో ట్విస్ట్‌ల మీద ట్విస్టులు చోటు చేసుకుంటున్నాయి. అమెరికా ముందు మరోసారి కొత్త షరతులు ముందు పెట్టింది ఇరాన్. ముఖ్యంగా నాలుగు షరతులపై రాజీ లేదని ఇరాన్ ప్రతినిధి బృందం స్పష్టం చేసింది. కాల్పుల విరమణతో పాటు తాజా షరతులు కూడా ముఖ్యమే అని వెల్లడించింది. ఇక అమెరికా, ఇరాన్ ప్రతినిధి బృందాలకు విందు ఏర్పాటు చేశారు పాక్ ప్రధాని షాబాజ్ షరీఫ్. చర్చలు సానుకూలంగా జరుగుతున్నాయని, ఆశాజనకమైన ఫలితాలు వస్తాయని పాక్‌ప్రధాని వెల్లడించారు. అయితే ఇరాన్‌పెట్టిన కొత్తషరతులతో మళ్లీ చర్చలకు బ్రేక్‌పడింది. హర్మూజ్ జలసంధిపై తమ సార్వభౌమత్వాన్ని అంగీకరించాలని ఇరాన్ డిమాండ్ చేసింది. ఫ్రీజ్ చేసిన ఆస్తులను విడుదల చేయాలని కోరింది. ఓవైపు చర్చలు జరుగుతున్న సమయంలో హర్మూజ్ జలసంధి దగ్గర అమెరికా నౌకలు రావడంపై ఇరాన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇరాన్ అభ్యంతరం తరువాత అమెరికా నౌకలు వెళ్లిపోయాయి. ఖతార్‌తో సహా వివిధ దేశాల్లో 11 లక్షల కోట్ల ఇరాన్ నిధులను ఫ్రీజ్ చేశారు. స్తంభింపచేసిన నిధులన్నీ విడుదలచేయాలని ఇరాన్ డిమాండ్‌చేసింది. తమ డిమాండ్లపై వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని ఇరాన్ స్పష్టం చేసింది. తమ ఖాతాలను డీఫ్రీజ్ చేయాలన్నది ప్రధాన డిమాండ్ అని ఇరాన్ ప్రతినిధి బృందం చెబుతోంది. లెబనాన్‌తో సహా పశ్చిమాసియాలో కాల్పుల విరమణ అమలు చేయాలని ఇరాన్ డిమాండ్ చేసింది. యుద్ధ నష్టపరిహారం చెల్లించాలని కోరింది. అయితే ఇరాన్ డిమాండ్లకు అంగీకరించే ప్రసక్తే లేదని వైట్‌హౌస్ తేల్చిచెప్పింది. మా దగ్గర అందరికంటే ఎక్కువ ముడిచమురు, గ్యాస్ ఉందని, అన్ని దేశాల నుంచి నౌకలు తమ వైపు వస్తున్నాయని అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ అన్నారు.

ఇరాన్ విఫలదేశమని మండిపడ్డారు. తొలుత ఇరాన్ ప్రతినిధి బృందంతో భేటీ అయ్యారు పాక్ ప్రధాని షాబాజ్ షరీఫ్ . తరువాత అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ నేతృత్వం లోని ప్రతినిధి బృందంతో పాక్ ప్రధాని సమావేశమయ్యారు. ఇరాన్ ప్రతిపాదనలను అమెరికా ప్రతినిధి బృందానికి ఇచ్చారు షాబాజ్ షరీఫ్. తరువాత త్రైపాక్షిక చర్చలు జరిగాయి. ఈ చర్చలు మరో రెండు రోజుల పాటు కొనసాగే అవకాశం ఉంది. అమెరికా ప్రతినిధి బృందానికి ఆ దేశ ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ నేతృత్వం వహిస్తున్నారు. ఇరాన్ ప్రతినిధి బృందానికి ఆ దేశ మొహమ్మద్ బాఘర్ ఘాలిబఫ్ నేతృత్వం వహిస్తున్నారు. 15 పాయింట్ల అజెండాతో ముందుకొచ్చింది అమెరికా. అంతకు మించిన పాయింట్లతో ఇరాన్ చర్చలకు రెడీ అయ్యింది. అణ్వాయుధాలు విడనాడాలి, జలసంధిని తెరవాలంటోంది అమెరికా. తమ దేశంపై ఆర్థిక ఆంక్షలు ఎత్తేయాలని, హర్మూజ్ జలసంధిపై సార్వభౌమాధికారం కావాలంటోంది ఇరాన్. మిడిల్ ఈస్ట్ నుంచి అమెరికా బలగాలు వెనుదిరగాలని ఇరాన్ డిమాండ్ చేస్తోంది. ప్రాక్సీ గ్రూపులను ఇరాన్ విడనాడాలంటూ అమెరికా కండిషన్ పెట్టింది. అమెరికా హార్మూజ్ జలసంధిని తెరవాలి అంటుంటే జలసంధిపై ఇరాన్‌సార్వభౌమాధికారం తమకే ఉండాలంటున్నది. మరో రెండురోజులపాటు చర్చలుకొనసాగే అవకాశం ఉంది.

## ఇండో పసిఫిక్ దేశాల్లో బ్రహ్మోస్‌కు పెరుగుతున్న ఆసక్తి

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 11:** ఇండోపసిఫిక్ ప్రాంతంలో మారుతున్న భౌగోళిక, రాజకీయ సమీకరణాల నేపథ్యంలో భారత్ ప్రాధాన్యత అంతకంతకూ పెరుగుతోంది. ముఖ్యంగా, దక్షిణ చైనా సముద్రంలో చైనా దూకుడును ఎదుర్కొనేందుకు ఆగ్నేయాసియా దేశాలు భారత్ వైపు ఆశగా చూస్తున్నాయి. ఇందులో భాగంగా, భారత్‌రష్యా సంయుక్తంగా అభివృద్ధి చేసిన బ్రహ్మోస్ సూపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణిని కొనుగోలుచ కోసం ఎక్కువ ఆసక్తిచూపుతున్నాయి. ఫిలిప్పీన్స్ తర్వాత తాజాగా ఇండోనేషియా కూడా బ్రహ్మోస్ క్షిపణుల కొనుగోలుకు నిర్ణయం తీసుకోవడమే దీనికి నిదర్శనం. బ్రహ్మోస్ క్షిపణికి ఆగ్నేయాసియా కీలక మార్కెట్‌గా పరిగణిస్తోంది. శబ్దం కంటే వేగంగా ప్రయాణించే ఈ క్షిపణి, తన కచ్చితత్వంతో లక్ష్యాలను ఛేదించగలదు.

# రాజధాని పేరుతో దోపిడీ: సజ్జల

**విజయవాడ, ఏప్రిల్ 11,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని పేరుతో జరుగుతున్న దోపిడీకి అంతే లేదని వైసిపి రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. వైసిపి కార్యకర్తల కార్యశాలల్లో ఆయన మాట్లాడుతూ లక్షల కోట్ల అవినీతికి రంగం సిద్ధం అయింది. చంద్రబాబు రాజధానిలో ఐదెకరాలకు పైగా స్థలంలో ఇల్లు కట్టుకుంటూ, చుట్టూ రేడియల్ రోడ్లు ఉండేలా కట్టుకుని జగన్ ఇంటిని మాత్రం తాడేపల్లి ప్యాలెస్‌అంటాడు. ఇదీ అతనినైజం. అమరావతి పేరుతో ప్రతిచోటా దొరికినంత దోచుకుంటున్నారు. ఈ అవినీతిని ఆధారాలతో నిరూపించడానికి ఆర్టీఐ విభాగం చొరవగా పని చేయాలి. టీడీపీలో దోచుకోవడమే లక్ష్యంగా పనిచేస్తున్నారు. ప్రతిపక్షాన్ని అక్రమ కేసులతో వేధిస్తూ రకరకాలుగా ఇబ్బందులు పెడుతున్నా మన నాయకులు, కార్యకర్తలు ఒక కుటుంబంలా తిప్పికొడుతూ పని చేస్తున్నాం. వైయస్సార్‌సీపీలో కమిటీల ఏర్పాటు పూర్తయ్యే సరికి 18 లక్షల మంది క్షేత్రస్థాయి నాయకత్వంతో కూడిన సుశిక్షితులైన సైన్యం సిద్ధంగా ఉంటుంది. కాబట్టి పార్టీ అనుబంధ విభాగాలను సమన్వయం చేసుకుంటూ మీరంతా ముందుకెళ్ళాలి. ఏ ప్రభుత్వ విభాగంలో అవినీతి జరిగినా మీరు చొరవగా ఆధారాలు సేకరించి మీడియా ముందుంచి బట్టబయలు చేయాలి. ఒక ఉద్యమంలా ప్రత్యర్థుల అవినీతిని మీరు ఎండగట్టేలా సిద్ధమవ్వాలి. ఎంఎల్‌సీ లేళ్ళ అప్పిరెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## యనమలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఫోన్

**విజయవాడ,ఏప్రిల్ 11ప్రభాతవార్తప్రతినిధి:**టీడీపీ నేత యనమల రామకృష్ణుడుకి ముఖ్యమంత్రి చంద్రబాబు ఫోనే చేసి ఆరోగ్య పరిస్థితిని సీఎం అడిగి తెలుసుకున్నారు. యనమల త్వరగా కోలు కోవాలని ఆకాంక్షి ంచారు. ఇటీవల గుండెకు స్టంట్ వేయడంతో యనమల విశ్రాంతి తీసుకుంటున్నారు.

# రోడ్డు ప్రమాద బాధితులకు రూ.1.5 లక్షల ఫ్రీ వైద్యం

>> ఆసుపత్రుల యాజమాన్యాలు, ప్రభుత్వాసుపత్రుల సూపరింటెండెంట్లు, జిల్లా సమన్వయకర్తలు, జిల్లా కలెక్టర్లు, ఇతర అధికారులకు ఆదేశాలు పంపినట్లు వివరించారు. బీమా సదుపాయం కింద క్లైమ్ చేసిన వారికి మినహా మిగిలిన వారికి జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలోని పిఎఫ్ ఎంఎస్ ( పబ్లిక్ ఫైనాన్స్ మేనేజ్మెంట్ సిస్టం)ద్వారా ఆర్. బి.ఐ నిబంధనలకు అనుగుణంగా ఆసుపత్రులకు చెల్లింపులు జరుగుతాయి. వైద్య ఆరోగ్య శాఖతో పాటు పోలీసు, రోడ్డు రవాణా శాఖలు ఈ పథకం అమల్లో భాగస్వాములుగా ఉన్నాయి.

**ప్రధానమంత్రి కి కృతజ్ఞతలు**

ప్రధాన మంత్రి మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రజారోగ్యపై ప్రత్యేక దృష్టి పెట్టిందని మంత్రి శ్రీ సత్యకుమార్ చెప్పారు. 70 ఏళ్లు దాటిన వృద్ధులు అందరికి ఉచిత వైద్య ( పీఎం వయో వందన పథకం) సదుపాయాన్ని ప్రధానమంత్రి అమల్లోకి తెచ్చారన్నారు. పీఎం రాహత్ పథ్నక అమలువల్ల విలువైన ప్రాణాలకు భరోసా లభించిందని చెప్పారు. మరోపక్క ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు చొరవతో ప్రభుత్వ ఆసుపత్రులను అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు.

**నెలకు ప్రమాదాల చికిత్స వ్యయం రూ.27 కోట్లు :** ట్రస్టు తరపున అన్ని రకాల ప్రమాదాల కింద చికిత్స పొందే వారికి ప్రతినెలా స సగటున రూ. 27 కోట్ల వరకు వ్యయమవుతోంది. ఇందులో 70 శాతం వరకు రోడ్డు ప్రమాదాలకు సంబంధించిన కేసులు ఉంటున్నాయి. ఎక్కడైనా... ఎవరికైనా...ఇప్పటివరకు రోడ్డు ప్రమాద క్షతగాత్రుల్లో డాక్టర్ ఎన్టీఆర్ వైద్యసేవా ట్రస్టు కింద అర్హత కలిగిన వారికి అనుబంధ ఆసుపత్రుల్లో ఉచిత వైద్యం అందుతోంది. బీమా సౌకర్యం కలిగిన వారు సదరు సంస్థల నియమ నిబంధనల అనుసరించి ఉచితంగా వైద్య సేవలు పొందుతున్నారు. ఈ రెండు సౌకర్యాలు లేనివారు నగదు చెల్లించి వైద్య సేవలు పొందుతున్నారు. ఆర్థిక పరిస్థితులు అనుకూలించని వారు వైద్య సేవలు పొందటంలో అవస్థలు పడుతున్నారు. ఈ పరిస్థితుల్లో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ క్షతగాత్రుల ఆర్థిక పరిస్థితులు, స్థానికత, ఇతర నియమ నిబంధనలతో నిమిత్తం లేకుండా పీఎంరాహత్ (రోడ్డు యాక్సిడెంట్ విక్టిమ్ హాస్పిటలైజేషన్ అండ్ అష్యూర్డ్ ట్రీట్మెంట్) పథ్నక అమలుపై ప్రకటన చేశారు. దీనికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవడం ప్రారంభించాయి.

# ప్రఖ్యాత గాయని ఆశాభోంస్లేకు తీవ్ర అస్వస్థత



**ముంబయి, ఏప్రిల్ 11:** భారత సినీ సంగీత ప్రపంచంలో తన గాత్రంతో దశాబ్దాల పాటు వెలుగు వెలిగిన లెజెండరీ సింగర్ ఆశా భోస్లే (92) శనివారం తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఆమెకు గుండెపోటు రావడంతో వెంటనే ముంబైలోని ప్రముఖ బ్రీచ్ క్యాండీ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె అక్కడ అత్యవసర వైద్య విభాగం (ఐసియు)లో చికిత్స పొందుతున్నట్లు సమాచారం. ఆసుపత్రి వర్గాల సమాచారం ప్రకారం ఆశా భోంస్లే ప్రముఖ వైద్యుడు ప్రతి సంధానీ పర్యవేక్షణలో చికిత్స పొం దుతున్నారు. ప్రస్తుతం ఆశా భోంస్లే కుటుంబ సభ్యులు ఆసుపత్రిలో ఉన్నారు. ఈ వార్త తెలియడంతో ఆమె త్వరగా కోలుకోవాలని ప్రపంచవ్యాప్తంగా ఉన్న సంగీత ప్రియులు, సినీ ప్రముఖులు ప్రార్థిస్తున్నారు. దివంగత గాయని లతా మంగేష్కర్ సోదరిగా సంగీత ప్రపంచంలోకి అడుగుపెట్టిన ఆశా భోస్లే, తనదైన శైలితో సొంత ముద్ర వేసుకున్నారు. 1950వ దశకంలో తన ప్రస్థానాన్ని మొదలుపెట్టిన ఆమె, వేల సంఖ్యలో పాటలు పాడారు. 1952లో సంగ్దిల్ చిత్రంతో గుర్తింపు పొందిన ఆమె, ఆ తర్వాత పరిణీత, బూట్ పాలిష్‌వంటి సినిమాలతో అగ్ర దర్శకుల దృష్టిని ఆకర్షించారు. మహమ్మద్ రఫీతో కలిసి ఆమె పాడిన మాంగ్ కే సాథ్ తుమ్హారా," సాథీ హాత్ బఢానా", ఉడేన్ జబ్ జబ్ జుల్ఫెన్ తేరీ" వంటి పాటలు నేటికీ ఎవర్‌గ్రీన్ హిట్స్. ఆర్.డి. బర్మన్ సంగీత దర్శకత్వంలో ఆశా భోస్లే పాడిన పాటలు ఒక ట్రెండ్ సెట్ చేశాయి. ఆజా ఆజా," పియా తూ అబ్ తో ఆజా," యే మేరా దిల్" వంటి డ్యాన్స్ నంబర్లతో ఆమె అప్పట్లోనే సంచలనం సృష్టించారు. ఆశా భోస్లే కేవలం కమర్షియల్ పాటలకే పరిమితం కాలేదు. గజల్స్ పాడి జాతీయ అవార్డులను సైతం అందుకున్నారు. 90వ దశకంలో రంగీలా చిత్రంతో కుర్రకారును ఉర్రూతలూగించిన ఆమె, ఇటీవలే 91 ఏళ్ల వయసులో దుబాయ్ కచేరీలో తౌబా తౌబా" వంటి ట్రెండింగ్ సాంగ్స్ పాడి జెన్ జీ మనసులు కూడా గెలుచుకున్నారు. సంగీత సామ్రాజ్ఞిగా కీర్తి పొందిన ఆశా భోస్లే మళ్లీ సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ఆస్పత్రి నుంచి బయటికి రావాలని ఆమె అభిమానులందరూ కోరుకుంటున్నారు.

## వారం - వర్జ్యం

12-04-2026, ఆదివారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయణం
వసంత ఋతువు, కృష్ణపక్షం, రేవతి కార్తె
దశమి రా.1.13
శ్రవణ మ.3.09
వర్జ్యం : రా.7.17-రా.8.56
దు.సా.4.38-సా.5.28
శుభసమయం : ఉ.9.00-10.00
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం:**మీ మీద ఉన్న గుడ్‌విల్‌ను దెబ్బతీసే విధంగా దుష్ప్రచారం చేస్తున్న వారిని గుర్తిస్తారు. వారిపై తగుచర్యలను చేపడతారు.

**వృషభం:** సన్నిహితులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారదశకు చేరుకుంటాయి. కోపాన్ని అదుపులో ఉంచుకోండి.

**మిథునం:**ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉంటుంది. పెట్టుబడుల విషయంలో నిదానం అవసరం.

**కర్కాటకం:**మీకు దక్కిన ఒకానొక అధికార పత్రం ద్వారా పరోక్షంగా లాభపడతారు. శ్రమకు తగిన ఫలితం వుంటుంది.

**సింహం:**కుటుంబ సమస్యల నుండి బయటపడతారు. మీ ఆలోచనలు మెరుగ్గా, చురుగ్గా వుంటాయి.వాహన సౌఖ్యం.

**కన్య :**వ్యాపారాభివృద్ధికి కొన్ని కొత్త వ్యూహాలు అమలుచేస్తారు. సానుకూల ఫలితాలు సాధిస్తారు. వస్త్రలాభం కలదు.

**తుల :**వృత్తిలో ఓర్పు అవసరమవుతుంది. శుభకార్యాలకు సంబంధించిన వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి.

**వృశ్చికం:** స్థిరాస్తుల వృద్ధికి కృషిచేస్తారు. కేవలం అదృష్టాన్నే కాక, కష్టాన్ని కూడా నమ్ముకోవడం వలన లాభపడతారు.

**ధనుస్సు:** వీసా, పాస్పోర్ట్ వంటి అంశాలు సానుకుల ఫలితాలనిస్తాయి. సోదరుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు.

**మకరం:**పుకార్లను నమ్మడంవలన కొంత ఆందోళనకు లోనుకావడం జరుగవచ్చు. క్రయవిక్రయాలలో ప్రోత్సాహం.

**కుంభం:** ప్రజా సంబంధాలు పెంచుకుంటారు. అధికారస్థానంలో ఉన్నవారికి మీకు అత్యంత సన్నిహితం అవుతారు.

**మీనం:** అనుకోని అతిథులను కలిసి ఆనందంగా గడుపుతారు. ముఖ్యమైన వ్యవహారంలో విజయం సాధిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# బిఎండబ్ల్యు కారుపై భారీ ట్యాంకర్ బోల్తా

>> ప్రమాద సమయంలో కారులో శ్రీనివాసరావు ఒక్కరే ఉన్నారని, ఆయనే డ్రైవ్ చేస్తున్నట్టు అధికారులు చెబుతున్నారు. ఈ ప్రమాదంతో విజయవాడ హైదరాబాద్ జాతీయ రహదారిపై ట్రాఫిక్ నిలిచిపోయింది. శనివారం కావడంతో రహదారిపై వాహనాల రద్దీ అధికంగా ఉంది. వాహనాలు ప్రస్తుతం ఒకవైపు మాత్రమే నడుస్తున్నాయి.

# కీచక పోలీసుపై సస్పెన్షన్ వేటు

>> వీడియోలు తీసి బెదిరింపులకు దిగుతున్న ఓ ఏఎస్ఐ బాగోతం ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ప్రేమజంటల వీడియోలను రహస్యంగా తీసి వాటిని చూపించి బెదిరిస్తూ.. డబ్బులు వసూలు చేస్తున్నారని మాచర్ల ఏఎస్ఐపై శ్రీనివాసరావు పై ఆరోపణలు వచ్చాయి. దీనికి సంబంధించిన వీడియోలు నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి. ఏఎస్ఐ పై ఆరోపణలు రావడంతో పోలీస్ ఉన్నతాధికారులు విచారణ జరిపించారు. ఈ విచారణలో ఆరోపణలు నిజమని తేలటంతో ఏఎస్ఐ శ్రీనివాసరావును సస్పెండ్ చేస్తూ గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. జమ్మలమడుగు ప్రాంతానికి చెందిన ఓ ఆటోడ్రైవర్ సహాయంతో ఏఎస్ఐ ఈ దందాకు తెరలేపినట్లు సమాచారం. ఆటో డ్రైవర్ సాయంతో రహస్యంగా జంటల వీడియోలు తీయిస్తూ ఆ తర్వాత ఆ వీడియోలను వారికి చూపించి బెదిరిస్తున్నట్లు చెబుతున్నారు.

**ఎపి మహిళా కమిషన్ సీరియస్:** మాచర్ల ఏఎస్ఐ వ్యవహారంపై ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ సీరియస్ అయ్యింది. మహిళల భద్రతకు ముప్పు వాటిల్లే ఇటువంటి ఘటనలను సహించేది లేదని ఏపీ మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ రాయపాటి శైలజ స్పష్టం చేశారు. మహిళలపై జరుగుతున్న ఈ తరహా వేధింపులు సమాజానికి తీవ్ర నష్టం కలిగిస్తాయని రాయపాటి శైలజ ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి పోలీసుల పై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మాచర్ల ఏఎస్ఐ పై వచ్చిన ఆరోపణలపై సమగ్ర విచారణ చేయాలని పల్నాడు జిల్లా ఎస్పీని ఏపీ మహిళా కమిషన్ ఆదేశించింది. మహిళల భద్రత విషయంలో రాజీలేదని ఈ సందర్భంగా మహిళా కమీషన్ చైర్మన్ పేర్కొన్నారు. మరో వైపు ఏ ఎస్ ఐ శ్రీనివాసరావును సస్పెండ్ చేయడం తోపాటు అతని పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని పలు మహిళా సంఘాలు కోరుతున్నాయి.

# సామాజిక సమానత్వం పూలే చూపిన మార్గం

>> ఆదేశాల మేరకు రాష్ట్రంలో పూలే జయంతిని రాష్ట్ర పండుగగా ఘనంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. బీసీల అభ్యున్నతికి, రిజర్వేషన్ల అమలుకు స్వర్గీయ నందమూరి తారకరామారావు చేసిన కృషిని ఆమె స్మరించుకున్నారు. పూలే ఆశయాలకు అనుగుణంగా బీసీ గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసిన ఘనత ఆయనదేనన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక కుటుంబం - ఒక పారిశ్రామికవేత్త అనే సంకల్పంతో బీసీల అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. మహిళా సాధికారత, పూలే దంపతుల ప్రేరణ మహిళా విద్యకు పూలే దంపతులు నాంది పలికారని, వారి ఆశయాల వల్లే నేడు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ వంటి మహిళలు కీలక పదవుల్లో ఎదుగుతున్నారని పేర్కొన్నారు. బీసీ రక్షణ చట్టం, ప్రభుత్వ కట్టుబాటు బీసీల రక్షణ కోసం ప్రత్యేక చట్టం అవసరాన్ని నారా లోకేష్ ముందుకు తెచ్చారని, ప్రజా పాదయాత్రలో బీసీల సమస్యలను స్వయంగా తెలుసుకున్నారని తెలిపారు. ఈ జయంతి సందర్భంగా బీసీ సంక్షేమం కోసం ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుందని మంత్రి వెల్లడించారు. 6 బాలికల కళాశాలలకు ఇంటర్మీడియట్ అప్‌గ్రేడేషన్ అనుమతి గురుకుల పాఠశాలల శాశ్వత భవనాల నిర్మాణానికి 500 కోట్లు మంజూరు మహాత్మా జ్యోతి బా పూలే స్మృతి వనం ఏర్పాటుకు స్థల పరిశీలన చేశామని, కూటమి ప్రభుత్వాన్ని బీసీల ప్రభుత్వంగా అభివర్ణిస్తూ, బీసీలందరూ ఐక్యంగా ఉండి ప్రభుత్వానికి మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ వందల ఏళ్ల క్రితమే కుల వివక్షకు వ్యతిరేకంగా స్వరమెత్తి, విద్య యొక్క ప్రాముఖ్యతను ప్రపంచానికి తెలియజేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని కొనియాడారు. బీసీల రాజకీయ ఎదుగుదల 1982 లో స్వర్గీయ నందమూరి తారక రామారావు పార్టీని స్థాపించిన తర్వాతే బీసీలకు ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో గౌరవప్రదమైన గుర్తింపు లభించిందని మంత్రి గుర్తు చేశారు. రాష్ట్ర గనులు, భూగర్భ, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ దేశంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి, ముఖ్యంగా విద్యా మరియు సామాజిక సమానత్వం కోసం పోరాడిన తొలి మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని కొనియాడారు. గత ప్రభుత్వం బీసీల సంక్షేమాన్ని విస్మరించడంతో పాటు, అక్రమ కేసులు నమోదు చేసి వేధింపులకు గురి చేసిందన్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ దేశంలోని అన్ని భాషల పత్రికలలో మహాత్మా జ్యోతిబా పూలే గురించి వ్యాసాలు ప్రచురితమ అయ్యాయన్నారు. 127వ రాజ్యాంగ సవరణ ద్వారా రాష్ట్రాలకు బీసీలను గుర్తించే అధికారాన్ని కల్పించడాన్ని మంత్రి స్వాగతించారు. ఆంధ్రప్రదేశ్ బడ్జెట్‌లో బీసీ సాధికారత కోసం 56,000 కోట్లను కేటాయించడం ప్రభుత్వ కట్టుబాటుకు నిదర్శనమన్నారు. స్థానిక శాసనసభ్యులు బోండా ఉమా మహేశ్వరరావు శాసనసభ్యులు వర్ల కుమార రాజా మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిబా పూలే ఆశయాలను కూటమి ప్రభుత్వం కార్యరూపంలోకి తీసుకువస్తోందన్నారు. ముందుగా మహాత్మా జ్యోతి బా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి మంత్రులు ఘన నివాళులు అర్పించారు. సామాజిక సేవా రంగంలో విశేష కృషి చేసిన 11 మంది ప్రతిభావంతులకు మహాత్మా పూలే రాష్ట్ర స్థాయి పురస్కారాలు అందజేయడం జరిగింది. బీసీ కార్పొరేషన్ చైర్మన్లను మంత్రి సవిత సత్కరించారు. ఈ కార్యక్రమానికి గౌడ కార్పొరేషన్ చైర్మన్ గురుమూర్తి, రెడ్డి రత్న కుమారి, సత్యనారాయణ, కలెక్టర్ డా. జి.లక్ష్మీ ్మశ తదితరులు హాజరయ్యారు.

# ఇక రాజధానిగా అమరావతి

అమరావతి నిర్మాణానికి భారీగా నిధులు అవసరం ఉంది. లక్ష కోట్ల రూపాయలు అవసరమవుతాయని అంచనా.రాజధాని నిర్మాణానికి ప్రజల సొమ్ము రూపాయి కూడా వెచ్చించమని ప్రభుత్వం చెబుతుంది.. ఇది రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ఒత్తిడి పెంచే అవకాశాలున్నాయి. అక్కడ భూములు అమ్మివ్యయం చేస్తారనే కథనాలు ఉన్నాయి. అలాగే కేంద్రం నుంచి రాజధాని నిర్మాణానికి సరైన సహకారం విషయంలో భోళాగానే ఉందని చెప్పాలి, ప్రపంచబ్యాంకు,ఆసియా అభివృద్ధి బ్యాంకుల ద్వారా రూ.వేలకోట్లు రుణ సహకారం అందించే దిశలో కార్యచరణ చేపట్టింది. కేంద్ర ఆర్థిక ప్రణాళికలో నిధుల కేటాయింపు సంతృప్త స్థాయిలోనే కేటాయించింది. ఇక కృష్ణా నది ఒడ్డున అమరావతి నిర్మాణం వల్ల వరద ముంపు, పర్యావరణ సమతుల్యత దెబ్బతినే అవకాశం ఉందనే వాదనలు కూడా వినిపిస్తున్నాయి.అయితే రిజర్వాయర్లు,ఇతరత్రా నిర్మాణాలతో అమరావతిని వరద ముంపు లేని నగరంగా తీర్చిదిద్దుతామని ప్రభుత్వం చెప్తోంది.ఆ దిశలో చర్యలు చేపట్టింది. నగరం నిర్మాణ పనులు వేగవంతం చేసే దిశలో ఇప్పుడు ప్రభుత్వం ముందుకు వడి,వడిఅడుగులు వేస్తోంది.రాజధాని మహా అద్భుత నగరంగా,అజరామరంగా నిలిపేందుకు ప్రభుత్వం భారీగా పెట్టుబడులను రాబడుతుంది. మరో పక్క ఆధ్యాత్మిక నగరంగా తీర్చిదిద్దుతుంది. అమరావతిని నవనగరాల మణిహారం మారుస్తానంటుంది కూటమి ప్రభుత్వం. ఈ క్రమంలో ఆధునీక సాంకేతిక రంగంలో అపూర్వ ఆవిష్కరణగా పేర్కొనే క్వాంటం కంప్యూటస్ వ్యాలీ అమరావతి సాక్షాత్కరించబోతుంది. ప్రధాన ఆర్థిక సంస్థలకు చిరునామా అవతరించనున్నది.స్వర్ణాంధ్ర–27,పేదరికనిర్మూలన పీ–4 పథకాలను అమలు చేస్తూనే. పీపీపీ విధానంలో అమరావతిని ప్రజాభాగస్వామ్యంతో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెళ్ళామని సీఎం చంద్రబాబు అంటున్నారు.

**విజయకుమార్ ఘంటా**

దేశవ్యాప్తంగా తెలుగు ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్న అమరావతిని ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అధికారికంగా కేంద్రం ప్రకటించింది. అమరావతికి చట్టబద్ధత కల్పించింది. ఈమేరకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోదం తర్వాత కేంద్ర న్యాయశాఖ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. 2024 జూన్ 2నుంచి ఏపీ రాజధానిగా అమరావతిని నోటిఫై చేసినట్లు గెజిట్లో పేర్కొంది. ఏపీ అసెంబ్లీ మార్చి 28వ తేదీ చేసిన తీర్మానం మేరకు కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 5(2)ని సవరించి అమరావతిని ఏపీ రాజధానిగా గుర్తించింది. దానిపై ఈ నెల 1, 2 తేదీల్లో పార్లమెంటు ఉభయసభల్లో జరిగిన చర్చల్లో 35 మంది సభ్యులు సుమారు 260 నిమిషాలు చర్చించి మూజువాణీ ఓటు ద్వారా ఆమోదముద్ర వేశారు.పార్లమెంటు ఉభయ సభలు ఆమోదించిన బిల్లును కేంద్ర ప్రభుత్వం రాష్ట్రపతి ఆమోదముద్ర కోసం పంపింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 111 కింద తన అధికారాలను అనుసరించి రాష్ట్రపతి ఆమోదం తెలిపారు. ఆంధ్రుల కలల రాజధాని అమరావతికి రాజముద్ర పడింది. సమున్నత శిఖరాల దిశగా వెళ్లేందుకు నాందిపడింది. ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతి చట్టపరమైన గుర్తింపు పొందింది. 2024 జూన్ 2 నుంచి అమరావతికి రాష్ట్ర రాజధాని హోదా దక్కింది. ఇందుకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం2014ని సవరిస్తూ కేంద్ర హోంశాఖ ప్రవేశపెట్టిన బిల్లును పార్లమెంటు ఉభయసభలు ఈ నెల 1, 2 తేదీల్లో ఆమోదించాయి. దీనిపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము సంతకం చేశారు. ఆ వెంటనే గెజిట్ విడుదలైంది. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ సవరణ చట్టం2026గా దానికి చట్టరూపం ఇచ్చారు. అమరావతిని రాష్ట్ర రాజధానిగా ప్రకటించాలని కోరుతూ రాష్ట్ర శాసనసభ మార్చి 28న ప్రత్యేకంగా సమావేశమై తీర్మానం చేసింది. దాన్ని కేంద్రానికి పంపింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 5(2)ని సవరించి, 2024 జూన్ 2 నుంచి అమరావతిని ఆంధ్రప్రదేశ్ రాజధానిగా గుర్తింపునిస్తూ సవరణ బిల్లులో చేర్చింది. దానిపై ఈనెల ఒకటిన లోక్‌సభలో చర్చ జరిగింది. వైఎస్సార్సీపీ మినహా చర్చలో పాల్గొన్న పార్టీలన్నీ బిల్లుకు మద్దతు పలికాయి. అనంతరం మూజువాణి ఓటుతో బిల్లును దిగువసభ ఆమోదించింది. ఆ తర్వాత 2వ తేదీన రాజ్యసభలో బిల్లుపై చర్చించారు. ఇక్కడ కూడా వైఎస్సార్సీపీ మినహా చర్చలో పాల్గొన్న మిగిలిన పార్టీలన్నీ అమరావతికి మద్దతుగా నిలిచాయి. ఎగువసభ మూజువాణి ఓటుతో



ఆమోద ముద్ర వేసింది. పార్లమెంటు ఆమోదించిన ఆ బిల్లును కేంద్ర న్యాయశాఖ రాష్ట్రపతి ఆమోదముద్ర కోసం పంపింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 111 కింద దఖలుపడిన అధికారాలను అనుసరించి ఆమె వెంటనే దానిపై సంతకంచేశారు. అనంతరం అమరావతి బిల్లు చట్టరూపం సంతరించుకున్నట్లు ప్రకటిస్తూ న్యాయశాఖ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. అమరావతి కిందికి సీఆర్‌డీ ఏ చట్టంకింద నోటిఫై చేసినప్రాంతాలన్నీ వస్తాయని చట్టంలో స్పష్టం చేశారు. ఈ అంశంపై భవిష్యత్తులో ఎలాంటి వివాదమూ తలెత్తకుండా తాజా చట్ట సవరణలో వివరణ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ చట్టం2014 కింద నోటిఫై చేసిన రాజధాని ప్రాంతాలన్నీ కలిపి అమరావతి కిందికి వస్తాయని ఇందులో పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇందులో ఏ మార్పులు చేర్పులు చేయాలన్నా పార్లమెంటు మాత్రమే చేయాల్సి ఉంటుంది. శాసనసభ చేసే సవరణలకు చట్టబద్ధమైన విలువ ఉండదు. ఈ పరిణామం తెలుగు ప్రజలు తమ ఆత్మగౌరవ ప్రతీకగా అభివర్ణిస్తే,అమరావతే రాజధానిగా ఉండాలనే నినాదంతో మూడేళ్ళు సుదీర్ఘ ఉద్యమం చేసిన ఆ ప్రాంత మహిళలు హర్షాతిరేకాలు వ్యక్తం చేసారు. వినూత్న ప్రయోగాలకు వేదిక అమరావతిని నిలిపి 2047 నాటికి అమరావతిని విశ్వ నగరాల్లో ఒక్కటిగా నిలపాలన్న కూటమి ప్రభుత్వ ఆకాంక్షకు అమరావతి శాశ్వత రాజధాని కావడం ఏ స్థిరమైన,దృఢ సంకల్పంగా నిలిచింది. అమరావతి అంటే హరితనగరం,సాంకేతిక రాజధానిగా, నూతన విజ్ఞానగని, పర్యాటక ప్రదేశంగా నిలపాలన్న సీఎం చంద్రబాబు స్వప్నాలు కార్యరూపం దాలుస్తున్నాయి. అందుకే ఆయన అమరావతి చట్టబద్ధత మాట వినగానే ఆయన భావోద్వేగానికి లోనయ్యారు. అమరావతి రైతులతో సతీసమేతంగా పండుగ చేసుకున్నారు.ప్రధాని నరేంద్రమోడీ ఈ నగరానికి రెండు పర్యాయాలు నిర్మాణపనులు ప్రారంభించిన చారిత్రక శిలఫలకం సమీపంలో మోకరిల్లి నమస్కరించారు. అమరావతి ఏపీ రాజధానిగా శాసనం ద్వారా ఏర్పడం పట్ల ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సంతోషాన్ని వ్యక్తం చేసారు. అమరావతిలో కృతిమ మేధో నగరాన్ని ఏర్పాటు చేయాలని భావిస్తున్న ఐటి మంత్రి నారా లోకేష్ రాష్ట్రానికి కొత్త వెలుగు వచ్చిందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్, బిజెపి, జనసేన, సీపీఐ, సీపీఎం పార్టీలు అమరావతికి చట్టబద్ధత లభించడాన్ని స్వాగతించాయి. రాష్ట్రంలో ప్రత్యర్థి పక్షం రాజధానిగా అమరావతిని అంగీకరిస్తునే 'మావిగన్' నగరమంటూ ఓ ప్రతిపాదన తెచ్చింది. అమరావతికి చట్టబద్ధతను కల్పించే బిల్లును ఇటు శాసనసభలో, అటు పార్లమెంటులో ఆ పార్టీ వ్యతిరేకించింది. శాసనసభకు హాజరుగాని ఆపార్టీ అమరావతి బిల్లు ఆమోదాన్ని వ్యతిరేకిస్తూ పార్లమెంటు ఉభయ సభల్లోను వాకౌట్ చేసింది. ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత నవ్యాంధ్ర రాజధానిగా అమరావతి ఎంపిక, కృష్ణానది ఒడ్డున 33,000 ఎకరాలకు పైగా రైతుల భూసమీకరణ, అమరావతి డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ప్రణాళికలు, ఆపై రాజకీయ మార్పులతో 3 రాజధానుల ప్రతిపాదనల వివాదాలు,చివరకు 2026లో ఏపీ శాశ్వత రాజధానిగా అమరావతికే కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ విడుదలచేయడంతో సాగిన సుదీర్ఘ ప్రస్థానం అమరావతికి చట్టబద్ధత కల్పించబడటంతో ముగిసింది. అమరావతి మొదటి దశలో భాగంగా 45,000కోట్ల విలువైన పనులు చేపడుతున్నారు. రోడ్లు, ఇళ్లు, ఆసుపత్రులు, విద్యా సంస్థల నిర్మాణం జరుగుతోంది. ఈపనులు నిర్మాణ రంగాన్ని ప్రోత్సహించి స్థానికవ్యాపారాలకు ఊతమిస్తాయని ఆర్థిక నిపుణుల అంచనా. అమరావతిలో ఐకానిక్ భవనాలతో పాటుగా టూరిజం స్పాట్‌లు అభివృద్ధి చేయాలని ప్రభుత్వం ఆలోచన. అదే జరిగితే పర్యాటక రంగంతో పాటుగా హోటళ్లు, రెస్టారెంట్లు, రిటైల్ వంటి సేవల రంగం కూడా వృద్ధి చెందుతుంది. అమరావతి పూర్తి అయితే 15లక్షల ఉద్యోగాలను సృష్టిస్తుందని, 35లక్షల మందికి నివాసం కల్పిస్తుందని అంచనా. శాసన సభ, హైకోర్ట్, సెక్రటేరియట్ సహా పలు నిర్మాణ పనులు జరుగుతున్నాయి.వీటి కారణంగా కార్మికులు, ఇంజనీర్లు, ఆర్కిటెక్ట్‌లకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు దక్కుతాయి. అమరావతిలో ఏర్పాటుచేసే ఫైనాన్స్ సిటీ, ఎలక్ట్రానిక్స్ సిటీల ద్వారా కంపెనీలను ఆకర్షించాలని ప్రభుత్వ ప్రణాళిక.ఇవి ఏర్పాటైతే సాఫ్ట్‌వేర్ డెవలపర్లు, డేటాఅనలిస్ట్‌లు,సైబర్ సెక్యూరిటీ నిపుణులకు డిమాండ్ పెరుగుతుంది.ఇక అమరావతిలో ఇప్పటికే ఎస్ఆర్ఎం,విట్ అమృత యూనివర్సిటీ వంటి విశ్వవిద్యాలయాలు ఇప్పటికే కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. బిట్స్, ఎస్ఎల్ఆర్ఐ పర్డ్యూ వంటిసంస్థలు కూడా రానున్నాయి. వీటి ద్వారా మరిన్ని ఉద్యోగాలు లభించే అవకాశం ఉంది. అమరావతి చారిత్రకంగా బౌద్ధ కేంద్రంగా,శాతవాహన రాజధానిగా ప్రసిద్ధి చెందింది. ఇది సాంస్కృతిక గుర్తింపును ఇవ్వటమే కాకుండా పర్యాటక అభివృద్ధికి ఈ చారిత్రక నేపథ్యం ఉపయోగపడుతుంది. అమరావతి రాజధాని నిర్మాణంతో అనేక ప్రయోజనాలున్నప్పటికీ కొన్నిసవాళ్లు ప్రభుత్వం ముందు ఉన్నాయి. రాజధాని నిర్మాణానికి వేలఎకరాల భూమిఅవసరం. ఇప్పటికే 33 వేల ఎకరాలను భూసమీకరణ చేశారు. కూటమి మళ్ళీ అధికారంలోకి వచ్చాక మళ్ళీ భూసేకరణ చేసారు.అమరావతిఎయిర్ పోర్టు,అమరావతి ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం, స్పోర్ట్స్ సిటీ వంటి నిర్మాణాల కారణంగా అదనపు భూమి కావాల్సి ఉందన్న వార్తలు వినిపిస్తున్నాయి. ఇన్నివేల ఎకరాల భూములను ఇచ్చిన రైతులకు పరిహారం,కౌలు చెల్లింపులు, పునరావాసం వంటి విషయాల్లో సవాళ్లు ఎదురయ్యే అవకాశం ఉంది.

---

# ఈ మార్పు ఏవైపు!

**ఎ.వి.వి ప్రసాద్**

కేరళం

కొన్ని గంటల తరబడి క్యూలలో నిలబడి తమ 'పవిత్ర'మైన ఓటు వేసే ప్రజలే దేశ భవిష్యత్తుకు న్యాయ నిర్ణేతలనుకుంటే.. ఆ ప్రజాస్వామ్య ప్రక్రియ ఈ ఎన్నికల్లో మరింతగా సాఫల్యమైందనే చెప్పాలి. ఐదు అసెంబ్లీలకు జరుగుతున్న ఎన్నికల్లో గత గురువారం తొలి అంకం ముగిసింది. కేరళం, అసోం, పుదుచ్చేరి అసెంబ్లీలకు ఒకే దఫాలో పోలింగ్ పూర్తయింది. ఇంకా రెండు అసెంబ్లీలు తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌కు ఈ నెలాఖరులోగా ప్రక్రియ పూర్తవుతుంది. ప్రచార సరళి, పార్టీలు కురిపిస్తున్న 'ఉచితాల' వర్షం పక్కన పెడితే, మొదటి అంకంలో అద్భుతంగా కనిపించే అంశం అత్యధికంగా పెరిగిన ఓట్ల శాతం. రాజకీయ పార్టీలే ఆశ్చర్యపోయేంతగా ఈ ఎన్నికల్లో పోలింగ్ శాతాలు పెరగడం ఒక కొత్త మార్పుకు బాటలు వేసినట్లుగా కనిపిస్తోంది. సాధారణంగా 50 నుంచి 65 శాతం మధ్య పోలింగ్ నమోదు కావడం చూస్తూంటాం.కొన్ని ప్రత్యేక సందర్భాల్లో 70శాతానికి చేరుతాయి. అయితే గత గురువారం (9, ఏప్రిల్) పోలింగ్ జరిగిన మూడు రాష్ట్రాల్లో అత్యధికంగా ఓట్ల శాతాలు నమోదు కావడం గమనించవలసిన విషయం. సాధారణ పోలింగ్ జరిగితే అదే పార్టీ అధికారంలో కొనసాగవచ్చనీ, శాతాలు అధికంగా పెరిగితే ప్రభుత్వాలు మారవచ్చనీ అంటూంటారు. అయితే ప్రతిసారీ అలాగే జరుగుతుందనుకోవడానికి లేదు. ఓటు హక్కు పొందిన యువత గణనీయంగా పెరగడం, వారు అధికంగా ఓటు హక్కు వినియోగించుకోవడంవల్ల కూడా శాతాలుగణనీయంగా పెరిగే అవకాశంఉంటుంది. అంతేకాక పార్టీలు అసాధారణ రీతిలో కురిపించిన 'ఉచిత పథకాల' వెల్లువ కూడా ఓటర్లను పోలింగ్ బూత్‌ల వైపు ఎక్కువగా నడిపిస్తూంటుంది. దక్షిణాదిన రెండు అసెంబ్లీలకు, ఈశాన్యంలోని అసోంకు పోలింగ్‌జరగగా, కేరళంలో అత్యధికంగా 78శాతం ఓటింగ్ రికార్డు కావడం ఒక కొత్త మార్పుగా భావించాలి. అంతకు ముందు 2021లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో దాదాపు 74 శాతం ఓట్లు పోల్ కాగా, ఈసారి మరో 4శాతం పెరిగింది. వరుసగా గత నాలుగైదు ఎన్నికలను పరిశీలిస్తే, కేరళంలో ఓటింగ్ శాతం అధికంగా పెరగడమే కనిపిస్తుంది. దానికి ప్రధాన కారణం ఓటరు చైతన్యమే. అక్షరాస్యత అధికంగా ఉండే కేరళలో ఓటరు చైతన్యం కూడా అధికం కావడంతో ఈసారి అది గొప్ప మేజిక్ చేసిందనే చెప్పాలి. 1982 నుంచి ఇంతవరకు 70శాతం పైగా పోలింగ్ నమోదు కావడం ఒక్క కేరళలోనే కనిపిస్తుంది.మిగిలిన రాష్ట్రాల్లో హెచ్చు తగ్గులు ఉండొచ్చు కానీ కేరళలో మాత్రం ప్రతి పర్యాయం పెరుగుతూ ఇప్పుడు 78 శాతానికి చేరింది. 2016లో గరిష్టంగా 77శాతం నమోదు కాగా,పురుషులు,మహిళా ఓట్ల నిష్పత్తి కూడా అదే స్థాయిలో పెరగడం విశేషంగా చెప్పాలి. మహిళా ఓటర్లలో కూడా రాజకీయ చైతన్యం అధికం కావడం,పార్టీల కేడర్ వ్యవస్థ కూడా బలంగా వేళ్లానుకోవడం అందుకు మరి కొన్ని కారణాలుగా చెప్పవచ్చు.ప్రపంచంలో తొలి కమ్యూనిస్టు ప్రభుత్వం ఏర్పడింది (1951)కూడా కేరళలోనే. కమ్యూనిస్టు కురువృద్ధుడు ఇఎంఎస్ నంబూద్రిపాద్ నాయకత్వంలో 1950 దశకంలోనే కమ్యూనిస్టు ప్రభుత్వం ఏర్పడింది. 1980నుంచి లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్ (ఎల్డీఎఫ్),యుడిఎఫ్‌లు ప్రధాన కూటములుగా చెరోసారి ప్రభుత్వాలు ఏర్పడుతున్నాయి. కానీ 2016నుంచి ట్రెండ్ మారినట్లు కనిపిస్తోంది. పినరై విజయన్ నాయకత్వంలో వరుసగా రెండు సార్లు అధికారంలోకి వచ్చిన ఎల్డీఎఫ్ ఇప్పుడు మూడోసారి రావాలని ఆరాటపడుతోంది. అత్యధిక శాతం పోలింగ్ నమోదు కావడం ఆ ఫ్రంట్‌లో మరిన్ని ఆశలు పెంచుతోంది.కేంద్ర పాలిత ప్రాంతమైన పుదుచ్చేరి అసెంబ్లీకిమిగిలిన రెండింటి కంటే అధికంగా దాదాపు 90 శాతం ఓట్లు నమోదు కావడం ప్రజాస్వామ్య ప్రక్రియ ఎంతగా వికసించిందో చెబుతోంది. ఇక్కడ కూడా 1980 తర్వాత నుంచి ప్రతి ఎన్నిక లోను 80 శాతంపైగా ఓటింగ్ నమోదు కావడం గమనించవలసిన అంశం. ప్రస్తుతం ముఖ్యమంత్రిగా ఉన్న ఎన్.రంగస్వామి తొలుత కాంగ్రెస్ పార్టీలో రాజకీయ జీవితం ఆరంభించి తర్వాత సొంత పార్టీ 'ఆలిండియా ఎన్‌ఆర్ కాంగ్రెస్‌తో ముందుకు సాగినా, తర్వాత బిజెపి వైపు మొగ్గు చూపారు. 2021లో బిజెపి మద్దతుతో ప్రభుత్వాన్నిఏర్పాటు చేసి మూడోసారి ముఖ్యమంత్రి అయ్యారు. ఈ ఎన్నికల్లో తిరిగి విజయంసాధిస్తే ఆయననాలుగోసారి సిఎం కాగలుగుతారు. ఈశాన్య రాష్ట్రమైన అసోంలో కూడా ఈసారి అత్యధికంగా దాదాపు 86శాతం ఓట్లు నమోదుకావడం విశేషం. సాధారణంగా 70శాతానికి కొంచెం అటు ఇటుగాఉండే అసోంలో2016లో అత్యధికంగా 85శాతం ఓట్లు నమోదుకాగా, 2021లో అది 82శాతానికితగ్గింది. అది ఈసారి మరో మూడుశాతం పెరగడం విశేషం.బిజెపి నాయకత్వంలోని ఎన్డీయే కూటమి ఇప్పటిదాకా రెండుసార్లు ప్రభుత్వాలను ఏర్పాటు చేయగా, మొదటిసారి శర్వా నంద్ సోనోవాల్, రెండోసారి హిమంత విశ్వశర్మ ముఖ్యమంత్రుల య్యారు. అసెంబ్లీలోని మొత్తం 126 సీట్లలో ఎన్డీయేకు 2016లో 86సీట్లు వచ్చాయి.వాటిలో బిజెపికి 60సీట్లు రాగా,అసోం గణపరిషత్,బోడోలాండ్ పీపుల్స్ ఫ్రంట్ పూర్తి మద్దతు ఇచ్చాయి. 2021లో ఎన్డీయే బలం 75కు తగ్గింది.ఈసారి బిజెపికి అంతకు మించిసీట్లు పెరిగితే ఘన విజయం సిద్ధిస్తుంది.వరుసగా మూడోసారిప్రభుత్వం ఏర్పాటు చేయాలనుకొంటున్న బిజెపికి తాజా ఎన్నికల్లో మహిళల మద్దతు కూడాఅనూహ్యంగా పెరిగింది.ఈమూడు అసెంబ్లీ ఎన్నికల్లో మహిళా ఓటర్లశాతం కూడాఅధికంగానే ఉంది. పుదుచ్చేరిలో మహిళా ఓట్లు91శాతం నమోదుకాగా,అసోంలో 86శాతం, కేరళలో81శాతం నమోదయ్యాయి. పార్టీల'ప్రజాకర్షక'పథకాలే అందుకు ప్రధాన కారణం కావొచ్చు. ఏదిఏమైనా ఈసారిఎన్నికలు ఎన్నో విశేషాలను ఆవిష్కరిస్తు న్నాయి.అయితే పార్టీల,వాటి నాయకుల అసలు జాతకాలు తెలియాలంటే మే 4దాకా వేచి ఉండవలసిందే.



క్యూలో ఓటర్లు

---

# విద్యార్థి వీసాలు ఇక గగనమే!

**గన్ని మోహాన్**

ఆస్ట్రేలియా

విదేశాల్లో ఉన్నత చదువులు చదువుకోవాలని లేదా మరింతగా ఉన్నతస్థాయి కొలువులకోసం ప్రయత్నించే భారతీయ వృత్తినిపుణులు, అంతర్యాతీ స్థాయి విద్యాసంస్థల్లో ప్రవేశం పొందగోరే విద్యార్థులకు అగ్రరాజ్యాలుగా భాసిల్లుతున్న దేశాలు ఆంక్షలు మరింతగా పెంచాయి. ఫలితంగా భారతీయ వృత్తినిపుణులకు గానీ, ఉన్నత విద్యకోసం వెళ్లే విద్యావంతులకుగానీ వీసాలు రావడం గగనంగా మారింది. అమెరికా, బ్రిటన్, కెనడా అదేబాటలో ఇపుడు ఆస్ట్రేలియా కూడా భారతీయ విద్యార్థులపై ఆంక్షలు మరింతగా పెంచింది. దీనితో విదేశీ చదువులు గగన కుసుమంగా మారుతాయన్న సందేహాలు భారతీయ విద్యార్థుల్లో పెరిగిపోయాయి. ఈ ఒక్క ఏడాదిలోనే ఆస్ట్రేలియాలో నేపాల్, బంగ్లాదేశ్, భారత్ నుంచి వచ్చే విద్యార్థులకు వీసాలనున తిరస్కరించింది. 2025 వీసా అనుమతులతో పోలిస్తే ఇప్పుడు ఆస్ట్రేలియాలో కొత్తసంవత్సరంలో నిష్కర్షగా తిరస్కరిస్తోంది. అంతర్జాతీయ విశ్వవిద్యాలయ విద్యార్థుల వీసా దరఖాస్తులు తిరస్కరణ ఈ ఏడాది ఫిబ్రవరి నాటికి 32.5శాతంగా ఉంది. గడచిన 20ఏళ్లలో అత్యంత గరిష్టస్థాయిలో వీసాలు తిరస్కరణకు గురవుతున్నాయి. గత ఏడాది కేవలం 15.5శాతం మాత్రమే తిరస్కరిస్తే ఈసారి మరింతగా పెరిగింది. దక్షిణాసియా దరఖాస్తులే ఎక్కువగా అంటే 60.2శాతం తిరస్కరణకు లోనవుతున్నాయి. 47.2శాతం నేపాల్, బంగ్లాదేశ్ 40శాతం అయితే భారతీయ విద్యార్థుల వీసాలు 40శాతం చైనా కేవలం3శాతం మాత్రమే తిరస్కరిస్తున్నారు. అమెరికా, బ్రిటన్, కెనడా వంటి దేశాలు చేపట్టిన కఠిన కార్యాచరణ ఇప్పుడు ఈ చిన్న దేశానికి సైతం ఎగబాకాయి. కారణాలు కూడా అనేకం కనిపిస్తున్నాయి. ఇప్పుడు ఆస్ట్రేలియాలో ఇళ్ల అద్దెలు భారీగా పెరిగిపోయాయి. జనసాంద్రతకు అనుగుణంగా అక్కడ ఇళ్లు దొరికే పరిస్థితులు కష్టంగా ఉంది. పేయింగ్ గెస్ట్ తరహాలోనే ఉందామనుకున్నా వారికి సవాలక్ష ఆంక్షలు ఎదురవుతున్నాయి. దీనికితోడు ఆస్ట్రేలియన్లలో కూడా స్వదేశీ భావం మరింతగా పెరుగుతోంది. విదేశీయుల రాకతో తమకు ఇటు విద్యారంగంలోను, అటు ఉపాధిరంగంలోను గండిపడుతున్నదన్న భావన వారిలో పెరిగిపోతోంది.అందువల్లనే అక్కడి పాలకులు కొత్త వీసా విధానం పేరిట ఆంక్షలు పెంచినట్లు తెలుస్తోంది. గత ఏడాది 5.68 లక్షలమంది వలసజీవులున్నట్లు అంచనా. తిరస్కరణకు కారణాలు కూడా ఎక్కువగానే చూపుతున్నారు. ఫైనాన్స్, డాక్యుమెంటేషన్ వంటి వాటిని పరిశీలించడంతోపాటు అక్రమ పద్ధతులు అవలంభించడాన్ని కట్టడిచేయడానికేనని చెపుతున్నారు. అదేవిధంగా కెనడాలో కూడా ప్రస్తుతం కొనసాగించింది. అందులోను భారత్‌లోని పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్, బీహార్, గుజరాత్‌ల విద్యార్థులకు ఎక్కువ తిరస్కరిస్తున్నారు. డంకీ రూట్‌లో వస్తున్నారన్న అనుమానాలు పెరిగిపోయాయి. ఇక్కడకు వచ్చినవారు వీసా దుర్వినియోగం చేస్తున్నారన్న అనుమానాలే వారిలో పెరిగాయి. మొత్తంగా వలసలను 50శాతం కట్టడి చేయాలని నిర్ణయించుకున్న ఆసీస్ ప్రభుత్వం ఇప్పుడు ఆ దిశగా ముందు భారత్‌పైనే ఫోకస్ పెంచినట్లు తెలుస్తోంది. దీనికితోడు విదేశీయులకు ఇళ్ల అద్దెకు దొరకడం కూడా కష్టంగానే ఉంది. సొంత ఇళ్లున్న యజమానులు 67శాతం ఉంటే అద్దెకున్నవారు 31శాతంగా ఉన్నారు. ఎక్కువ శాతం పేయింగ్ గెస్ట్‌లగా ఉండేందుకు ఆసక్తి చూపుతున్నా ఆస్ట్రేలియాలో ఇళ్లకొరత కూడా ఎక్కువగానే ఉంది. అందువల్లనే ఇప్పుడు అమెరికాను కాదని ఎక్కువగా ఎంచుకుంటున్న దేశాలు ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లే ఉన్నాయి. ఆ తర్వాతి స్థానాల్లో బ్రిటన్ ఉన్నా వీసా ఫీజులు అమెరికా తరహాలోనే పెంచేసింది. జనసాంద్రతకు అనుగుణంగా ఇళ్ల నిర్మాణం జరక్కపోవడంతో అక్కడ ఇళ్ల సమస్య కూడా ఎక్కువగా ఉంది. ప్రస్తుతం హోబర్ట్, అడిలైడ్ నగరాల్లో మాత్రమే కొంతమేర అందుబాటులోకి వచ్చినట్లు తెలుస్తోంది. జీవన వ్యయం కూడా అక్కడ విపరీతంగా పెరిగింది. అద్దెకు ఇళ్లు ఇచ్చే మార్కెట్ అత్యంత సంక్లిష్టంగా ఉంది. అత్యధిక డిమాండ్ నెలకొంటున్నది. అందువల్లనే ఇప్పుడు ఆస్ట్రేలియాకు వెళ్లి చదువుకోవాలన్నా, వృత్తినిపుణులు ఉన్నత కొలువులకు వెళ్లాలన్నా అక్కడ ఇళ్ల సమస్యనే వారిని అడ్డుకుంటున్నట్లు తెలుస్తోంది. అన్నింటికంటే ముఖ్యంగా కొన్ని భారత రాష్ట్రాల నుంచి వచ్చే వీసాలు అడ్డదారుల్లో వస్తున్నట్లు ఆస్ట్రేలియా అనుమానిస్తోంది. భారత్‌లో సన్నిహిత సంబంధాలు ఉన్న ఆస్ట్రేలియాలో ఉన్నత చదువులకు వెళ్లాలన్నా భారతీయ విద్యార్థులకు కష్టాలే ఎదురవుతున్నాయి. ఇతర బంగ్లాదేశ్, నేపాల్ దేశాల తరహాలోనే ఇప్పుడు భారత విద్యార్థులకు కూడా ఆస్ట్రేలియాలో డంకీరూట్‌లు వెతికితే అమెరికా తరహా డిటెన్షన్లు తప్పేటట్లు లేదు. ఉన్నత చదువుల్లో ప్రపంచ ర్యాంకుల్లో ఎనిమిదో స్థానంలో ఉన్న ఆస్ట్రేలియాలో ఉన్నత చదువుల విద్యార్థులతోపాటు ఇప్పుడు వృత్తినిపుణులకు కూడా సమస్యలు తప్పడంలేదు. కంపెనీలు ఆహ్వానిస్తే తప్ప వెళ్లేందుకు సుముఖత కూడా వ్యక్తం చేయడంలేదు. ఎందుకంటే అమెరికా తరహాలోనే దేశం ఫస్ట్ నినాదం అనేది చాపకిందనీరులా విదేశాల్లో విస్తరిస్తోంది. అందువల్లనే ఇప్పుడు ఆస్ట్రేలియా వంటి దేశాలు వీసాలపై ఆంక్షలు పెంచాయని తెలుస్తోంది. ఉన్నత చదువుల్లో కొనసాగుతూనే అక్కడ పార్ట్‌టైమ్ కొలువులు చేసుకోవడం అనేది భారతీయులకు అలవాటు. కష్టపడి పనిచేయడం అనేది భారతీయుల నరాల్లోనే ఉంది. అయితే ఇప్పుడు వీసా దుర్వినియోగం కట్టడి చేయడం కోసం చదువుకునే విద్యార్థులు ఇలా పార్ట్‌టైమ్ చేయడానికి వీలులేదన్న ఆంక్షలు విధించాలని కూడా పరిశీలిస్తున్నాయి. మొత్తంగా చూస్తే ఇప్పుడు భారతీయ వీసాలపైనే ఎక్కువగా అగ్రరాజ్యాలు కఠిన ఆంక్షలు అమలు చేస్తున్నాయి. ఆ జాబితాలో ఇప్పుడు ఆస్ట్రేలియా కూడా చేరిందనడంలో ఎలాంటి సందేహంలేదు.



పాస్‌పోర్టు వీసా

---

# అమెరికా సామ్రాజ్యవాదం కాగితపు పులి!

**బొల్లిముంతసాంబశివరావు**

ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ దాడి తర్వాత అమెరికా, ఇరాన్‌ను అనేక విధాల బెదిరించింది, బెదిరిస్తున్నది.ముఖ్యమైన నాయకులు మరణించినా, ఏమాత్రం భయపడని ఇరాన్,అమెరికా ఇజ్రాయిల్ దాడులను ఎదుర్కొంటూ, ప్రతిదాడులు చేస్తున్నది. శత్రువుకి ఊహించని నష్టాలు కలుగజేస్తున్నది. అమెరికా యుద్ధంలో ఇరుక్కుని బయటపడలేక గిలగిలాకొట్టుకుంటూ ఉంది. అమెరికా ఇజ్రాయిల్ దాడుల్లో ఇరాన్లో రెండువేలకుపైగా ప్రజలు మరణించగా,వేలాదిమంది గాయపడ్డారు. అయినా ఇరాన్ ప్రజలు ఐక్యంగా అమెరికాకు వ్యతిరేకంగా పోరాడుతున్నారు. అమెరికా సామ్రాజ్యవాదం పశ్చిమాసియాపై ఆధిపత్యం చెలాయించి, ఆప్రాంతంలో ఉన్న ఆయిల్, ఇతర సహజవనరులను తరలించుకుపోవడం ధ్యేయంగా పెట్టుకుంది.అందుకోసం ఈ దురహంకార ఇజ్రాయిల్ పెంచిపోషించి అరబ్ దేశాలపైదాడులు చేయిస్తున్నది. పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడి,గాజాలో నరమేధం అందులో భాగమే. తన ప్రయోజనాలను వ్యతిరేకించే దేశ ప్రభుత్వాలను కూల్చి తన అనుకూల ప్రభుత్వాలను ఏర్పాటు చేసింది. అందులో భాగమే సిరియాలో అసద్ ప్రభుత్వ కూల్చివేత, ఇరాక్‌పై సైనికదాడి జరిపి సద్దాంహుస్సేన్కు మరణశిక్ష, లిబియాలో గఢాపీహత్య. తన పెంపుడు బిడ్డ ఇజ్రాయెల్‌కు ఆయుధాలుసప్లయి చేసి లెబనాన్, యెమనూ భూభాగాలను ఆక్రమించేలా చేసింది. అరబ్ దేశాలపై సైనిక దాడులు,పాలకప్రభుత్వాల కూల్చివేత లేకాకుండా, అనేక దేశాల్లోతన సైనికస్థావరాలు ఏర్పాటు చేసుకున్నదిఅమెరికా. ఖతార్ ఆల్ ఉదీద్‌ఎయిర్బేస్ ఏర్పాటు చేసింది. ఇది మధ్యప్రాచ్యంలో అతిపెద్ద అమెరికా సైనికస్థావరం.ఇది (అమెరికా సెంట్రల్ కమాండ్ ప్రధాన కార్యాలయం). బెహ్రైయిన్లో అమెరికానేవల్ఫోర్సె స్సెంట్రల్కమాండ్ 5వ ఫ్లీట్ప్రధాన కార్యాలయం ఉంది. కువైట్లో అరిఫ్జన్ క్యాంపు. ఇక్కడ వేలాది మంది అమెరికా సైనికులు, ఆయుధాలు ఉన్నాయి. సౌదీఅరేబియా దేశంలో ప్రిన్సుల్తాన్‌ఎయిర్బేస్నిర్మించింది. యునైటెడ్ అరబ్‌ఎమిరేట్స్‌లో ఆల్ధఫ్రా ఎయిర్బేస్, ఇరాక్లో ఐక్య అల్ అసద్ ఎయిర్బేస్లు ఏర్పాటు చేసింది. ఇవిగాక ఇంకా అనేక సైనిక స్థావరాలున్నాయి. ఈ స్థావరాలను తన ఆధిపత్య విధానాలను వ్యతిరేకిస్తున్న ఇరాన్‌పై దాడిచేయడానికి, పశ్చిమ ఆసియాలో ఆధిపత్యాన్ని నిలబెట్టుకోవటానికి అమెరికా ఏర్పాటు చేసినవే. పశ్చిమాసియాలో అమెరికాకు చెందిన దాదాపు 50వేలమంది సైనికులున్నారు. 5వ నౌకాదళం బహ్రైయిన్లో ఉండగా, బహ్రైయిన్, ఖతార్లో 28 వేల మంది సైనికులున్నారు. ఖతార్ సైనిక కేంద్రఖర్చులో సహరాజ్యాలు సుమారు 650, మిలియన్ల అమెరికా డాలర్లు భరిస్తున్నాయి. ఈస్థావరాలనుంచే అమెరికా ఇరాన్‌పై దాడులు చేస్తున్నది. అమెరికా కుట్రలు, దాడులురెండవ ప్రపంచ యుద్ధం తర్వాత అమెరికా, సోవియెట్ యూనియన్ రెండు బలమైన రాజ్యాలుగా ఏర్పడ్డాయి.ఈ రెండుదేశాలు పరస్పర వ్యతిరేక విధానాలు కలిగిఉన్నాయి. అమెరికా సామ్రాజ్యవాదం ప్రపంచఆధిపత్య దురాక్రమణ విధానాలు అవలంబిస్తే, స్టాలిన్ నాయకత్వాన ఉన్న సోవియెట్ యూనియన్ అమెరికా యుద్ధవిధానాలను వ్యతిరేకించి వెనుకబడిన దేశాలకు, ప్రపంచ ప్రజలకు బాసటగా ఉంది. స్టాలిన్ జీవించి ఉన్నంతకాలం ఈవైరం కొనసాగుతూవచ్చింది.ఇతర దేశాల్లో రాజకీయ పరిణామాల మార్పును ప్రభావితం చేయడానికి లేదా మార్చడానికి అమెరికా అనేక చర్యలు చేపట్టింది. ఇవి ప్రత్యక్ష సైనికదాడుల నుంచి రహస్యనిఘా కార్యకలాపాలు, ఆర్థికఆంక్షలు, ప్రభుత్వ వ్యతిరేక ఉద్యమాలకు మద్దతు ఇవ్వడం వరకు ఉన్నాయి. ఐసన్హావర పరిపాలనలో రహస్య నిఘా కార్యక్రమాలు అమెరికా ప్రధాన విధానంగామారింది. సైన్యాలను పంపడానికి బదులుగా, ఇతరదేశాల్లో సైనికతిరుగుబాట్లు లేదా అన్నదానిపై సీఐఏ ఆధారపడింది. 1950లో ఉత్తరకొరియాపై దాడి చేసింది. 1960 దశకంలో కెన్నడీ, జాన్సన్ అధ్యక్షుల పాలనలో ఇతరదేశాల అంతర్గత వ్యవహారాల్లో జోక్యాలు పెరిగాయి. సోవియట్యూనియన్లో కృశ్చేవు ముందుకు తెచ్చిన శాంతియుత సహజీవనం, పెట్టుబడిదారీ విధానం పునరుద్ధరణ వల్ల జరిగిన అనేక పరిణామాలు గమనించాలి. క్యూబాపైజరిగిన బేఆఫ్పిగ్స్‌దాడి (ఏప్రిల్ 1961లో అమెరికా నిఘా సంస్థ సిఐఎ మద్దతుతోక్యూబన్ ప్రవాసులు ఫిడేల్ కస్ట్రోకమ్యూనిస్టు ప్రభుత్వాన్ని కూల్చి వేయడానికి కెన్నడి అధ్యక్షతన దండయాత్రని బేఆఫ్పిగ్స్ దాడి అంటారు. ఈదాడి మూడురోజుల్లోనే విఫలమైంది) అంతేకాకుండా విప్లవాత్మక ప్రభుత్వాలను కూలద్రోయడానికి చేసే రహస్య సైనిక చర్యలు జరిగాయి. 1970 దశాబ్దంలో నిక్సన్ అధ్యక్షకాలంలో జోక్యంతరచుగా బహిరంగ యుద్ధం కంటే, రహస్య అస్థిరత సృష్టించడం రూపంలో ఉండేది. వియత్నాం యుద్ధంలో కమ్యూనిస్టుల పోరాటానికి వ్యతిరేకంగా ప్రత్యక్ష సైనిక జోక్యంచేసుకుంది. 1973లో చిలీ అధ్యక్షుడు సాల్వడార్ అలెండీని పడగొట్టించడం, సైనిక నియంతపినోచెట్ను అధికారంలో కూర్చోబెట్టడం జరిగింది. 1980లోరీగన్ అధ్యక్షతన ప్రాక్సీ ఘర్షణలు( రెండు ప్రధాన దేశాలు తమసొంత సైన్యాలను నేరుగా యుద్ధంలోకి దింపకుండా,వేరేదేశాల తిరుగుబాటుదారుల, మిలీషియాదళాల ద్వారా తమశత్రువులపై జరిపే పరోక్షదాడి) పరాకాష్టగా నిలిచాయి. సోవియెట్ యూనియన్ విచ్ఛిన్నమైన తర్వాత అమెరికా ఏకైక అగ్రరాజ్యంగా తన దుష్టపన్నాగాలను ఎక్కువ చేసింది. జార్జిబుష్కాలంలో 1989లో పనామాపైదాడి, 1991లోఇరాక్‌పైగల్ఫ్ యుద్ధంజరిగాయి. క్లింటన్కాలంలో సోమాలియా హైతి, కొసావోలో తిరుగుబాట్లు జరిగాయి. బైడెన్, ట్రంప్ పాలనలో ఆఫ్ఘనిస్తాన్పై యుద్ధం జరిగింది. నేడు ఇరానెపై ప్రత్యక్షదాడి ప్రారంభించింది. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ జరుపుతున్న యుద్ధానికి కొన్ని నాటోదేశాలు,యూరప్ దేశాలు మద్దతు నిరాకరించాయి. బ్రిటన్, ఫ్రాన్స్,జర్మనీ, ఆస్ట్రేలియా మొదలైన దేశాలు యుద్ధంలో పాల్గొనమని చెప్పాయి. ఈయుద్ధం తమది కాదని భావించాయి. స్వీడన్ అమెరికా విమానరాకపోకలకు అనుమతి నిరాకరించి తన గగనస్థలాన్ని మూసివేసింది. రష్యా, చైనా, ఉత్తర కొరియా ఇరాన్‌కు మద్దతు తెలిపాయి. నాటో చీఫ్ మార్క్రుట్టే ఇరాన్‌పై అమెరికా,ఇజ్రాయెల్ దాడులను సమర్థించారు. మరికొన్ని దేశాలు అమెరికాకు మద్దతు ప్రకటించాయి.యుద్ధంలో పాల్గొనమని చెప్పిన బ్రిటన్, జర్మనీ, ఫ్రాన్స్, ఆస్ట్రేలియా భారత గల్ఫ్ దేశాలపై ఇరాన్ దాడులను ఖండించాయి. ఐక్యరాజ్యసమితి పశ్చిమాసియా దేశాలపై ఇరాన్ దాడులు ఆపాలని తీర్మానం చేసిందే కాని, ఒకసార్వభౌమదేశం ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్దాడులు ఖండించడంగాని, ఆపాలనిగాని మాత్రం తీర్మానం చేయలేదు. దీన్ని గమనిస్తే ఐక్యరాజ్యసమితి, అమెరికా ప్రయోజనాలను ఏవిధంగా కాపాడుతుందో అర్థం అవుతుంది. ఇరాన్ అణ్వాయుధాల కార్యక్రమాన్ని పూర్తిగా వదులుకోవడం, ఇరాన్ అణుశుద్ధిని నిలిపి వేయ దం, ఇప్పటికే శుద్ధిచేసిన యురేనియం నిల్వలను అంతర్జా తీయ అణుశక్తి సంస్థకు అప్పగించడం, హోర్ముజ్జలసంధిని నిరంతరం తెరిచి ఉంచడం, ఇరాన్లోని అణుకేంద్రాలను ధ్వంసం చేయడం వంటివి అమెరికా ప్రతిపాదనల్లో ముఖ్య మైనవి. వెంటనే తమపై దాడులు పూర్తిగా ఆపివేయడం, ఇక ముందు ఎలాంట దాడులు చేయమని గ్యారంటీ ఇవ్వడం,దాడులవల్ల ఇరాన్‌కి జరిగిన నష్టానికి తగిన పరిహారం చెల్లించడం, గల్ఫ్ ప్రాంతంలో అమెరికా స్థావరాల మూసివేత,ఇరాన్ క్షిపణుల తయారీపై ఆంక్షలు విడనాడటం, హర్ముజ్జలసంధిపై ఇరాన్ ఆధిపత్యాన్ని అధికారికంగా గుర్తించడం ఇరాన్ ప్రతిపాదనలో ముఖ్యమైనవి. పెద్దఎత్తున అణ్వాయుధాలతో ప్రపంచాన్ని భయపెడుతున్న అమెరికా, అణ్వాయుధ కార్యక్రమాన్ని వదులుకోమని ఇరాన్ చెప్పడం దాని ఆధిపత్య విధానాలకు నిదర్శనం. ఇరాన్ వల్ల అణ్వాయుధ ప్రమాదం ఉందని చెప్పే అమెరికా ముందుగా తన వద్ద ఉన్న అణ్వాయుధాలను నాశనం చేయాలి. తాను మాత్రం అణ్వాయుధాలు కలిగి ఉంటాను, అణ్వాయుధాల పరీక్షలు జరుపుతూనే ఉంటాను, ఇరాన్ మాత్రం తయారు చేయకూడదని చెప్పడం అమెరికా ద్వందనీతికి నిదర్శనం. అణ్వాయుధాల తయారీ అనుమానాలతో ఇరాన్‌పై దాడి చేసిన అమెరికా, పెద్దఎత్తున అణ్వాయుధాలు కలిగి ప్రపంచానికి ప్రధానశత్రువుగా ఉన్న తనపై అన్నిదేశాలు కలసి దాడి చేయడం సరైందే గదా! అలాచేస్తే అమెరికా పరిస్థితి ఏమిటి. ఇరాన్ ప్రతిపాదనలు న్యాయంగా ఉన్నాయి. దాడి ప్రారంభించింది అమెరికా, ఇజ్రాయిల్ కాబట్టి ఇరాన్‌కు పూర్తి నష్ట పరిహారం చెల్లించాలి. ఈ కాగితపు పులిని ప్రపంచ ప్రజలు ముక్కల ముక్కలుగా చించిపారేయాలి. అప్పుడే ప్రపంచంలో శాంతి పవనాలు వీస్తాయి.



# రిజిస్ట్రార్ కుమారస్వామి రెడ్డి ఉద్యోగ విరమణ ఆత్మీయసభ



రిజిస్ట్రార్ కుమారస్వామి రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

**శింగనమల ఏప్రిల్ 11 ప్రభాతవార్త**

శ్రీకాకుళం జిల్లా రిజిస్ట్రార్‌గా పదవీ విరమణ చేసిన చిలుకూరి కుమారస్వామి రెడ్డి ఉద్యోగ విరమణ ఆత్మీయ సభ శనివారం అనంతపురం నగరంలో గుత్తి రోడ్డులోని కేటీఆర్ ఫంక్షన్ హాల్ నందుఆద్యంతం ఆత్మీయ వాతావరణంలో కొన సాగింది. ఈ సభకు ముఖ్య అతిథులుగా తిరుపతి రిటైర్డ్ కలెక్టర్ వెంకటరమణా రెడ్డి, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ శాఖ అదనపు కమిషనర్ రవికుమార్, ప్రొఫెసర్ మధుసూదన్ రెడ్డి, జేఎన్టీయూ ప్రొఫెసర్ హేమచంద్రా రెడ్డి, నెల్లూరు జడ్పీ సీఈవో శ్రీధర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు ఎన్నారై కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి, కదిరి మాజీ ఎమ్మెల్యే సిద్దారెడ్డి, మానవత కన్వీనర్ తరిమెల అమర్నాథ్ రెడ్డి, పాస్టర్ గోపాల్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కుమారస్వామి రెడ్డి రచించిన "బ్రిలియంట్ ఇంగ్లీష్ యూసేజ్ పుస్తకాన్ని అతిథులు ఆవిష్కరించారు. రిటైర్డ్ కలెక్టర్ వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ, ఇతర శాఖలతో పోలిస్తే రిజిస్ట్రేషన్ శాఖలో ఇంత ఘనంగా పదవీ విరమణ సభ జరగడం చాలా అరుదని, ఇది కుమారస్వామి రెడ్డి గారి సేవా నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు. జేఎన్టీయూ ప్రొఫెసర్ హేమ చంద్రా రెడ్డి మాట్లాడుతూ, "బ్రిలియంట్ ఇంగ్లీష్ యూసేజ్ పుస్తకం అత్యంత సరళమైన శైలిలో ఉండి సామాన్యులకు కూడా సులభంగా అర్థమయ్యేలా ఉందని, ప్రతి ఇంట్లో, ప్రతి లైబ్రరీలో ఉండాల్సిన గ్రంథమని తెలిపారు. వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆలూరు సాంబశివారెడ్డి మాట్లాడుతూ, కుమారస్వామి రెడ్డి ఎప్పుడూ సేవా కార్యక్రమాల్లో ముందుండే వ్యక్తి అని, ఎక్కడ పనిచేసినా తన ప్రత్యేక ముద్రను చూపించే అధికారి అని కొనియాడారు. ఈ పుస్తకం పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు మాత్రమే కాకుండా, ఇంగ్లీష్‌పై పట్టుసాధించాలనుకునే ప్రతి ఒక్కరికీ ఉపయోగపడుతుందని అన్నారు. ఉద్యోగ జీవితంలో సహకరించిన సహోద్యోగులు, ఉన్నతాధికారులు, మిత్రులకు కుమార స్వామి రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిత్రబృందం, సహోద్యోగులు, బంధుమిత్రులు, అభిమానులు భారీగా హాజరై, ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. శాలువాలు, పుష్పగుచ్ఛాలతో సత్కరించారు.

# వ్యవసాయ వ్యర్థాలను..ఆర్థిక అవకాశాలుగా మలిచిన అల్ట్రాటెక్ ప్రాజెక్ట్ ఉదయ్

**అనంతపురం కల్చరల్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త**

అల్ట్రాటెక్ సిమెంట్ లిమిటెడ్‌కు చెందిన ఇంటిగ్రేటెడ్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ ఆంధ్రప్రదేశ్ సిమెంట్ వర్క్స్ 800 మెట్రిక్ టన్నుల అరటి సూడోస్టెమ్ వ్యర్థాలను పల్లపు ప్రాంతాల నుంచి మళ్లించి, స్థిరమైన వ్యర్థ నిర్వహణతో పాటు గ్రామీణ జీవనోపాధిని పెంపొందించే వినూత్న నమూనాను అమలు చేసిందని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోని తాడిపత్రిలో ఈ యూనిట్ ఫిబ్రవరి 2025లో ప్రాజెక్ట్ ఉదయ్‌ను ప్రారంభించింది. 500 మంది రైతులు, 100 మంది స్థానిక మహిళా పారిశ్రామికవేత్తలకు వ్యవసాయ అవశేషాలను పర్యావరణహిత, విక్రయించదగిన ప్రోడక్టులుగా మార్చడంలో సహకరిస్తూ వారి జీవనోపాధిని మెరుగుపరిచింది. తాడిపత్రి, భారతదేశ వ్యవసాయ ఎగుమతి విధానం కింద గుర్తింపు పొందిన అరటి క్లస్టర్‌గా, సంవత్సరానికి సుమారు 1,700 ఎకరాల్లో అరటి సాగు జరుగుతూ, దాదాపు 41,000 మెట్రిక్ టన్నుల సూడోస్టెమ్ వ్యర్థాలను ఉత్పత్తి చేస్తోంది. భవిష్యత్ ఆర్థిక మద్దతు భాగస్వామ్య అవకాశాలను అన్వేషించేందుకు, వికాస్ సభ్యులను నాబార్డ్‌తో కూడా అనుసంధానం చేస్తామన్నారు.

# జివిపికాలనీలో వజ్రపహార్ ఆపరేషన్

**తాడిపత్రిటౌన్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త**



ఇంటిని తనిఖీ చేస్తున్న సిఐ

పట్టణ సమీపంలోని గన్నెవారిపల్లికాలనీలో రూరల్ సిఐ శివగంగాధర్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం వజ్రపహార్ ఆపరేషన్ నిర్వహించారు. ఇందులో భాగంగా అనుమానిత వ్యక్తుల ఇళ్లను తనిఖీ చేశారు. అదేవిధంగా ఎన్‌డిపిఎస్ కేసుల్లోని పాత నేరస్థుల ఇళ్లను సందర్శించి, వారికి వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. అదేవిధంగా తాడిపత్రి రూరల్ పరిధిలోని హాట్‌స్పాట్ ప్రాంతాలను పరిశీలించి వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# 9 మంది జూదరులు అరెస్ట్

**పెద్దవడుగూరు, ఏప్రిల్ 11 ప్రభాతవార్త**

పెద్దవడగూరు మండలం కిష్టిపాడు గ్రామ పరిసర పొలాల్లో జూదం ఆడుతున్న వారిని శనివారం అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు. జూదం ఆడుతున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించి పేకాట ఆడుతున్న 9 మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 21,330 రూపాయల నగదు స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

# రెండవ రోజు కొనసాగిన స్పెషల్ డ్రైవ్



మైనర్లకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**పెద్దవడుగూరు, ఏప్రిల్ 11 ప్రభాతవార్త**

జిల్లా ఎస్పి జగదీష్ ఆదేశాల మేరకు తాడిపత్రి ఏఎస్పి రోహిత్‌కుమార్‌చౌదరి పర్యవేక్షణలో మైనర్ డ్రైవింగ్‌పై రెండవ రోజు శనివారం స్పెషల్ డ్రైవ్ కొనసాగింది. గత రెండు రోజులు నుండి 18 సంవత్సరాలలోపు పిల్లలు మోటార్ సైకిల్ నడుపుతుండగా 15 మోటార్ సైకిళ్లను సీజ్ చేశారు, వారి తల్లిదండ్రులకు సిఐ కౌన్సిలింగ్ ఇచ్చారు. ఎవరైనా మైనర్ పిల్లలకు మోటార్ సైకిల్ ఇస్తే వారి తల్లిదండ్రులపై కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఆంజనేయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జ్యోతిరావుపూలేకు నివాళులు

**అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త**

ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం, అనంతపురం వారి ఆధ్వర్యంలో నేడు భారత ప్రథమ సామాజిక తత్వవేత్త, ఉద్యమనేత, సంఘసంస్కర్త అయిన మహాత్మా జ్యోతిరావు పూలే 200వ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నగేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రంగప్ప, జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, జిల్లా ఆర్థిక కార్యదర్శి నాగప్ప, జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటేశు, కిశోర్, రామాంజినేయులు, విజయ్ కుమార్, ఆంజనేయులు, హనుమంతు, రమణి, క్రిష్ణశాస్త్రి పాల్గొన్నారు.



నివాళులు అర్పిస్తున్న యుటిఎఫ్ నేతలు

# మైనర్ డ్రైవింగ్‌పై పోలీసులు స్పెషల్ డ్రైవ్

-43 మోటార్‌సైకిళ్ళు సీజ్

-తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చిన ఎఎస్‌పి



అవగాహన కల్పిస్తున్న ఏఎస్‌పి రోహిత్‌కుమార్‌చౌదరి

**తాడిపత్రిఅర్బన్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త**



హాజరైన తల్లిదండ్రులు

తాడిపత్రి పట్టణంలో మైనర్ డ్రైవింగ్‌పై పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు. ఇందులో భాగంగా శనివారం 43 మంది మైనర్ బాలుర వద్ద నుంచి తాడిపత్రి పోలీసులు బైకులను స్వాధీనం చేసుకొని మైనర్ బాలుర తల్లిదండ్రులను స్టేషన్‌కు పిలిపించి అడిషనల్ ఎస్‌పి రోహిత్‌కుమార్‌చౌదరి, సిఐ ఆరోహణరావు కౌన్సిలింగ్ ఇచ్చారు. తాడిపత్రిలో మోటర్ సైకిల్ ప్రమాదాలపై పోలీసులు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. హెల్మెట్ ధరించి మోటార్ సైకిల్ నడవాలని సూచిస్తున్నారు. మైనర్లకు మోటార్‌సైకిల్ ఇస్తే తల్లిదండ్రుల పైన కేసులు నమోదు చేస్తామని పేర్కొన్నారు. శనివారం పోలీసులు పట్టణంలోని పలుకూడళ్లలో తనిఖీలు చేపట్టగా 43 మంది మైనర్ బాలురు మోటార్ సైకిళ్ళు నడుపుతుండడంతో వారిని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. మొదటిసారి కావడంతో కౌన్సిలింగ్ ఇచ్చి తల్లిదండ్రులకు బైకులను అందజేశారు. మళ్లీ ఇలానే మైనర్లకు బైకులు ఇస్తే బైకులు సీజ్ చేయడంతో పాటు తల్లిదండ్రులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని అడిషనల్ ఎస్‌పి రోహిత్‌కుమార్‌చౌదరి హెచ్చరించారు.

# వైభవంగా రంగనాథస్వామి కళ్యాణం





స్వామివారి కళ్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు

**తాడిపత్రిఅర్బన్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త**

తాడిపత్రి మండలం ఆలూరుకోనలో వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత రంగనాథస్వామి కళ్యాణోత్సవం శనివారం వైభవంగా నిర్వహించారు. ఆలూరు గ్రామానికి చెందిన సూరా తిరుపాల్‌రెడ్డి, నాగలక్ష్మమ్మ దంపతులు స్వామివారి కళ్యాణాన్ని జరిపించారు. ఉదయం అర్చకులు సుబ్బారావు, రంగనాథశర్మ, ఇంద్ర కుమార్‌శర్మలు స్వామివారికి అభిషేకాలు, అర్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథస్వామి ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి స్వామివారికి కళ్యాణోత్సవాన్ని శాస్త్రోక్తంగా వేదమంత్రాల నడుమ నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారి కళ్యాణోత్సవాన్ని వీక్షించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ చైర్మన్ ఓగేటి రంగనాయకులు, ఆలయ ఇఒ రామాంజనేయులు, సిబ్బంది కాశీ, భక్తులు పాల్గొన్నారు.

# శరవేగంగా అండర్ డ్రైనేజి పనులు

**తాడిపత్రిటౌన్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త**



అండర్‌డ్రైనేజి పనులు చేపడుతున్న దృశ్యం

పట్టణంలోని 35వవార్డు ఆంజనేయ స్వామి మాన్యంలో అండర్‌డ్రైనేజి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. గతంలో వేసిన అండర్ డ్రైనేజి పైపులైన్ లీకేజి అవుతుండడంతో విషయాన్ని ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జె.సి ప్రభాకర్‌రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. దీంతో వారు స్పందించి వెంటనే పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. దీంతో మున్సిపల్ అధికారులు అండర్ డ్రైనేజికి కొత్త పైపులైన్ వేస్తున్నారు. దీంతో కాలనీవాసులు హర్షం వ్యక ం చేస్తూ ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జె.సి ప్రభాకర్‌రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు.

# బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావుపూలే

**తాడిపత్రిఅర్బన్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త**




జ్యోతిరావుపూలే విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న మాజీ కౌన్సిలర్లు

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావుపూలే అని టిడిపి మాజీ కౌన్సిలర్లు పేర్కొన్నారు. జ్యోతిరావు పూలే 199వ జయంతిని పురస్కరించుకుని ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి ఆదేశాల మేరకు తాడిపత్రి పట్టణంలోని నూతన కూరగాయలమార్కెట్ వద్ద వున్న జ్యోతిరావుపూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ జ్యోతిరావుపూలే గొప్ప సామాజిక సంస్కర్తగా గుర్తింపు పొందారన్నారు. ఆయన వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం, మహిళా విద్య ప్రోత్సాహానికి విశేష కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు విజయ్‌కుమార్, రమాదేవి, జింకా లక్ష్మీదేవి, రహీం, రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మ జ్యోతిరావుపూలే జయంతి వేడుకలు

**తాడిపత్రిటౌన్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త**

మహాత్మ జ్యోతిరావుపూలే 199వ జయంతి వేడుకలను శనివారం బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా నూతన కూరగాయలమార్కెట్ వద్ద వున్న జ్యోతిరావుపూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా గ్రంథాలయ కన్వీనర్ పోతుల గంగాధర్‌యాదవ్ మాట్లాడుతూ భారతదేశంలో సామాజిక విప్లవానికి నాంది పలికి అణగారిన వర్గాల ఆశాజ్యోతిగా మహాత్మ జ్యోతిరావుపూలే నిలిచారన్నారు.

సమాజంలో నెలకొన్న అంటరానితనం, కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాడిన ధీశాలి పూలే అని కొనియాడారు. విద్యే ఆయుధం, "విద్య లేనిదే జ్ఞానం లేదు, జ్ఞానం లేనిదే వికాసం లేదు" అని నమ్మిన పూలే మహిళల కోసం, సామాన్యుల కోసం పాఠశాలలను స్థాపించి విద్యా విప్లవాన్ని తెచ్చారని గుర్తుచేశారు. మహిళా సాధికారత కోసం తన భార్య సావిత్రిబాయిపూలేను చదివించి దేశంలోనే మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్దిన గొప్ప సంస్కర్త పూలే అని శ్లాఘించారు. అణచివేతకు గురవుతున్న వారికి సమాన హక్కులు కల్పించేందుకు ఆయన స్థాపించిన సత్యశోధక సమాజం నేటికీ స్ఫూర్తిదాయకమన్నారు. పూలే ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పూలే చూపిన బాటలో నడవడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా చేనేత కన్వీనర్ పరిశే నారాయణస్వామి, యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు సింగరి తేజ, పట్టణ నాయకులు ఆనంద్, చౌడం వేణుగోపాల్, శాలివాహన సంఘ రాష్ట్ర నాయకులు సుబ్బరాయుడు, దూదేకుల సంఘం నాయకులు నబిరసూల్, బాబా, తదితరులు పాల్గొన్నారు.

# తుల్జా భవానిమాత విగ్రహ ప్రతిష్ఠకు హాజరైన ఎమ్మెల్యే కందికుంట



అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

**తనకల్లు, ఏప్రిల్ 11 ప్రభాతవార్త**

తనకల్లు మండల పరిధిలోని రెడ్డివారిపల్లి తండాలో శనివారం నిర్వహించిన తుల్జా భవానిమాత విగ్రహ ప్రతిష్ఠకు కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు గ్రామస్తులు స్వాగతం పలికి పూలమాలలతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే అమ్మవారికి అభిషేకాలు నిర్వహించారు. హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నాగేంద్రప్రసాద్. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తాదులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా జ్యోతిరావుపూలే జయంతి వేడుకలు

**తనకల్లు, ఏప్రిల్ 11 ప్రభాతవార్త**



జ్యోతిరావుపూలే విగ్రహానికి పూలమాల వేస్తున్న చెరుకూరి గంగులయ్య

మండల కేంద్రంలో శనివారం మహాత్మ జ్యోతిరావుపూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం చెరుకూరి గంగులయ్య మాట్లాడుతూ పూలే భారతదేశంలోనే గొప్ప సంఘసంస్కర్త సామాజికవేత్త అని, బహుజనుల అభివృద్ధి తన జీవిత పరమార్థంగా భావించి ఎనలేని సేవలు అందించిన మహానుభావుడన్నారు. స్త్రీలకు విద్య నేర్పాలని అప్పుడే కుటుంబం, ప్రజలు, దేశం బాగుంటుందన్నారు. ఎన్ని కష్టాలు వచ్చినా ఎన్ని బాధలు కలిగించిన అన్నిటికీ ఓర్చుకొని ఇళ్లు వదిలిపోయి, స్త్రీ దళిత విద్య కోసం మొట్టమొదటిగా 1848లో పూణేలో పాఠశాల నెలకొల్పారన్నారు. కులవివక్షత, అస్పృశ్యతలకు వ్యతిరేకంగా సత్యశోధక్ సమాజం నెలకొల్పారన్నారు. తన భార్యకు తానే విద్య నేర్పించి తరువాత పాఠశాలలు నెలకొల్పి భారతదేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా చేసినటువంటి గొప్ప సంఘ సంస్కర్త పూలే అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కూడా పూలే అడుగుజాడల్లో నడిచారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# జనసేన ఆధ్వర్యంలోఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**కదిరి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త**



మహాత్మాజ్యోతిరావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న జనసేన నాయకులు

సామాజిక విప్లవ యోధులు, సంఘ సంస్కర్త మహాత్మాజ్యోతిరావు పూలే 200వ జయంతి వేడుకలను జనసేన పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ భైరవ ప్రసాద్ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**వైఎస్ఆర్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో..**

మహాత్మజ్యోతిరావు పూలే 200 జయంతి వేడుకలను పట్టణంలోని వైఎస్ఆర్‌సిపి కార్యాలయంలో వైఎస్ఆర్ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేంద్ర యాదవ్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అసమానతలు, అజ్ఞానం రాజ్యమేలుతున్నప్పుడు ఒక్కడే నిలబడి విద్యే శక్తి అని ప్రపంచానికి తెలియజేసిన గొప్ప యోధుడు మహాత్మజ్యోతిరావు పూలే అని కొనియాడారు. భారతప్రథమ సామాజిక తత్వ వేత్త ఉద్యమకారుడు, సంఘ సేవకుడైన జ్యోతిబాపూలే మహారాష్ట్రలోని సతర జిల్లాలోని వ్యవసాయ కుటుంబంలో 1827 ఏప్రిల్ 11న జన్మించాడని, 7 సంవత్సరాల వయస్సులో పూలే ఒక మరాఠి పాఠశాలలో ప్రాథమిక విద్యను అభ్యసించినప్పుడు మానవ హక్కుల ప్రాథమిక సూత్రాలపై జ్ఞానాన్ని సంపాదించి దేశ భక్తి, నాయకత్వ గుణాలు అలవాటు అయ్యాయన్నారు. ఆయన ఆశయ సాధనకోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో వైఎస్ఆర్ విద్యార్థి విభాగం జిల్లా నాయకులు సోమేష్‌కుమార్, రోషన్, బాబా, షాబాద్, షఫి, దినేష్‌లు పాల్గొన్నారు.

# పసుపులేటి సాయికుమార్‌పై పిడియాక్టు అమలు

- మీడియా సమావేశంలో డిఎస్పీ

**కదిరి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త**



పిడియాక్టుకు గురైన సాయికుమార్

కదిరి సబ్ డివిజన్ పరిధిలోని తనకల్లు మండలం నందిగానిపల్లికి చెందిన పసుపులేటి సాయికుమార్‌పై పిడియాక్టు అమలు చేసినట్లు కదిరి డిఎస్పీ శివనారాయణ స్వామి తెలిపారు. శనివారం పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మిడియా సమావేశంలో డిఎస్పీ శివనారాయణ స్వామి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, ఎస్ప్ సతీష్‌కుమార్ ఆదేశాలతో కరుడు కట్టిన నేరస్తుడు పసుపులేటి సాయి కుమార్‌పై పిడి యాక్టు అమలు చేసి కడప సెంట్రల్ జైలుకు తరలించామన్నారు. పసుపులేటి సాయికుమార్‌పై ఆంధ్ర, తమిళనదు, కర్ణాటక రాష్ట్రాల్లో 43 దొంగతనం కేసులు నమోదైనట్లు డిఎస్పీ వివరించారు. ఇప్పటికే కదిరి సబ్ డివిజన్ పరిధిలో అబుబకర్, అంజాద్, బాల మురళీకృష్ణపై పిడి యాక్టు నమోదు చేసి అమల్లోకి తీసుకొచ్చామని, రౌడీ షీటర్లు, పాత నేరస్తులు వారి పద్దతులు మార్చుకుని శాంతి భద్రతలకు భంగం కలిగించకుండా జీవనం సాగించాలన్నారు. శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే ఉన్నతాధికారులకు తీసుకెళ్లి అటువంటి వారిపై పిడి యాక్టు ప్రయోగిస్తామన్నారు. అలాగే వేసవి కాలంలో ఇళ్లకు తాళాలు వేసి, ఇతర ప్రాంతాలకు వెళ్లేవారు వారి ఇళ్లల్లో విలువైన ఆభరణాలు నగదు ఉంచుకోవద్దని బ్యాంకు లాకర్లలో భద్ర పర్చుకోవాలని సూచించారు. అకస్మాత్తుగా ఎక్కడికైనా వెళ్లాల్సి వస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. సమావేశంలో పట్టణ సిఐ డివి,నారాయణరెడ్డి,సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు 5వ తరగతి ప్రవేశ పరీక్ష

**అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త**

జిల్లాలోని ఐదు మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాలలు (కొనకొండ్ల, కుందుర్పి, గోనబావి, నార్పల మరియు డి. హీరేహాళ్ ) 202627 విద్యాసంవత్సరమునకు ఐదో తరగతికి 280 సీట్లు భర్తీకి ప్రవేశ ఈనెల 12వ తేదీ ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు జరుగుతాయని అనంతపురం జిల్లా మహాత్మ జ్యోతిబాపూలే బీసీ గురుకుల పాఠశాలల కన్వీనర్ ప్రిన్సిపల్ జి.అస్రత్ వలి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

# ఘనంగా రైతుసంఘ ఆవిర్భావ దినోత్సవం

**నల్లచెరువు ఏప్రిల్ 11 ప్రభాతవార్త**




జెండా వందనం కార్యక్రమాన్ని నిర్వహించిన రైతు సంఘం నాయకులు శ్రీరాములు

రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని శ్రీ సత్య సాయి జిల్లా రైతు సంఘం సభ్యులు తిరుమల కొండ, శ్రీరాములు, శనివారం నల్లచెరువు మండల కేంద్రంలోని నిర్వహించిన రైతు సంఘం ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం (ఏఐయస్‌కే) లో అన్నారు. శ్రీరాములు మాట్లాడుతూ సి పి యం పార్టీలో అనుబంధ రైతు సంఘంగా నేటికి 90 వసంతాలు పూర్తి చేసుకొని 91 వ వసంతం లో అడుగు పెట్టిన సందర్భంగా నల్లచెరువు మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో జండా వందనం కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. దేశ వ్యాప్తంగా రైతుల సంక్షేమం కోసం అనేక పోరాటలు చేసి రైతుల పక్షాన నిలబడిన ఏకైక సంఘం ఏ ఐ యస్ కే సంఘం అన్నారు. కేంద్రప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు కట్టపెట్టకుండా దేశ రైతాంగానికి వినియోగించాలని ఇటీవల దేశ రాజధాని లో నిర్వహించిన బహిరంగ సభలలో కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగిందన్నారు. దేశ వ్యాప్తంగా ఉన్న రాష్ట్రాలలో రైతే దేశానికి వెన్నెముక లాంటివాడు అన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దేశానికి ఆదాయం సమాకూర్చే రైతులకు రైతు బజార్లు ఏర్పాటు చేసి పండించిన పంటకు రైతే గిట్టుబాటు ధర నిర్ణహించుకొనే అవకాశం కల్పించాలని సూచించారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక పంట సాగుకు చేసిన అప్పులు తీరక దేశ వ్యాప్తంగా ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, రైతుల అకాల మరణాలను అపాలంటే మొక్కజొన్న,వరి, టమోటా, వేరు శనగ, మరియు చిరు ధాన్యల పంటలకు అధిక గిట్టుబాటు ధరలు కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో రైతు సంఘం మండల నాయకులు పాల్గొన్నారు.

# నేడు భూమి పూజ కార్యక్రమం



మాట్లాడుతున్న తెదేపా నాయకులు

**నల్లచెరువు ఏప్రిల్ 11 ప్రభాతవార్త**

నల్లచెరువు మండల తెదేపా కన్వీనర్ రాజశేఖర్ బాబు ప్రకటన తెలిపారు కేంద్రంలోని స్థానిక బస్టాండ్ నందు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు విగ్రహ ప్రతిష్ట లో భాగంగా భూమి పూజ కార్యక్రమం నిర్వహించబడునని. కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు మాజీ ప్రజాప్రతినిధులు సీనియర్ నాయకులు. ఎన్టీఆర్ అభిమానులు పెద్ద ఎత్తున విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలిపారు, ఈ ప్రకటన లో పలువురు టిడిపి నాయకులు పేర్కొన్నారు.

# పూలే జయంతి వేడుకల్లో పాల్గొన్న పిసిసి రాష్ట్ర కార్యవర్గసభ్యులు



జయంతి వేడుకల్లో పాల్గొన్న ఆంజనేయులు

**తనకల్లు, ఏప్రిల్ 11 ప్రభాతవార్త**

జిల్లా కేంద్రంలో శనివారం నిర్వహించిన మహాత్మా జ్యోతిరావుపూలే 199వ జయంతి వేడుకల్లో పిసిసి రాష్ట్ర కార్యవర్గసభ్యులు ఆంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తో కలిసి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మహాత్మా జ్యోతిరావుపూలే సమాజ సమానత్వం, శోషణ నిర్మూలన, మహిళా విద్య ప్రోత్సాహం, సామాజిక న్యాయం కోసం చేసిన సేవలను స్మరించుకున్నారు. భారత సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలు నేటి సమాజ నిర్మాణానికి బలమైన పునాది వంటివని, సమానత్వం మరియు విద్య ద్వారా సమగ్ర అభివృద్ధి సాధ్యమని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంలో పూలే సిద్ధాంతాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# ప్రమాదకరంగా మారిన విద్యుత్‌తీగలు

- పట్టించుకోని విద్యుత్ అధికారులు

**తనకల్లు, ఏప్రిల్ 11 ప్రభాతవార్త**




విద్యుత్ వైర్లు కిందకు వున్న దృశ్యం

మండల పరిధిలోని మారాలపల్లి సమీపంలోని కొక్కంటి క్రాసులోని పెనుకొండ రోడ్డులో విద్యుత్ తీగలు కిందకు వేలాడుతూ ప్రమాదకరంగా మారాయి. గతంలో ఇక్కడే ప్రమాదం సంభవించింది. అయినా విద్యుత్ అధికారులు పట్టించుకోవడం లేదు. ఆ రోడ్డులో ఓ కంపెనీకి చెందిన కంటైనర్లు అతివేగంగా ప్రయాణిస్తూ ఉంటాయి. ఆ కంటైనర్లు హైట్ ఉండడంతో విద్యుత్‌తీగలు కంటైనర్లకు తగిలే ప్రమాదాలు ఎక్కువగా ఉన్నాయి. ప్రమాదాలు జరుగకముందే విద్యుత్ శాఖ అధికారులు వీటిని గమనించి ప్రమాదాలు జరగకుండా నివారించాలని ప్రజల కోరుతున్నారు. పలుమార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. అధికారులు పట్టించుకోని పక్షంలో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతామన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రమాదాలు జరగకముందే విద్యుత్ తీగలను పైకి లాగించి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ఘనంగా ప్రారంభమైన కావమ్మ, రామయ్యల తిరునాల ఉత్సవాలు

**నంబులపూలకుంట, ఏప్రిల్ 11 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని కొత్తరోడ్డు వద్ద ప్రతి యేడాది నిర్వహించే కావమ్మ, మారయ్యల తిరునాల ఉత్సవాలను నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు శ్రీధర్ ప్రారంభించారు. స్థానిక పోలీస్‌స్టేషన్ నుంచి ఏఎస్ఐ కిషోర్‌రెడ్డి కావమ్మ, మారయ్యలకు పట్టు వస్త్రాలతో పూజా కార్యక్రమాలు పోలీస్‌స్టేషన్‌లో నిర్వహించి అనంతరం అమ్మవారికి నూతన వస్త్రాలు సమర్పించి కొబ్బరి కాయలు కొట్టారు. శనివారం సాయంత్రం కావమ్మ, మారయ్యల కళ్యాణోత్సవం రాత్రికి అమ్మవారి విగ్రహాన్ని ఊరేగింపు, ఆదివారం అగ్నిగుండ ప్రవేశ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమాలను తిలకించడానికి చుట్టు పక్కల నుంచి భక్తాదులు అధిక సంఖ్యలో ఆలయానికి విచ్చేయనున్నట్లు తెలియజేశారు.

06ATP27_06ATP27.qxd 11-04-2026 PM 10:35 Page 1



# పెన్నహోబిళంలో రేపు శ్రీవారి హుండీల లెక్కింపు

**- ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్‌బాబు**




విలేఖరులతో మాట్లాడుతున్న ఆలయ ఈవో సాకే రమేష్‌బాబు

ఉరవకొండ, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళం లక్ష్మినరసింహస్వామి ఆలయంలో ఈనెల 13వ తేదీన సోమవారం స్వామివారి శాశ్విత హుండీలను లెక్కించడం జరుగుతుందని ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్‌బాబు శనివారం తెలిపారు. ఉదయం 9 గంటలకు దేవాదాయ ధర్మాదాయశాఖ అధికారులు, ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ రేగటి నాగరాజు, సభ్యుల సమక్షంలో హుండీలను తెరిచి లెక్కించడం జరుగుతుందన్నారు. కాగా గత నెల 30వ తేదీన హుండీ లెక్కింపు జరుగాల్సి ఉండగా ఆర్థాంతరంగా వాయిదా వేసిన విషయం తెలిసిందే.

# ఘనంగా జ్యోతిరావుపూలే జయంతి వేడుకలు



పూలే విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న టిడిపి నాయకులు

గుంతకల్లు, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

సామాజిక సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావుపూలే 199వ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. రాజేంద్రనగర్‌లోని సరోజినీ నాయుడు బాలికల ఉన్నతపాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే సోదరుడు, మండల ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహారాష్ట్రలోని సతారా జిల్లాలో 1827 ఏప్రిల్ 11న జన్మించిన పూలే సాంఘిక దురాచారాలు, మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా ఉద్యమించారన్నారు. బడుగు బలహీన వర్గాలకు విద్యను అందించడంలో కీలకపాత్ర పోషించారని కొనియాడారు. పూలే ఆశయాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. అనంతరం పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రామన్న చౌదరి,నాయకులు తలారి మస్తానప్ప, ఫజులు,మస్తాన్,సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# సమానత్వం, సామాజిక న్యాయంకై..... పూలే కృషి అభినందనీయం

**- టిడిపి కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావుపూలే జయంతి వేడుకలు - టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి చేతుల మీదుగా కార్యక్రమాలు**



జయంతి వేడుకల్లో టిడిపి నాయకులు

గోరంట్ల, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

రాష్ట్ర బిసి సంక్షేమ, చేనేత జౌళి శాఖా మంత్రి ఎస్.సవితమ్మ ఆదేశాల మేరకు గోరంట్లలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావుపూలే జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణచౌదరి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మహాత్మా జ్యోతిరావు పూలే భారతదేశంలో గొప్ప సామాజిక సంస్కర్తగా గుర్తింపు పొందారన్నారు. ఆయన వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం, మహిళా విద్యా ప్రోత్సాహానికి విశేష కృషి చేశారన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం దేశానికి ఆదర్శంగా నిలిచిందని నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా కార్యదర్శి నరేష్, మాజీ ఎంపిపి నిమ్మల విద్యాధరణి, సింగిల్ విండో అధ్యక్షులు చంద్ర, మండల టిడిపి సీనియర్ నాయకులు నిమ్మల శ్రీధర్, నాగేనాయక్, సుబ్బారెడ్డి, చింతా రామచంద్రారెడ్డి, రఘునాథ్‌రెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రవీంద్రనాయక్, చాంద్‌బాషా, జనసేన మండల అధ్యక్షులు సంతోష్, జయరాం, పసుపులేటి శ్రీనివాసులు, గిరిధర్‌గౌడ్, అజంతుల్లా, ఆగిసం నాగరాజు, మల్లాపల్లి వెంకటరెడ్డి, నిమ్మల కృష్ణమూర్తి, మందలపల్లి గంగాధర్, కసిరెడ్డిపల్లి రాజారెడ్డి, సుబహాన్, రోహిత్, ప్రతాప్‌నాయుడు, రమేష్, త్యాగ, చంద్రారెడ్డి, చంద్రప్ప, కన్నారెడ్డి, గంగిరెడ్డి, రమణ, తదితరులు పాల్గొన్నారు.

# గుత్తిలో ఘనంగా మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలు



పూలే విగ్రహానికి టిడిపి నాయకులు పూలమాలలు వేస్తున్న దృశ్యం.

గుత్తి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

గుత్తి పట్టణంలో శనివారం సంఘ సేవాకర్త మహాత్మ జ్యోతిబాపూలే 199వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నేతలు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గుత్తి ఆర్ఎస్‌లో ఉన్న ఆయన విగ్రహానికి రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడుయాదవ్



పూలే విగ్రహానికి వైకాపా నేతలు పూలమాలలు వేస్తున్న దృశ్యం

పూలమాల వేసి నివాళులర్పించారు. అదేవిధంగా వైకాపా ఆధ్వర్యంలో ఆ పార్టీ నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నాయకులు పూలే విగ్రహానికి ఆ సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏపిటిఎఫ్ ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. రాష్ట్ర పెన్షనర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్త్రీ విద్య, సంస్కరణల కోసం ఆయన చేసిన పోరాటాన్ని కొనియాడారు. ఆయా కార్యక్రమాల్లో టిడిపి నాయకులు ప్రసాద్, సుంకన్న, నరేంద్ర, పవన్, సుధాకర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా వైకాపా నాయకులు మధుసూదన్‌రెడ్డి, గురుప్రసాద్‌యాదవ్, సుభాష్‌రెడ్డి, రంగనాయకులు, చంద్రగిరి, రాధాయాదవ్, డాక్టర్ శాంతిప్రియ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిటిఎఫ్ నాయకులు మస్తాన్, నాగరాజు, వెంకటరామిరెడ్డి, ఆదినారాయణరెడ్డి, రాష్ట్ర పెన్షనర్ల సంఘం నాయకులు రామ్మోహన్, కుళ్లాయిబాబు, స్వర్ణాంబ, నారాయణరెడ్డి, నారాయణశెట్టి, షెక్షావలి, విజయభాస్కర్‌రెడ్డి, జెవివి నాయకులు వెంకటరామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా జ్యోతి భా పూలే జయంతి వేడుకలు



మహాత్మ జ్యోతిబాపూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

పుట్టపర్తి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

మహాత్మ జ్యోతి భా పూలే జీవితం అందరికీ ఆదర్శమని ఏ ఆర్ డి ఎస్ పి శ్రీనివాసులు పేర్కొన్నారు. శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ,అడిషనల్ ఎస్పీ అంకిత ల ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ కార్యాలయంలో శనివారం మహాత్మ జ్యోతిభా పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత ఏ ఆర్ డీఎస్పీ శ్రీనివాసులు మహాత్మా జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పూలే సామాజిక తత్వవేత్తగా సమాజంలో అనేక విధాలుగా ప్రజలను చైతన్య పరిచారని, ప్రజలలో అనాదికాలంగా పాతుకుపోయిన వివక్షలను నిర్మూలించుటకు తన జీవితాన్నే త్యాగం చేశారన్నారు. పూలే విద్య వివక్ష, పేదరికం, ఆర్థిక అసమానతలను నిర్మూలించడానికి, కుల, మత రహిత సమాజ నిర్మాణానికి ఎనలేని కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ మహేష్ , ఆర్ ఎస్ ఐలు, ప్రదీప్ సింగ్ , వీరన్న, ప్రసాద్ ఏ ఆర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన

కనగానపల్లి ఏప్రిల్ 11 ప్రభాతవార్త



మాట్లాడుతున్న హెల్త్ ఎంపిహెచ్ఈఓ మనోహర్ బాబు

మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయం నందు శనివారం వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల పై పిహెచ్సీ డా"చెన్నారెడ్డి, హెల్త్ ఎంపీహెచ్ఈఓ మనోహర్ బాబు విద్యార్థునులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డా"చెన్నారెడ్డి, హెల్త్ ఎంపీహెచ్ఈఓ మనోహర్ బాబు మాట్లాడుతూ ఈ ఎండాకాలంలో విద్యార్థునులు బయటకు వెళ్ళేటప్పుడు నెత్తిన టోపీ లేదా రుమాలు పెట్టుకోవాలని అలాగే కాటన్ దుస్తులు ధరించాలని ఉదయం 10 నుండి సాయంత్రం 4 గంటల వరకు ఎక్కువ శ్రమ ఉన్న పనులను చేయకూడదని బయటకు వెళ్లేటప్పుడు గొడుగును వాడాలని ఉప్పు కలిపిన మజ్జిగను గ్లూకోస్ ఓఆర్ఎస్ కలిపిన నీటిని త్రాగాలని సూచించారు. వడదెబ్బ తగిలిన వెంటనే స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు సంప్రదించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్లు వాసు, అన్సర్, ఏఎన్ఎం సుధామణి, ఎం ఎల్ హెచ్ పి శ్వేత, కేజీబీవీ ఉపాధ్యాయునులు రమాదేవి, రాజేశ్వరి పాల్గొన్నారు.

# గంజాయి అమ్మినా...సరఫరా చేసినా చట్టరీత్యానేరం...!

ధర్మవరం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త



కేతిరెడ్డికాలనీలో కాటన్ సెర్చ్ నిర్వహిస్తున్న ఇన్చార్జ్ డీఎస్పీనరసింగప్ప, సీఐలు

గంజాయి అమ్మినా, సరఫరా చేసినా అటువంటి వారిపై చట్ట రీత్యాచర్యలు తీసుకుంటామని ఇన్చార్జ్ డీఎస్పీ నరసింహగప్ప తెలిపారు. శనివారం ఉదయం కేతిరెడ్డికాలనీలో ఆపరేషన్ ప్రహార్లో భాగంగా డీఎస్పీ నరసింగప్ప, వన్టౌన్ , టూటౌన్ సీఐలు నాగేంద్రప్రసాద్, రెడ్డప్పలు 40 మంది సిబ్బందితో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. కాలనీలో ప్రతి ఇంటిని తనిఖీచేశారు. అనుమానితుల ఆటోలు, ద్విచక్రవాహనాలు ఇతర వాహనాల రికార్డులను తనిఖీచేయడం చేశామని సీఐలు తెలిపారు. 23 ద్విచక్రవాహనాలు,రెండుఆటోలు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. వాటికి సంబంధించిన రికార్డులు సబ్మిట్ చేయకపోతే విచారించి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో టూటౌన్ ఎస్ఐ వీరేష్, రూరల్ ఎస్ఐ రాజశేఖర్ సిబ్బంది పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగిస్తాం

**బీసీలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చట్టసభలలో రిజర్వేషన్లు కల్పించాలి**

**బీసీ కులసంఘాల నాయకులు డిమాండ్**

పెనుకొండ ఏప్రిల్ 11 ప్రభాతవార్త



బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు శ్రీరాములు

చట్టసభలలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని, బీసీ కుల సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని వాసవి కళ్యాణమండపంలో బీసీ కుల సంఘాల నాయకులు సమావేశం నిర్వహించి మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సమావేశంలో పలువురు వక్తలు మాట్లాడుతూ బీసీల పట్ల ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదని, బీసీలకు ప్రాధాన్యత లేని పదవులు ఇస్తూ బీసీలను విడగొట్టి పాలిస్తున్నారని తెలిపారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు శ్రీరాములు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే బీసీల అభ్యున్నతి కోసం విశేషంగా కృషి చేసిన మహనీయుడని కొనియాడారు. స్థానిక సంస్థల నుండి చట్టసభల వరకు బీసీలకు తగిన రాజకీయ ప్రాధాన్యత కల్పించేలా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీసీలకు జనాభా ప్రాతిపదికన రావాల్సిన హక్కులు పూర్తిగా అమలు కావడం లేదని, అన్ని వర్గాలకు సమాన న్యాయం జరిగేలా ప్రభుత్వాలు దృష్టి సారించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో నియోజకవర్గ మరియు జిల్లా స్థాయిలో అన్ని కుల సంఘాల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి బీసీల హక్కుల సాధన కోసం పోరాటాలు కొనసాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీరాములు యాదవ్, వాల్మీకి సంఘం రాష్ట్ర నాయకులు కోనాపురం ఈశ్వరయ్య,రాష్ట్ర కురబ సంఘం ప్రచార కార్యదర్శి రామాంజనేయులు,యాదవ సంఘం నాయకులు లక్ష్మీ నరసప్ప,బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు కురబ అశ్వర్థ నారాయణ, యాదవ్ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు జయచంద్ర, మాజీ సర్పంచ్ అశ్వర్థ నారాయణ, నియోజకవర్గం కురబ సంగం నాయకులు నంజుండ,బోయ నంజుండ, మంగళ రామాంజనేయులు, బుడబుక్కల నరసింహులు, మాజీ సర్పంచ్ ఈశ్వరయ్య, వెంకటేశులు, బోయ చెనరాయుడు, బోయ రాము తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిబా పూలే ఆశయాలకు అనుగుణంగా కూటమి పాలన

రాయదుర్గం ఏప్రిల్ 11 ప్రభాతవార్త



పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే

మహాత్మ జ్యోతిబాపూలే ఏ నంక్షేమాన్ని, అభివృద్ధిని అయితే ఆశించారో చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం దానికి పెద్ద పీట వేస్తోందనీ ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. మహాత్మ జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా రాయదుర్గంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ ప్రభుత్వం అభివృద్ధిని, సంక్షేమాన్ని సమానంగా ముందుకు తీసుకెళ్తోందన్నారు. పేద పిల్లలు, ముఖ్యంగా అణగారిన బడుగు బలహీన వర్గాల పిల్లలు చదువుకోవాలని, వారు సాంఘిక దురాచారాల నుంచి బయటపడాలని జ్యోతిబాపూలే ఆశించారన్నారు. సమాజంలో ఆర్థిక, సామాజిక అంతరాలు తొలగిపోవాలని ఆయన సమాజ ఉద్ధరణ కోసం కృషి చేశారన్నారు. వారి ఆశయ సాధనలో భాగంగానే నేడు కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా, అత్యధిక సంక్షేమ పథకాలు ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు నాయకత్వంలో అమలవుతున్నాయన్నారు. ఒకవైపు ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్లను సమర్థవంతంగా అమలు చేస్తూనే, వెనుకబడిన ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పన మరియు అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం విస్తృతంగా చేపడుతోందన్నారు. అలాగే, బీసీ సబ్ ప్లాన్‌కు కూడా అత్యంత ప్రాధాన్యతనిస్తూ, మహాత్మ జ్యోతిబాపూలే ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వం సంక్షేమ పాలన అందించడం ద్వారా ఆయనకు నిజమైన నివాళి అర్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కరుణ హనుమంతు, కార్పొరేషన్ డైరెక్టర్ పురుషోత్తం, మాజీ కౌన్సిలర్లు గాజుల వెంకటేషులు, మాజీ జెడ్పిటిసి కుమ్మరి మల్లికార్జున, ప్రధాన కార్యదర్శి అగ్రహారం కిరణ్, ధనర్జున,గుద్దిటి లోకేష్, డబ్బిడి శివ, ఎస్సి సెల్ మల్లి,రావుత్ రాజశేఖర్, ఖలందర్,పైతోట అంజి, బట్టి తిప్పేస్వమి, జావేద్, నాగరాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల రోడ్లకు మహర్దశ కల్పించిన మంత్రి సవిత

**యుద్ధ ప్రాతిపదికన కంబాలపల్లి బీదానపల్లి మధ్య బిటి రోడ్డును పూర్తిచేసిన కాంట్రాక్టర్ రామానాయుడు**

**హర్షం వ్యక్తం చేసిన సర్పంచ్ మంజు గ్రామస్తులు**



బీటీ రోడ్డును పరిశీలిస్తున్న తెదేపా యువ నాయకులు

రొద్దం ఏప్రిల్ 11 ప్రభాతవార్త

శతాబ్దాలుగా మండల పరిధిలోనీ గ్రామీణ ప్రాంతాల రోడ్లు ఎన్ని ప్రభుత్వాలు మారిన పట్టించుకునే వారు లేక గ్రామీణ ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతుంటే ఫైవ్ మాన్ కమిటీ సభ్యులు సర్పంచ్ మంజు బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత దృష్టికి తీసుకుపోగా వెంటనే ప్రణాళికలు సిద్ధం చేయించి కాంట్రాక్టర్ రామానాయుడుకు 20 రోజుల్లోగా బీటీ రోడ్డు పూర్తిచేయాలని ఆదేశించడం జరిగింది సుమారు మూడు కోట్ల రూపాయలు నిధులతో యుద్ధప్రతిపతికన పనులు చేపట్టి రోడ్డును పూర్తి చేయడం జరిగింది తెదేపా యువ నాయకులు నరహరి యు నరసింహులు వీరాంజనేయులు అరుణ్ కుమార్ రెడ్డి మద్దిపాట్ల పవన్ కుమార్ మహబూబ్ బాషా రామకృష్ణ సర్పంచ్ మంజు అశ్వర్ తప్ప డీలర్లు ఫీల్డ్ అసిస్టెంట్ వార్డ్ మెంబర్లు గ్రామస్తులు శనివారం పూర్తి అయిన బీటీ రోడ్డును పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా యువ నాయకులు మాట్లాడుతూ మండల పరిధిలో గ్రామీణ ప్రాంతాల రోడ్లకు బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత మహర్దశ కల్పించిందని కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక దాదాపుగా రోడ్లన్నీ పూర్తి కావచ్చాయని మరికొన్ని రోజుల్లో మిగిలిన రోడ్లను పూర్తి చేసి గ్రామీణ ప్రాంతాల ప్రజల కళ్ళల్లో ఆనందం చూడాలని ఉద్దేశంతో మంత్రి సవిత అహర్నిశలు పాటుపడుతుందని తెలియజేయడం జరిగింది మంత్రి సవితకు ఎల్లవేళలా రుణపడి ఉంటామని గ్రామస్తులు తెలియజేశారు

# టిడిపి కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి

పెనుకొండ ఏప్రిల్ 11 ప్రభాతవార్త



జ్యోతిరావు పూలే కు నివాళులు అర్పిస్తున్న దృశ్యం

పట్టణంలోని టిడిపి కార్యాలయంలో మంత్రి సవిత సూచనలతో అర్బన్ టీడీపీ కన్వీనర్ శ్రీరాములు ఆధ్వర్యంలో శనివారం మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పూలే సమాజానికి చేసిన విశిష్ట సేవలను స్మరించుకున్నారు. అర్బన్ టీడీపీ కన్వీనర్ శ్రీరాములు మాట్లాడుతూ, జ్యోతిరావు పూలే మహిళా విద్యకు పునాది వేసిన మహనీయుడు , కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడి సమానత్వం కోసం కృషి చేసిన గొప్ప సామాజిక సంఘ సంస్కర్త అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పట్టణ అధ్యక్షులు రమణమ్మ, నాయకులు త్రివేంద్ర,రామలింగ, రఘువీర చౌదరి,సాయి ప్రసాద్ , ప్రభంజన స్వామి,చంద్రాయుడు, సోము,శాపురం రాము, సుబ్రహ్మణ్యం, సౌకత్ ,రాము, నంజుండ, గంగాధర్ ,బిజెపి రామకృష్ణ, జనసేన,నాయకులు శ్రీదేవి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పిల్లలకు ప్రేమ పంచాలి.. వారితో...ఉల్లాసంగా గడపాలి

**- సూపర్‌వైజర్ నాగరాణి ఆధ్వర్యంలో...3వ రోజు పోషణ పక్వాడ కార్యక్రమాలు**



అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

గోరంట్ల, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా సోమందేపల్లి సిడిపిఒ డాక్టర్ శాంతలక్ష్మి ఆదేశాల మేరకు ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నాగరాణి గోరంట్ల పట్టణంలోని గోరంట్ల-5 అంగన్‌వాడి కేంద్రంలో శనివారం ఇమ్యునైజేషన్ సందర్భంగా తల్లులకు 2 సంవత్సరాల పిల్లల మెదడు అభివృద్ధిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పిల్లల మెదడు అభివృద్ధి చాలా కీలక దశ అని, అందుకే తల్లులు, కుటుంబ సభ్యులు పిల్లలతో ప్రేమగా మాట్లాడుతూ వారికి పాటలు, కథలు వినిపిస్తూ, ఆటలు ఆడిస్తూ వారి సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలన్నారు. అలాగే పిల్లలను మొబైల్ ఫోన్లు, టీవీ, కంప్యూటర్ స్క్రీన్లకు దూరంగా ఉంచాలన్నారు. కుటుంబం అంతా స్క్రీనింగ్ టైమ్ తగ్గించి పిల్లలతో కాసేపు స్నేహ పూర్వకంగా గడపాలన్నారు. అమ్మమ్మ, నానమ్మ, తాతయ్యలతో పిల్లలకు సందేశాత్మక కథలు చెప్పించాలంటూ తల్లులకు అవగాహన కల్పించారు. అలాగే గర్భవతులు, బాలింతల ఇళ్లకు వెళ్ళి వారి గృహాలను సందర్శించి వారికి కౌన్సిలింగ్ చేశారు. ఈ సమావేశంలో అంగన్‌వాడి టీచర్లు నాగమణి, ఆయేషాభాను, లక్ష్మినరసమ్మ, ఏఎన్ఎంలు భ్రమరాంబిక, శ్యామల, ఆశాలు పాల్గొన్నారు. మండలంలోని అన్ని అంగన్‌వాడి కేంద్రాల్లోని అంగన్‌వాడి కార్యకర్తలు 2 సంవత్సరాల పిల్లల గృహాలు ఎన్నుకొని పిల్లల మెదడు అభివృద్ధి కొరకు తల్లులకు అవగాహన కల్పించారు.

# వైభవంగా లక్ష్మినరసింహస్వామి ప్రాకారోత్సవం

ఉరవకొండ, ఏప్రిల్ 11 ప్రభాతవార్త



లక్ష్మినరసింహస్వామి ప్రాకారోత్సవం

ఉరవకొండ మండలం ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలో లక్ష్మినరసింహస్వామి ప్రాకారోత్సవం స్వస్తిశ్రీ పరాభవనామ సంవత్సరం చైత్ర శుద్ధ నవమి శనివారం సాయంత్రం వైభవంగా జరిగింది. శ్రీదేవి, భూదేవి సమేత నృసింహస్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శోభాయమానంగా తీర్చిదిద్దిన పల్లకీలో కొలువుదీర్చి మేళతాళాల నడుమ ప్రాకారోత్సవం నిర్వహించారు. శనివారం సెలవు రోజు కావడంతో చుట్టుప్రక్కల గ్రామాల నుండే కాకుండా జిల్లా నలుమూలలు, కర్నాటక ప్రాంతం నుండి కూడా భక్తులు, పర్యాటకులు పెద్దఎత్తున క్షేత్రానికి తరలివచ్చి శ్రీవారిని దర్శించుకొని ప్రత్యేక ఆకు పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్‌బాబు, ధర్మకర్తల మండలి సభ్యులు, దేవస్థానం అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జలధార కార్యక్రమంపై గ్రామ సభ

అగళి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త



సమావేశంలో మాట్లాడుతున్న ఏపిఓ మంజునాథ్

జలధాన కార్యక్రమంలో భాగంగా శనివారం మధూడి గ్రామ పంచాయితీలో ప్రత్యేక గ్రామ సభ నిర్వహించి నీటి నిర్వహణ నీటి పొదుపు గురించి గ్రామస్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ తిప్పేస్వామి, మార్కెట్‌యార్డు డైరెక్టర్ కించప్ప యాదవ్, అగళి మండలం ఏపిఓ మంజునాథ్, పంచాయితీ కార్యదర్శి మహేష్, సాంకేతిక సహాయకులు దేవగిరి, చెరువు సంఘం అధ్యక్షులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో ఆర్డిటి మంచి నీటి పథకాన్ని ఏర్పాటు చేయండి

అగళి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

వేసవి కాలంలో తాగునీటి కోసం ప్రజలు పరితపిస్తున్నారు. ప్రభుత్వంతోపాటు ఆర్డిటి స్వచ్ఛంద సంస్థ అందుకు సమానంగా విద్య, వైద్యం, ప్రజలకు ఉపాధిహామీ పనులు కల్పించడం లాంటి పనులతోపాటు పేద విద్యార్థుల చదువుల కోసం హితోధికంగా సహాయాన్ని అందిస్తోంది. పేరుకు మండల కేంద్రం కానీ ఇక్కడ వసతులు కరువయ్యాయి. రొళ్ల మండల కేంద్రంలో ఆర్డిటి స్వచ్ఛంద సంస్థ ప్రత్యేకంగా మంచి నీటి పథకాన్ని ఏర్పాటు చేయడం మూలంగా వేలాది మంది అక్కడికి పోయి ఐదు రూపాయల కాయిన్ వేసి సిస్టన్ ద్వారా నీటిని తెచ్చుకుంటున్నారు. అదే విధంగా అగళిలో కూడా ఆర్డిటి స్వచ్ఛంద సంస్థ ఓ మంచి నీటి పథకాన్ని ఏర్పాటు చేసి సిస్టన్ ద్వారా మంచి నీటిని ప్రజలకు ఐదు రూపాయల బిందెల ప్రకారం సరఫరా చేయాలని అగళి ప్రజలు కోరుతున్నారు. ఆర్డిటి సంస్థ వారు చొరవ తీసుకుని మండల కేంద్రంలో మంచి నీటి పథకాన్ని ఆర్డిటి వారు ఏర్పాటు చేస్తారని ప్రజలు ఆశిస్తున్నారు.

# ఆధ్యాత్మికత తోనే శాంతి, సహనం అలవడతాయి

వజ్రకరూరు ఏప్రిల్ 11 ప్రభాతవార్త



భక్తులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న ప్రవచనకర్తలు

ఆధ్యాత్మికతోనే శాంతి,సహనం అలవడతాయని ఆధ్యాత్మిక గురువులు తెలిపారు. మండలంలోని గొల్లపాలెం గ్రామంలోనున్న శ్రీ గురుదేవా ఆశ్రమం నందు ఈనెల 13న శిలా మంటప ప్రారంభము, బసవ ప్రతిష్ట కార్యక్రమాన్ని శ్రీ ప్రణామానందగిరి గురు స్వాముల చేతులమీదుగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం మూడు రోజులపాటు కొనసాగనుంది. ఉదయాన్నే వేద పఠనము, చంద్రమౌళీశ్వర పూజ, గీతా పారాయణం, శివ కవచము, గురుపాదుకాష్టకం, మంగళ హారతి తదితర కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో కరి బసవ రాజేంద్ర స్వామి ,విద్యానంద భారతి స్వామి, పరమాత్మానందగిరి స్వామి, సచ్చిదానంద స్వామి, మహానంది గిరి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# పూలే ఆశయాలను కొనసాగించడమే ఘన నివాళి

**- అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పూలే జయంతి**



మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహంవద్ద నివాళులర్పిస్తున్న అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు

ఉరవకొండ, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగించడమే ఆయనకు మనం ఇచ్చే ఘన నివాళి అని అంబేద్కర్ జయతి ఉత్సవ కమిటీ తాలుకా ఛైర్మెన్ మీనుగ గోపాల్, కన్వీనర్ మల్లెల జగదీష్ అన్నారు. జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణంలోగల ఆయన విగ్రహానికి పూలమాలవేసి పూజలు చేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికి, కుల వివక్షత నిర్మూలన, సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా పూలే పోరాడారన్నారు. మహిళల అభ్యున్నతికి, విద్యావంతులను చేయడానికి భార్య సావిత్రిబాయి పూలేతో కలిసి పాఠశాలలు నెలకొల్పారన్నారు. బాల్య వివాహాలను అరికట్టి వితంతు వివాహాలు చేయించారన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు చీకలగుర్కి మారెన్న, లత్తవరం చంద్రశేఖర్, రాయంపల్లి సోమశేఖర్, రవి, స్వేరో వ్యాసాపురం తిప్పేస్వామి, పాల్తూరు రాజశేఖర్, పెద్దన్నగారి కృష్ణ, చెన్నయ్య, లెనిన్‌బాబు, కాంగ్రెస్ నాయకుడు అబ్బాస్ రహిమాన్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మి వెంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు

- భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేసిన ఆలయ కమిటీ



ఉరవకొండ, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

పట్టణంలోని డ్రైవర్స్ కాలనీలోగల లక్ష్మి వెంకటేశ్వరస్వామి సహిత పంచముఖ ఆంజినేయస్వామి ఆలయంలో స్వస్తిశ్రీ పరాభవ నామ సంవత్సరం చైత్ర శుద్ధ నవమి శనివారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అర్చకులు సాయిక్రిష్ణ లక్ష్మి వెంకటేశ్వరస్వామి, పంచాముఖ ఆంజినేయ స్వామి మూలవిరాట్‌లకు ప్రాతఃకాలంలో అభిషేకాల అనంతరం అలంకరణ, పూజలు, మంగళహారతి కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు స్వామివార్లన దర్శించుకోగా ఆలయ కమిటీ వారికి తీర్థప్రసాదాలు అందించింది.

## గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే

- ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా పూలే జయంతి

ఉరవకొండ, ఏప్రిల్ 11 ప్రభాతవార్త



మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటంవద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

మహాత్మా జ్యోతిరావు పూలే గొప్ప సంఘ సంస్కర్త అని వక్తలు కొనియాడారు. జ్యోతిరావు పూలే 199వ జయంతిని శనివారం ఎంఆర్‌పీఎస్ పట్టణంలోని ఆర్‌అండ్‌బీ అతిథిగృహం ఆవరణంలో నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి పూజలు చేసి ఘనంగా నివాళులర్పించింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికి, కులవివక్షతకు వ్యతిరేకంగా, మహిళా సాధికారతకు జ్యోతిరావు పూలే ఎనలేని కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వజ్రకరూరు ఎంఈవో సి.ఎర్రిస్వామి, విడపనకల్లు ఇంచార్జ్ ఎంపీడీవో ఎం.భాస్కర్‌బాబు, సీనియర్ నాయకులు ఎం.జయప్రకాష్, ఎంఆర్‌పీఎస్ నాయకులు ఎం.రాజు, కౌకుంట్ల రవి, ఎస్.దుర్గప్రసాద్, రాంపురం చెన్నప్ప, ముష్టూరు రామకృష్ణ, యం.గంగాధర్, యం.వరప్రసాద్, వెలిగొండ ఓబన్న, ఎం.రామాంజినేయులు, కోనాపురం ఎర్రిస్వామి, ఎస్సీ, ఎస్టీ ఐక్యవేదిక నాయకులు మధు, రాము, పృధ్విరాజ్, ఉండబండ రాజు, బుడబుక్కల గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవివేకానంద కళాశాలలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం

గుంతకల్లు, ఏప్రిల్ 11 ప్రభాతవార్త




వీడ్కోలు కార్యక్రమంలో మాట్లాడుతున్న కళాశాల కరస్పాండెంట్ ఓంకారప్ప

పట్టణ శివారులోని కొనకొండ్ల రోడ్డులో ఉన్న శ్రీవివేకానంద ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎంబీఏ, ఎంసీఏ కళాశాలలో శనివారం వీడ్కోలు కార్య క్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అడ్వైజర్ డాక్టర్ మంజునాథ్ మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకెళ్లాలని సూచించారు. కరస్పాండెంట్ ఓంకారప్ప మాట్లాడుతూ విద్యా ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం బరువెక్కిన హృదయాలతో జూనియర్లు సీనియర్లకు వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో శ్రీవాణి విద్యానికేతన్ కరస్పాండెంట్ మల్లికార్జునరెడ్డి, కళాశాల ట్రెజరర్ గురురాజ్, అధ్యాపకులు సాగర్, వరప్రసాద్, మౌళి, నిర్మల, తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ నిరోధానికి ఉపయుక్తం హెచ్‌పివి వ్యాక్సిన్

గుత్తి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త



హెచ్‌పివి వ్యాక్సిన్లు వేస్తున్న దృశ్యం

నేటి సమాజంలో విస్తృతంగా విస్తరిస్తున్న సర్వైకల్ క్యాన్సర్ నిరోధానికి 14 సంవత్సరాల లోపు బాలికలు తప్పనిసరిగా హెచ్‌పివి వ్యాక్సిన్లు వేయించుకోవాలని ప్రభుత్వ వైద్యశాల మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎల్లప్ప, మున్సిపల్ కమిషనర్ జబ్బార్‌మియాలు సూచించారు. స్థానిక మాతృశ్రీ వైద్యశాలలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో 9 నుండి 14 సంవత్సరాలలోపు బాలికలకు ఉచితంగా వ్యాక్సిన్ వేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మీప్రసన్న, లయన్స్‌క్లబ్ ప్రతినిధులు విరుపాక్షిరెడ్డి, ఇల్లూరి గోపాలకృష్ణ, ఆర్‌వి రావు, ఖాజాహుస్సేన్, సిబ్బంది పాల్గొన్నారు.

## గుత్తి ఏపిపికి ప్రశంసాపత్రం

గుత్తి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

గుత్తి పట్టణంలోని జెఎఫ్‌సిఎం కోర్టులో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా విధులు నిర్వహిస్తున్న సురేఖకు ఉత్తమ ప్రశంసాపత్రం లభించింది. ఈ మేరకు ఆమెను రాష్ట్ర హోంశాఖామంత్రి వంగలపూడి అనిత అభినందిస్తూ ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఆమెకు అవార్డు రావడం పట్ల స్థానిక ఎక్సైజ్ శాఖ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ఎక్సైజ్ సిఐ ఉమాదేవి, ఎస్ఐలు మీర్జా అస్లాంబేగ్, గోపాల్ తదితరులు ఆమెను ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయవ్యవస్థలో ఉన్నత ప్రమాణాలు ప్రతిబింభించే విధంగా ఆమెకు ఈ రీతిన గుర్తింపు రావడం హర్షనీయమని వారు పేర్కొన్నారు.

## ఘనంగా ఏఐకేఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

గుంతకల్లు, ఏప్రిల్ 11 ప్రభాతవార్త



హంపిరెడ్డి భవన్ వద్ద వేడుకలు నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు

అఖిలభారత కిసాన్ సభ (ఏఐకేఎస్) ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి వీరుపాక్షి, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.శ్రీనివాసులు స్థానిక హంపిరెడ్డి భవన్ వద్ద జెండా ఆవిష్కరించి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ 1936 ఏప్రిల్ 11న అఖిలభారత కిసాన్ సభ ఆవిర్భవించిందన్నారు. గత 90 ఏళ్లుగా రైతుల పక్షాన అనేక ఉద్యమాలు చేసి విజయం సాధించిందన్నారు. ప్రధానంగా కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నల్ల చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో కీలకపాత్ర పోషించిందని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా రైతు రక్షణకై పాదయాత్ర వంటి చారిత్రాత్మక ఉద్యమాలకు నాయకత్వం వహించిందని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు మారుతిప్రసాద్, షాషావలి, నాగరాజు, కదిరిరెడ్డి, అంజిరెడ్డి, నబిరసూల్, తదితరులు పాల్గొన్నారు.

## బూదగవి మారెమ్మ కాలనీలో నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

-మంత్రి పయ్యావుల కేశవ్ చొరవతో దీర్ఘ కాలిక సమస్యకు పరిష్కారం

ఉరవకొండ, ఏప్రిల్ 11 ప్రభాతవార్త



బూదగవి గ్రామంలోని మారెమ్మ కాలనీలో నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేస్తున్న దృశ్యం

మండల పరిధిలోని బూదగవి గ్రామంలోని మారెమ్మ కాలనీలో శనివారం నూతన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటైంది. రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశాలతో విద్యుత్‌శాఖ అధికారులు నూతన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ చత్రగుడి చిరంజీవి మాట్లాడుతూ కాలనీలో చాలా కాలంగా విద్యుత్ సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతూ వస్తున్నారన్నారు. ఈ విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన వెంటనే స్పందించి విద్యుత్‌శాఖ అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారన్నారు. దీర్ఘ కాలిక సమస్య పరిష్కారం కావడంపట్ల కాలనీ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ మంత్రి పయ్యావుల కేశవ్, టీడీపీ నేత పయ్యావుల శ్రీనివాసులు, అధికారులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

## ఘనంగా రైతు సంఘం 91వ ఆవిర్భావ దినోత్సవం

-సీఐటీయు కార్యాలయం, మోపిడి గ్రామంలో జండా ఆవిష్కరణలు

ఉరవకొండ, ఏప్రిల్ 11 ప్రభాతవార్త



రైతు సంఘం జండాను ఎగురవేస్తున్న దృశ్యం



మోపిడి గ్రామంలో జండాను ఎగురవేస్తున్న దృశ్యం

ఉరవకొండ పట్టణంలోని సీఐటీయు కార్యాలయంవద్ద, మండల పరిధిలోని మోపిడి గ్రామంలో శనివారం రైతు సంఘం 91వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిగింది. నాయకులు రైతు సంఘం జండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎన్.మధుసూదన్, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎ.రంగారెడ్డి మాట్లాడుతూ రైతు సంఘం రైతాంగ సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటాలు కొనసాగిస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నల్లచట్టాలను వ్యతిరేకిస్తూ పెద్దఎత్తున ఉద్యమాన్ని నిర్వహిస్తూ రైతుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపుతోందన్నారు. రైతు సంఘం పోరాటాల ఫలితంగా వ్యవసాయ రంగంలో అనేక సంస్కరణలు జరిగాయన్నారు. భవిష్యత్తులోనూ రైతుల పక్షాణ అలుపెరుగని పోరాటాలు కొనసాగించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు మురళి, వీరాంజినేయులు, రవి, రామాంజినేయులు, మల్లికార్జున, హుసేన్, రామాంజినేయులు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఉరవకొండ కొలిమి లేఅవుట్‌లో కార్డర్ అండ్ సెర్చ్

-వజ్రప్రహార్‌లో భాగంగా పోలీసుల విస్తృత తనిఖీలు

-మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ప్రజలతో ప్రతిజ్ఞ

ఉరవకొండ, ఏప్రిల్ 11 ప్రభాతవార్త



ప్రజలతో ప్రమాణం చేయిస్తున్న సీఐ బి.మహానంది

ఉరవకొండ పట్టణంలో కొలిమి లేఅవుట్ న్యూ జగనన్న కాలనీలో పోలీసులు శనివారం ఉదయం వజ్రప్రహార్‌లో భాగంగా కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. ఉరవకొండ సీఐ మహానంది వజ్రకరూరు ఎస్ఐ నాగస్వామి, సిబ్బందితో కలిసి కాలనీలోని వివిధ అనుమానాస్పద ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులకు మత్తు పదార్థాలు, వాటివల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కలిగించారు. మత్తుపదార్థాలు సేవించడంవల్ల అనారోగ్యం బారిన పడటమే కాకుండా మంచి, చెడు అన్న విచక్షణ జ్ఞానం కోల్పోయి నేరాలకు పాల్పడి జీవితాలను నాశనం చేసుకుంటారన్నారు. ప్రతిఒక్కరూ సత్ప్రవర్తనతో మెలగాలని, చిన్న, చిన్న విషయాలకు గొడవలు పడకుండా కలసి మెలిసి జీవించాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రజలతో ప్రతీజ్ఞ చేయించారు.

## మాజీ ఎమ్మెల్యే వైవిఆర్‌కు ఘన సన్మానం

గుంతకల్లు, ఏప్రిల్ 11 ప్రభాతవార్త



మాజీ ఎమ్మెల్యే వైవిఆర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

మాజీ ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డిని స్థానిక క్యాంపు కార్యాలయంలో శనివారం ఎస్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గోవిందునాయక్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. తనకు పదవి రావడానికి సహకరించి పార్టీలో గుర్తింపు ఇచ్చినందుకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసి కృతజ్ఞతలు తెలిపినట్లు ఆయన తెలిపారు. పలు తండాల నుండి నాయకులు, కార్యకర్తలు, పార్టీ నాయకులు కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా గోవిందునాయక్‌ను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ జింకల రామాంజనేయులు, పట్టణ అధ్యక్షుడు ఖలీల్, నాయకులు రమేష్‌రెడ్డి, సోమిరెడ్డి, తిక్కస్వామి, అబ్దుల్ బాసీద్, వంశీయాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీఅభయ ఆంజనేయ స్వామికి జ్యోతులు అర్పణ

రొళ్ల ఏప్రిల్ 11(ప్రభాతవార్త):

మండలంలోని రంగపురం గ్రామంలో వెలసిన శ్రీఅభయ ఆంజనేయ స్వామికి శనివారం స్థానిక సాదర కులస్తుల ఆధ్వర్యంలో జ్యోతులు ఉత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పుష్పాలంకరణ కుంకుమార్చనతో ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తి శ్రద్ధలతో మహిళలు ఉపవాస దీక్షతో బియ్యం పిండితో చేసిన సెలిమిడిని జ్యోతులుగా చేసుకొని మేళతాళలతో వాయిద్యాలు నడుమ ఊరేగింపుగా తీసుకువచ్చి దేవాలయాలకు చేరుకుని ప్రదక్షిణలు చేసి స్వామివారికి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం భక్తాదులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి

పెనుకొండ ఏప్రిల్ 11 ప్రభాతవార్త



జ్యోతిరావు పూలేకు నివాళులర్పిస్తున్న బీసీవి బృందం



ఆర్టీసీ డిపోలో పూలేకు నివాళులర్పిస్తున్న దృశ్యం

పెనుకొండ పట్టణంలోని వివిధ కార్యాలయాలలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని ఎంజెపి పాఠశాలలను, ప్రభుత్వ విద్యాలయాలలోనూ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బహుజన చైతన్య వేదిక అధ్యక్షులు హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ నందు జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శివరామకృష్ణ మాట్లాడుతూ దాదాపు రెండు సంవత్సరాల క్రితమే బహుజనులను చైతన్య పరుస్తూ, కుల వ్యవస్థను రూపుమాపేట అందుకు కృషిచేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని ఆయన ఆశయాలను మనందరం కొనసాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బహుజన చైతన్య వేదిక బృందం సభ్యులు పాల్గొన్నారు. అదేవిధంగా పట్టణం లోని ఆర్టీసీ డిపో నందు డిపో సూపరిండెంట్ సుబ్బరాయుడు ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. పూల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మహనీయుల ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని సూపరిండెంట్ సుబ్బరాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి హాకీ పోటీలకు ధర్మవరం క్రీడాకారుల ఎంపిక...!

ధర్మవరం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త



జాతీయ స్థాయి హాకీ పోటీలకు ఎంపికైన క్రీడాకారులతో హాకీ అసోషియేషన్ ప్రతినిధులు

మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని గ్వాలియర్ పట్టణంలో ఈనెల 14వ తేదీనుండి 20వ తేదీ వరకు జరిగే జాతీయస్థాయి జూనియర్ బాలికల హాకీ పోటీలకు హాకీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టుకు ధర్మవరంక్రీడాకారులను ఎంపిక చేసినట్టు హాకీ ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రసిడెంట్ బంధనాధం సూర్యప్రకాశ్ తెలి పారు. హాకీ అకాడమిలో ఉన్న ధర్మవరం హాకీక్రీడాకారులు పవిత్ర, మధురిమాబాయి, దివ్య, హర్షితలు ఎంపికయ్యారని ఆయన తెలిపారు. దీంతో శనివారం స్థానిక ప్రభుత్వబాలుర ఉన్నతపాఠశాల క్రీడామైదానంలో బంధనాదం సూర్యప్రకాశ్, హాకీ అసోషియేషన్ ప్రతినిదులు బండివేణుగోపాల్, పల్లెం వేణుగో పాల్, ఉడుములరాము, గౌరీప్రసాద్, అస్లాం, ఊకా రాఘవేంద్ర, అంజన్న, అరవిం ద్గౌడ్, జిన్నే చంద్ర, మారుతిప్రసాద్, ఇరాద్, అమునుద్దీన్, కిరణ్ హాకీకోచ్ హుస్సేన్ లు అభినందించారు.

## హరిజన మల్లేశి మృతి పట్ల సంతాపం

9 వేలుఆర్థిక సాయం అందజేసిన పాలబండ్ల శ్రీరాములు

బ్రహ్మసముద్రం ఏప్రిల్ 11 ప్రభాతవార్త



నివాళులర్పిస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం మండలం సూగేపల్లి గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త హరిజన మల్లేశి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యేఅ మిలినేని సురేంద్ర బాబు ఆదేశాల మేరకు క న్వీనర్ పాల బండ్లశ్రీరాములు వెంటనే స్పందించి మల్లేశి కుటుంబాన్ని సందర్శన్నార్థ సూగేపల్లి గ్రామాన్ని సందర్శించారు. మల్లేశి పార్థివ దేహానికిపూలమాల వేసి నివాళులర్పించి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే తరపున బాధిత కుటుంబానికి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం 9,000 నగదును తక్షణ ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ సందర్భంగా పాలబండ్ల శ్రీరాములు మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తను ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు తన కుటుంబ సభ్యుడిలా భావిస్తారని, మల్లేశి కుటుంబానికి పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కష్టకాలంలో తమను ఆదుకున్న ఎమ్మెల్యేకు సాయం అందించిన నాయకులకు మృతుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యాడ్ డైరెక్టర్ విరుపాక్షి, మల్లికార్జునస్వామి, సీనియర్ నాయకులు ఎర్రి స్వామి.మల్లికార్జున , డీలర్ సీనప్ప, సురేంద్ర, స్థానిక టీడీపీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భవిష్యత్ పోరాటానికి సన్నద్ధం కండి

ఏ పి రైతు సంఘ పిలుపు



బెళుగుప్ప, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

రైతు సమస్యలపై పోరాటాలకు అఖిల భారత కిసాన్ సభ (ఎఐకెఎస్) పుట్టినిల్లు లాంటిదని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాసులు రెడ్డి ఎఐకెఎస్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా శని వారం బెళుగుప్ప మండలం రామ్ సాగరం గ్రామంలోజెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు ఉద్యమ అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో రైతాంగ సమస్యలపై ఉద్యమాలు చేస్తామన్నారు. 1936 ఏప్రిల్ 11న ఏర్పడిన అఖిల భారత కిసాన్ సభ నాటి నేటి వరకూ అనేక ఉద్యమాలు చేసిందని గుర్తు చేశారు. ముఖ్యంగా మూడు వ్యవసాయ నల్లచట్టాలకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో కీలకపాత్ర వహించిందని వివరించారు. ఆనాటి జమిందారీ విధానానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా పెద్దఎత్తున ఉద్యమాలు నిర్వహించిందన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం, పశ్చిమబెంగాల్లో తేభాగ పోరాటం, కేరళలో పున్న ప్రవాయిలార్ పోరాటం, మహారాష్ట్రలో వర్లీ ఆదివాసీ పోరాటం, జిల్లావ్యాప్తంగా రైతు రక్షణకై పాదయాత్ర వంటి చారిత్రాత్మక ఉద్యమాలకు నాయకత్వం వహించినట్లు వివరించారు. అయితే అన్నదాతలు అప్పులఊబిలో కూరుకుపోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈపరిస్థితుల్లో మద్దతు ధర గ్యారెంటీ చట్టం, రైతు రుణ విమోచన చట్టం సాధన కోసం రైతాంగం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో రైతులు లక్ష్మి రెడ్డి ఎర్రిస్వామి రామాంజినేయులు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## చిలకం మధుసూదన్ రెడ్డి " నీ అంతు చూస్తామంటూ".. వైసీపీ నాయకుల బెదిరింపులు..!

- జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శిని భయాందోళనకు గురి చేసే విధంగా వైసీపీ శ్రేణుల పోస్టులు..
- పోలీసులకు ఫిర్యాదు చేసిన చిలకం
- వైసీపీ పైశాచిక క్రీడకు ఇది పరాకాష్ట
- ధ్వజమెత్తిన చిలకం మధుసూదన్ రెడ్డి




మీడియాతో మాట్లాడుతున్న చిలకం మధుసూదన్ రెడ్డి

ధర్మవరం రూరల్ ఏప్రిల్ 11..ప్రభాతవార్త

జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ చిలకం మధుసూదన్ రెడ్డి అంతు చూస్తామంటూ వైసీపీ సోషల్ మీడియాలో వైసీపీ శ్రేణులు చేస్తున్న వ్యాఖ్యలు ధర్మవరం నియోజకవర్గ వ్యాప్తంగా సంచలనానికి కేంద్ర



సిఐ కి ఫిర్యాదు చేస్తున్న చిలకం మధుసూదన్ రెడ్డి

బిందువుగా మారినట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వైసీపీకి చెందిన కేతిరెడ్డి అనుచరుడు దేవరపల్లి ఓబులరెడ్డి సోషల్ మీడియా వేదికగా చిలకం మధుసూదన్ రెడ్డిని ఉద్దేశించి అనుచితమైన పోస్టులు చేయడంపై సర్వత్రా తీవ్ర దుమారం లేపు తూన్నాయి. ఈ ఘటనపై తీవ్రంగా స్పందించిన చిలకం మధుసూదన్ రెడ్డి స్వయంగా పోలీస్ స్టేషన్‌కు వెళ్లి సీఐ ప్రభాకర్ గౌడ్ కి ఫిర్యాదు చేశారు. అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ.. తనపై వస్తున్న బెదిరింపుల వెనుక వైసీపీ అగ్ర నాయకత్వ ప్రోత్సాహం ఉందని ఆయన ఆరోపించారు. "వచ్చే పుట్టినరోజు నాటికి నిన్ను అంతమొందిస్తాం, రేగాటిపల్లిలో మళ్ళీ ఫ్యాక్షన్ కు ఆజ్యం పోస్తామంటూ అంటూ వస్తున్న వ్యాఖ్యలు చూస్తుంటే వైసీపీ అరాచకత్వం ఏ స్థాయిలో ఉందో అర్థమవుతోందని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "గతంలో రాజారెడ్డిని కొట్టినట్టు కొడతాం, అధికారం ఉన్నా లేకపోయినా మాదే ఆధిపత్యం" అంటూ చేస్తున్న వ్యాఖ్యలు సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉందని కీలుకం ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత సమ సమాజంలో ఇలా అశాంతిని, మానసిక ఆందోళన కలిగించే రీతిలో ఉండడం ప్రజాస్వామ్యానికి పెద్ద గొడ్డలి పెట్టు గా ఉందంటూ ఆయన తీవ్రంగా ఖండించారు . జగన్ రెడ్డి, కేతిరెడ్డిల కనుసన్నల్లోనే ఈ కుట్ర జరుగుతోందని చిలకం మధుసూదన్ రెడ్డి ఆరోపించారు. ఈవ్యవహారంపై శ్రీసత్యసాయిజిల్లా ఎస్పీకి కూడా సమాచారం అందించానని, ఈ కుట్ర వెనుక ఉన్న పాత్రధారులను, సూత్రధారులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజలు ఇప్పటికే వైసీపీకి తగిన బుద్ధి చెప్పారని, ఇలాంటి బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. భవిష్యత్తులో వైసీపీ నామరూపాలు లేకుండా పోవడం ఖాయమని ఈ సందర్భంగా హెచ్చరించారు.

## రైతులతో వడ్డీమాత్రమే కట్టించుకుని పంటరుణాలను రెన్యూవల్చేయాలి

ధర్మవరం, ఏప్రిల్ 11,ప్రభాతవార్త



జెండా ఆవిష్కరణ చేస్తున్న రైతుసంఘం జిల్లా ప్రధానకార్యదర్శి జంగాలపల్లి పెద్దన్న

రైతులతోవడ్డీ మాత్రమే కట్టించుకుని పం టరుణాలను రెన్యూవల్ చేయాలని రైతుసంఘం జిల్లా ప్రధానకార్యదర్శి జం గాలపల్లి పెద్దన్న బ్యాంకు అదికారులను డిమాండ్ చేశారు. ఏఐకేఎస్ రైతుసంఘం ఆవిర్భావం దినోత్సవాన్ని స్థానిక రైతుసంఘం కార్యాలయం వద్ద ఆ సంఘం నాయకులు శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన జెండా అవిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని, మొక్కజొన్న రైతులకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేయాలని, టమోటా, అరటి, ద్రాక్ష, మార్కెట్లో ఏర్పాటు చేయాన్నలి డిమాండ్ చేశారు. బ్యాంకులలో రైతులు తీసుకున్న పంటరుణాలకు వడ్డీమాత్రమే కట్టించుకుని రెన్యూవల్ చేయాలని, అలాకాకుండా అసలు,వడ్డీ కడితేనే రెన్యూవల్ చేస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ విదానానికి బ్యాంకర్లు మానుకోవాలన్నారు. అదే విదంగాస్కేల్ ఆఫ్ ఫైనాన్స్ గత ఏడాదికంటే ఎకరాకి రూ.50వేలు ఇవ్వాలన్నారు. రైతుకు రూ.2లక్షల దాకా రుణమాఫీ చేస్తూ రూ.1లక్ష ఇవ్వాలని రైతుసంఘం డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా కమిటి సభ్యులు మారుతి, నాయకులు వెంకటేశ్వర్లు, వెంకటస్వామి,ఎన్వైబ్బాషా, ఎల్ ఖిఆదినారాయణ పాల్గొన్నారు.

## రాష్ట్ర క్రీడా అకాడమీల పునఃస్థాపనకు ఈనెల 26 నుంచి ప్రారంభం...!

ధర్మవరం, ఏప్రిల్11,ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికారసం స్థ(శాప్) 202627 విద్యాసంవత్సరానికి విశాఖపట్నం, కాకినాడ, తిరుపతి జిల్లాలో రాష్ట్ర క్రీడా అకాడమీల పునఃస్థాపన ప్రక్రియను ఈనెల 26 నుంచి ప్రారంబిం చనున్నట్టు శాప్ ప్రజాసమాచార జిల్లా అధికారి విజయ్కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో క్రీడాకారుల అభివృద్ధికి పటిష్టమైన వ్యవస్థను ఏర్పాటుచేయడం, నాణ్యమైనశిక్షణ వసతులుకల్పించడం దిశగా ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం తలపెట్టారన్నారు. 15 సంవత్సరాల నుంచి 19సంవత్సరాల లోపు వయస్సుగల క్రీడాకారులు (01012008 నుంచి 010012011 మధ్య జన్మించి ఉం డాలన్నారు. రాష్ట్రస్థాయి పారదర్శక, ప్రతిభా ఆధారిత ఎంపిక ప్రక్రియ ద్వారా వివిధక్రీడా విభాగాలలో ప్రవేశాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఎంపికైన క్రీడాకారులకు కోచింగ్, వసతి, భోజనం, ఆధునిక శిక్షణ సదుపాయాలు అందిం చడం జరుగుతుందన్నారు. క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ సాయిలో రాణిన్చేందుకు అవసరమైన వాతావరణాన్ని కల్పించడంకోసం శాఫ్ చైర్మన్ అనిమిని రవినాయుడు కృషిచేస్తున్నారన్నారు. క్రీడాకారులు ఎంపికకు జనన ధృవీకరణ పత్రం, ఆధార్కార్డు, చదువుతున్న పాఠశాలలేదా కళాశాల నుండి సర్టిఫికెట్, క్రీడాప్రతిభా సరిఫికెట్లు(రాష్ట్ర, జాతీయస్థాయి ఉంటే), మెడికల్ ఫిట్నెస్ సర్టిఫికెట్, 10 పాస్ పోర్ట్ సైజు పోటోలు తీసుకురావాలన్నారు. అదేవిధంగా క్రీడాదుస్తువులు, కిట్ తప్పనిసరిగా తీసుకురావాలని ఆయన సూచించారు.

12-04pg10exHMNWJQE.qxd:12-04pg10exHMNWJQE.qxd 12/04/26 11:43 PM Page 1



ఆట

# హైస్కోరింగ్ థ్రిల్లర్‌లో పంజాబ్ కింగ్

## భారీ స్కోరును ఊదేశారు ▫ ప్రియాన్ష్ ఆర్య, ప్రభ్‌సిమ్రాన్, శ్రేయాస్ అర్ధసెంచరీలు



*భారీస్కోరు చేసినా సరిపోలేదు. పరుగుల పోటీలో సన్‌రైజర్స్ హైదరాబాద్ వెనకబడింది. రన్స్ తుఫానులో పంజాబ్‌దే పైచేయి అయింది. 220 పరుగుల స్కోరును కూడా ఉఫ్‌మని ఊదేసింది. యంగ్ డైన మైట్స్ ప్రియాన్ష్ ఆర్య, ప్రభ్‌సిమ్రాన్ సింగ్ సుడిగాలి ఆరంభానికి శ్రేయాస్ అయ్యర్ కెప్టెన్ ఇన్నింగ్స్ తోడవడంతో మరో ఏడు బంతులుండగానే అద్భుత విజయం అందుకుంది. తన అజేయ జైత్ర యాత్రను పంజాబ్ కింగ్స్ కొనసాగిస్తూ మూడో విక్టరీ ఖాతాలో వేసుకుంది. భారీ స్కోరు చేసినా సన్ రైజర్స్ హైదరాబాద్‌కు ఓటమి తప్పలేదు. మూడో పరాజయాన్ని మూటగట్టుకుంది.*

**న్యూచండీఘర్:** ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు మూడో ఓటమి ఎదురైంది. బ్యాటర్లు మెరిసినా.. బౌలర్ల వైఫల్యం హైదరాబాద్ కొంపముంచింది. ఆరెంజ్ ఆర్మీ నిర్దేశించిన 220 పరుగుల ఛేదనలో పంజాబ్ కింగ్స్ ఓపెనర్లు ప్రియాన్ష్ ఆర్య(20 బంతుల్లో 57), ప్రభ్‌సిమ్రాన్ సింగ్(25 బంతుల్లో 51) ఆకాశమే హద్దుగా చెలరేగారు. పోటా పోటీగా బౌండరీలు, సిక్స్‌లు బాది లక్ష్యాన్ని కరిగించారు. తొలి వికెట్‌కు 6.2 ఓవర్లలోనే 99 రన్స్ జోడించారు. ఎట్టకేలకు ఈ ప్రమాదకరమైన ద్వయాన్ని శివాంగ్ కుమార్ విడదీశాడు. 16 బంతుల్లోనే అర్ధ శతకం బాదేసిన ప్రియాన్ష్‌ను వెనక్కి పంపాడు. మరో ఎండ్‌లో మిడాఫ్‌లో సిక్సర్‌తో [illegible] శివాంగ్ అవుట్ చేశాడు. డేంజరస్ కాన్నొలి(11)ని సైతం ఔట్ చేసిన శివాంగ్.. హైదరాబాద్‌కు ఆశలు రేపాడు. వరుసగా మూడు ఓవర్లలో శివాంగ్ మూడు వికెట్లు తీశాడు.

కష్టాల్లో పడ్డ పంజాబ్ కింగ్స్‌ను శ్రేయాస్ అయ్యర్(33 బంతుల్లో 69 నాటౌట్) కెప్టెన్ ఇన్నింగ్స్‌తో ఆదుకున్నాడు. హర్షల్ పటేల్ ఓవర్లో 6, 4, 6తో దుమ్మురేపిన శ్రేయాస్.. ఇషాన్ మలింగ ఓవర్లో 4, 6తో సన్‌రైజర్స్ ఆశలపై నీళ్లు చల్లాడు. అర్ధసెంచరీ పూర్తి చేయడమే గాక 5 ఫోర్లు, 5 సిక్స్‌లతో చివరి వరకు అజేయంగా నిలిచాడు. నేహల్ వధేరా(14)తో కలిసి నాలుగో వికెట్‌కు వేగంగా 69 రన్స్ జోడించి గెలుపుకు బాటలు వేశాడు. శశాంక్ సింగ్(16)తో కలిసి మరో 7 బంతులుండగానే విజయం పూర్తిచేశాడు. అభిషేక్ బంతిని బౌండరీకి తరలించి శ్రేయాస్ విన్నింగ్ షాట్ ఆడాడు. దీంతో పంజాబ్ కింగ్స్ ఆరు వికెట్ల తేడాతో మూడో విజయం అందుకుంది. సన్‌రైజర్స్ బౌలర్లలో శివాంగ్ కుమార్ మూడు వికెట్లు, హర్షల్ దూబే ఓ వికెట్ పడగొట్టారు.



అంతకుముందు మొదట బ్యాటింగ్‌కు దిగిన సన్‌రైజర్స్‌కు ఓపెనర్లు అభిషేక్(28 బంతుల్లో 74), ట్రావిస్ హెడ్(23 బంతుల్లో 38) ఫ్లయింగ్ స్టార్ట్ ఇచ్చారు. ఇద్దరూ విధ్వంసక బ్యాటింగ్‌తో విరుచుకుపడి 8 ఓవర్లలోనూ 120 పరుగులు అందించారు. వీరి మెరుపులతో సన్‌రైజర్స్ స్కోరు 250 అలవోకగా కొట్టేలా కనిపించింది. ఈ దశలో శశాంక్‌సింగ్ రెండు బంతుల తేడాతో అభిషేక్, హెడ్‌లను అవుట్ చేశారు. ఆ తర్వాత మిడిలార్డర్ ఒక్కసారిగా తడబడింది. ఇషాన్ కిషన్(27), అంకిత్ వర్మ(18), సలిల్ అరోరా(9) ధాటిగా ఆడడంలో విఫలమయ్యారు. హెన్రిచ్ క్లాసెన్(39) రాణించినా వేగంగా స్కోరు సాధించలేకపోయాడు. దీంతో హైదరాబాద్‌ను నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 219కే పరిమితమైంది. పంజాబ్ కింగ్స్ బౌలర్లలో శశాంక్ సింగ్, అర్షదీప్ సింగ్ చెరో రెండేసి వికెట్లు పడగొట్టారు.

### అభిషేక్ పాంచ్ పటాకా

సన్‌రైజర్స్ హైదరాబాద్ ఓపెనర్ అభిషేక్ శర్మ... పంజాబ్ కింగ్స్ బౌలర్లపై చెలరేగాడు. 18 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. ఐపీఎల్ చరిత్రలో 20 లోపు బంతుల్లో 5 హాఫ్ సెంచరీలు పూర్తి చేసిన తొలి బ్యాటర్‌గా అభిషేక్ శర్మ రికార్డు నెలకొల్పాడు.

అర్షదీప్ తొలి బంతికి కవర్స్ మీదుగా బౌండరీతో పరుగుల ఖాతా ఆరంభించిన అభిషేక్.. రెండో ఓవర్ వేసిన బార్ట్‌లెట్ బౌలింగ్‌లో రెండు ఫోర్లతో అలరించాడు. ఇక అర్షదీప్ మూడో ఓవర్‌లో నైతే చెలరేగి ఆడాడు. రెండు ఫోర్లు, రెండు సిక్స్‌లతో 24 రన్స్ సాధించాడు. అలాగే వైశాఖ్ స్పిన్ బంతుల్లోనైతే స్టాండ్స్‌లోకి పంపాడు. ఏకంగా నాలుగు సిక్స్‌లు బాది 24 రన్స్ పిండుకున్నాడు. ఇక బార్ట్‌లెట్ ఓవర్‌లో ఓ సిక్స్, చాహల్ ఓవర్‌లో ఓ సిక్స్‌తో అలరించిన అభిషేక్ 28 బంతుల్లో 74 రన్స్ చేశాడు. అందులో 5 ఫోర్లు, 8 సిక్స్‌లు ఉన్నాయి.

ఈ క్రమంలో 18 బంతుల్లోనే అర్ధసెంచరీ చేసిన అభిషేక్‌కు ఇది అయిదో ఫాస్టెస్ట్ ఫిఫ్టీ. అభిషేక్ శర్మ గతంలో 16 బంతుల్లో ఓసారి.. 18 బంతుల్లో రెండు సార్లు, 19 బంతుల్లో మరో రెండు సార్లు హాఫ్ సెంచరీలు బాదాడు. అభిషేక్ తర్వాతి స్థానంలో నికోలస్ పూరన్ 4 సార్లు ఈ ఫీట్ సాధించాడు. వైభవ్ సూర్యవంశీ అయితే ఈ సీజన్లో రెండుసార్లు కూడా 15 బంతుల్లోనే హాఫ్ సెంచరీలు నమోదుచేశాడు. ఐపీఎల్‌లోనే వేగవంతమైన అర్ధశతకం రాజస్థాన్ ఓపెనర్ యశస్వీ పేరు మీద ఉంది. 2023లో అతడు కోల్‌కతాపై కేవలం 13 బంతుల్లోనే 50 పరుగులు పూర్తి చేశాడు.

## సెంచరీతో మెరిసిన సంజూ

### చెన్నై గెలుపు బోణీ



**చెన్నై:** ఐపీఎల్2026లో తొలి సెంచరీ నమోదైంది. చెపాక్ వేదికగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సంజూ శాంసన్ అద్భుతమైన సెంచరీతో మెరిశాడు. తొలి మూడు మ్యాచ్‌లలో సింగిల్ డిజిట్ స్కోర్లకే పరిమితమైన సంజూ.. ఢిల్లీ క్యాపిటల్స్‌పై మాత్రం ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. ఢిల్లీ బౌలర్లను తన ట్రేడ్ మార్క్ షాట్లతో సంజూ ఉతికారేశాడు. కేవలం 52బంతుల్లోనే 15ఫోర్లు, 4 సిక్స్‌లతో 115 పరుగులతో అజేయంగా నిలిచాడు. సంజూ నాలుగో ఐపీఎల్ సెంచరీ మార్కును అందుకున్నాడు. తొలి వికెట్‌కు కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్(15)తో 62 రన్స్, రెండో వికెట్‌కు ఆయుష్ మాత్రే(36 బంతుల్లో 59)తో 113 రన్స్ జోడించాడు. చివర్లో శివమ్ దూబే 10 బంతుల్లో 20 రన్స్ సాధించాడు. దీంతో సీఎస్‌కే 20 ఓవర్లలో 2 వికెట్లకు 212 పరుగుల భారీ స్కోరు చేసింది.

213 రన్స్ టార్గెట్‌తో బరిలోకి దిగిన ఢిల్లీ క్యాపిటల్స్‌కు రాహుల్(18)తో కలిసి నిస్సాంక(41) 61 పరుగుల శుభారంభం అందించాడు. ఆ తర్వాత వేగంగా వికెట్లు కోల్పోయింది. సమీర్ రిజ్వీ(6), అక్షర్(1), డేవిడ్ మిల్లర్(17) నబీ(4) విఫలమయ్యారు. స్లాగ్ ఓవర్లలో ట్రిస్టన్ స్టబ్ ఒంటరిపోరాటం చేశాడు. అర్ధసెంచరీతో రాణించాడు. చెన్నై సూపర్‌కింగ్స్ ఎట్టకేలకు గెలుపు బోణీ చేసింది.

## ఐపీఎల్‌లో నేటి మ్యాచ్‌లు

| | |
|---|---|
| లక్నో సూపర్ జెయింట్స్ V/S గుజరాత్ టైటాన్స్ | మధ్యాహ్నం 3.30 గం.లకు |
| ముంబై ఇండియన్స్ V/S ఆర్సీ బెంగళూర్ | రాత్రి 7.30 గం.లకు |

ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో నేడు రెండు మ్యాచ్‌లు జరగనున్నాయి. తొలి మ్యాచ్ మధ్యాహ్నం 3.30 గంటలకు లక్నో వేదికగా లక్నో సూపర్ జెయింట్స్, గుజరాత్ టైటాన్స్ తలపడతాయి. ముకుల్ చౌదరీ మ్యాచ్ ఫినిషింగ్‌తో గెలుపు జోష్‌లో ఉన్న లక్నో సూపర్ జెయింట్స్ ... సొంతగడ్డపైనా అదే జోరు కొనసాగించాలని చూస్తోంది. మరోవైపు ఒకే మ్యాచ్ నెగ్గిన గుజరాత్ టైటాన్స్ గెలుపుపై ఫోకస్ పెట్టింది.

రెండో మ్యాచ్ వాంఖడే స్టేడియం వేదికగా రాత్రి 7.30 గంటలకు ముంబై ఇండియన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్లు తలపడతాయి. ఇరుజట్ల లోనూ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి లాంటి స్టార్‌ఆటగాళ్లు ఉండడంతో మ్యాచ్ ఉత్కంఠ రేపుతోంది. రెండు జట్లు కూడా తమ చివరి మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ చేతిలో ఓడాయి.

## ఫైనల్లోకి దూసుకెళ్లిన ఆయుష్



**నింగ్బో:** అన్‌సీడెడ్‌గా బరిలోకి దిగిన భారత యువ సంచలనం ఆయుష్ శెట్టి ఫైనల్లోకి దూసుకెళ్లి సంచలనం సృష్టించాడు. చైనాలోని నింగ్బో వేదికగా జరుగుతోన్న ఆసియా బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ సెమీఫైనల్లో నంబర్‌వన్ ప్లేయర్ కున్లావుత్ వితిద్సర్న్(థాయ్‌లాండ్)కు షాకిచ్చాడు. తొలి సెట్‌ను 10-21తో చేజార్చుకున్న ఆయుష్.. ఎక్కడా నిరుత్సాహ పడకుండా విజయం సాధించేవరకూ పోరాడాడు. హోరాహోరీగా సాగిన తరువాతి రెండు సెట్లను 21-19, 21-17 తేడాతో ఆయుష్ గెలిచాడు. గంటా 15 నిమిషాల పాటు సెమీస్‌జరిగింది. ఈ క్రమంలో ఆయుష్ ఓ అరుదైన ఘనతను సాధించాడు. ఆసియా ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు చేరిన రెండో భారత షట్లర్‌గా నిలిచాడు. 1965లో దినేశ్ ఖన్నా మొదటిసారి భారత్ తరఫున ఫైనల్‌కు చేరారు. ప్రి క్వార్టర్‌లో, క్వార్టర్ ఫైనల్లో, సెమీఫైనల్లో మేటి ఆటగాళ్లను ఓడించారు. ఫైనల్లో చైనాకు చెందిన రెండో సీడ్ షియాక్‌తో తలపడతాడు. ఒకవేళ ఫైనల్‌లోనూ ఆయుష్ శెట్టి గెలిచి టైటిల్ సాధిస్తే మాత్రం రికార్డు సృష్టిస్తాడు. ఈ ఘతన సాధించిన తొలి భారత షట్లర్‌గా నిలుస్తాడు.

## ఐదుశాతం పెరిగిన అసెట్ కంపెనీల షేర్లు




**న్యూఢిల్లీ, ఏప్రిల్ 11:** అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీల షేర్లు ఈ వారాంతంలో ఐదుశాతానికి పైగా పెరిగాయి. కెనరా రెబోకో అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ షేర్లు ఎక్కువ లాభపడ్డాయి. 265 రూపాయలవద్ద ట్రేడ్ అయి 4.2శాతం ఎగబాకాయి. హెచ్‌డిఎఫ్‌సి ఎఎంసి షేర్లు కూడా 4 శాతంపెరిగి రూ.2611కి చేరాయి. అలాగే నిప్పన్ లైఫ్ ఇండియా అసెట్ మేనేజ్‌మెంట్ కపెనీ షేర్లు 3.9శాతంపెరిగి రూ.945కి చేరాయి. ఆదిత్య బిర్లా సన్‌లైఫ్ ఎఎంసి 3.6 శాతం పెరిగి 1003కి చేరింది. యుటిఐ అసెట్‌మేనేజ్‌మెంట్‌కంపెనీ ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ అసెట్‌మేనేజ్‌మెంట్‌పెనీ షేర్లు కూడా నిలకడగా కొనసాగాయి. రూ.314వద్ద సానుకూలధోరణిలోనే ట్రేడ్ అయ్యాయి. మ్యూచువల్‌ఫండ్స్ అసోసియేషన్ ఆంఫీ డేటా ప్రకారం ఈక్విటీ మ్యూచువల్‌ఫండ్స్‌లోకి పెట్టుబడులు 56శాతంపెరిగి 40,450 కోట్లు ఒక్కనెలలోనే వచ్చినట్లు తేలింది.

ఫిబ్రవరిలో అయితే 25,977 కోట్లువచ్చాయి. వార్షిక పద్ధతిలో అయితే పెట్టుబడులు 61శాతం పెరిగాయి. ఫ్లెక్సీక్యాప్, మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ ఫండ్స్‌లోనే ఎక్కువ పెట్టుబడులు వచ్చాయి. విదేశీ పెట్టుబడుల విత్‌డ్రాలు ఉన్నప్పటికీ ఆంఫీ గణాంకాలు చూస్తే ఈక్విటీల్లో ఇన్వెస్టర్లకు నమ్మకం పెరిగిందని గ్లోబలకేపిటల్‌ప్రతినిధి గౌరవ్ శర్మ అన్నారు. పెట్టుబడుల విత్‌డ్రాల్లో ఎఫ్‌ఐఐలు ఆసక్తిచూపించినపుడు దేశీయ సంస్థాగత ఇన్వెస్టర్లు అండగా నిలిచారని అన్నారు. హెచ్‌డిఎఫ్‌సి ఎఎంసి అయితే స్వల్ప వ్యవధిలోనే 15శాతం పెరిగింది. నిప్పన్‌లైఫ్ ఎఎంసి కూడా పటిష్టంగా ఉందని ఆయన పేర్కొన్నారు. సిప్ పెట్టుబడులు కూడా 32,087కోట్లకుపెరిగాయి. డివిడెండ్ రాబడులు, ఇఎల్‌ఎస్‌ఎస్ ఫండ్స్ కొంతమేర విత్‌డ్రాలు న్నప్పటికీ గోల్డ్ ఈటిఎఫ్‌లకు 2266 కోట్లు పెట్టుబడులు వచ్చాయి. ఆర్థికసంవత్సరం చివరికి ఆంఫీ నిర్వహణ ఆస్తులు మొత్తం 73.73 లక్షల కోట్లుగా ఉన్నాయని, ఫిబ్రవరిలో ఉన్న 82.03 లక్షలకోట్లకంటే తగ్గినట్లు ఆయన తెలిపారు.

## 19 నెలల్లో 725 రెట్లు పెరిగిన షేర్లు

### అవకతవకలపై సెబీ దర్యాప్తు ▫39 మంది వ్యక్తులు, సంస్థలపై వేటు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 11:** ఆర్ఆర్‌పీ సెమికండక్టర్ లిమిటెడ్ సంస్థల ట్రేడింగ్‌లో జరిగిన అవకతవకలకు సంబంధించి దర్యాప్తునిర్వహించిన సెబీ 39 మంది వ్యక్తులు, సంస్థలను ఈక్విటీ మార్కెట్లలో ట్రేడింగ్ చేయకుండా నిలిపివేసింది. అంతేకాకుండా అనుచిత లబ్ధిని పొందారన్న ఆరోపణలు రుజువు కావడంతో రూ.2 కోట్లు జరిమానా కూడా విధించింది కంపెనీ షేరు ధరలు ఒక్కసారిగా అనూహ్యరీతిలో పెరగడమే ఈ అనుమానాలు, విచారణలకు తావిచ్చింది.

2024 ఏప్రిల్‌లో రూ.15 ఉన్న షేరు ధరలు 2025 అక్టోబరునాటికి రూ.10,887.10కి ఎలా పెరిగాయన్న అంశంపై విచారణచేసింది. అంటే 725 రెట్లు కేవలం 19 నెలల్లోనే పెరగడంపై సెబీ దృష్టిసారించింది. ఈకాలంలోనే కంపెనీ తన తొలి గుర్తింపు జిడిట్రేడింగ్ అండ్ ఏజెన్సీస్‌నుంచి సెమికండక్టర్ ఫోకస్ సంస్థగా నిలిచింది. ప్రాధాన్యతా కేటాయింపుల కింద 1.35 కోట్ల షేర్లను రూ.12 చొప్పున కేటాయించింది. ఆ తర్వాత




ప్రమోటర్ వాటా 1.28శాతానికి పడిపోయింది పబ్లిక్ షేర్ హోల్డింగ్ ఒక్కసారిగా 98.72 శాతానికిపెరిగింది. ఈ దర్యాప్తులో చోదంకర్‌కు ఎక్కువ షేర్లు కేటాయించారని తేలింది. సుమారు 1.01 కోట్ల వాటాలు కేటాయించారు. కంపెనీ విస్తరించిన మూలధనంలో ఈ మొత్తం కేటాయింపు విలువ 74.5శాతంగా ఉంటుంది. అన్ని సమగ్ర రికార్డులు, ఆర్థిక లావాదేవీలను పరిశీలించిన తర్వాత సెబీ ఈ ఆదేశాలు జారీ చేసింది. చోదంకర్, ఇతర అనేకమంది కేటాయింపుదార్ల రికార్డులను కూడా పరిశీలించింది.

లాస్ట్‌ట్రేడెడ్ ప్రైస్ పై వీరి ప్రభావం వందల రెట్లు పెరిగిందని, అందువల్లనే ప్రాథమికంగా ట్రేడ్‌లో ఉద్దేశ్యపూర్వకంగాషేరుధరలు పెంచినట్లు గుర్తించింది. డిపాజిటర్లు ఈ కంపెనీలో ఉన్న తమ వాటాలను వెంటనే స్తంభింపచేసుకోవాలని వెల్లడించింది. మల్టిప్లయర్ షేర్ అండ్ స్టాక్ అడ్వయిజర్స్ సంస్థకు రూ.59.47 లక్షలు, పేస్ స్టాక్‌బ్రోకింగ్ సర్వీసెస్ సంస్థపై 1.26కోట్లు, నియో అపెక్స్ వెంచర్ ఎల్ఎల్‌పి సంస్థపై 14.66 లక్షలుచొప్పున సెబీ ఇంపౌండింగ్ ఉత్తర్వులు జారీచేసింది.





## బ్లాక్‌రాక్ 200కోట్ల డాలర్ల ఐపిఒ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 11:** బ్లాక్‌స్టోన్ ఇంక్ ఐపిఒకోసం ఎస్ఇసికి చేసిన దరఖాస్తులు ఆమోదం పొందాయి. ఎఐకి పెరుగుతున్న బూమ్‌లో కొత్త డేటా సెంటర్ల కొనుగోళ్లకుగాను ఈనిధులు వినియోగించాలని కంపెనీ నిర్ణయించింది. బ్లాక్‌స్టోన్ ఇన్‌ఫ్రా ట్రస్టు ఇంక్ పేరిట ఏర్పాటయిన కొత్తసంస్థతో కొత్తగా నిర్మించిన డేటా సెంటర్లను కొనుగోలుచేస్తుంది. రెండుసంస్థలను ఒకటి 250 మిలియన్ డాలర్లు, మరోటి 1.5 బిలియన్ డాలర్లుగా విలువల మదింపు జరిగింది. ఈ సంస్థలనుంచి సాలీనా 5.75శాతంనుంచి ఏడు శాతం వరకూ రిటర్నులు రావచ్చని అంచనా. ఇక అద్దెలరూపంలో కూడా మరో రెండునుంచి మూడుశాతం సాలీనా పెరుగుతుందని దరఖాస్తులో వెల్లడించింది. ఈ ఐపిఒ ద్వారా 200 కోట్ల డాలర్లను సమీకరించాలని బ్లాక్‌స్టోన్ నిర్ణయించింది. ఇప్పటికే సావరిన్ వెల్త్‌ఫండ్స్‌ను కూడా సంప్రదించింది. భారీ స్థాయి ఇన్వెస్టర్లనుంచి మరింతగా నిధులు రాబట్టుకోవాలని చూస్తోంది. 1.3 లక్షలకోట్ల డాలర్ల విలువైన ప్రత్యామ్నాయ అసెట్ మేనేజ్‌మంట్ సంస్థ ప్రపంచంలోనే అతిపెద్ద ఎఐ ఇన్‌ఫ్రా ఉన్న సంస్థగా మారాలని చూస్తోంది. ఇప్పటికే డేటా సెంటర్లపై వందలకోట్ల డాలర్ల పెట్టుబడులుపెట్టింది. ఎఐ ఇన్‌ఫ్రాకు భూమి, ఇంధనం, మూలధనం రూపేణా ఎక్కువ వనులు అవసరం అవుతాయి. అయితే ఈ బ్లాక్‌స్టోన్ ఇన్‌ఫ్రా ట్రస్ట్ నిర్మాణక్రమం మొత్తం రియల్‌ఎస్టేట్ ఇన్వెస్ట్‌మెంట్‌ట్రస్ట్‌ను పోలి ఉంది.

## టాటాసన్స్ లిస్టింగ్ చేయాల్సిందే!

**ముంబయి, ఏప్రిల్ 11:** టాటాగ్రూప్‌ప్రధాన సంస్థ టాటాసన్స్‌ను స్టాక్ ఎక్స్ఛేంజిల్లో మోదుచేయాలన్న అంశంపై షాపూర్జీ పల్లోంజీ గ్రూపు పట్టుపడుతోంది. నిబంధనల సమ్మతికోసం కాదని, ప్రజాప్రయోజనాలకు ఉపయోగపడుతుందని ఎస్పీ గ్రూప్ ఛైర్మన్ షాపూర్జీ పల్లోంజీ మిస్త్రీ తెలిపారు. టాటాసన్స్‌ను నమోదుకు తెచ్చే అంశంలో కేంద్రం, ఆర్బీఐ సరైన నిర్ణయంతో ఉంటాయన్న నమ్మకం తనకు ఉందన్నారు. టాటాసన్స్ లిస్టింగ్ వల్ల టాటాట్రస్ట్స్ ప్రయోజనాలు దెబ్బతింటాయని కానీ లబ్ధిదారులకు సేలందించే సామర్థ్యం తగ్గుతుందని స్పష్టమైన ఆధారాలేవీ సంబంధిత ప్రతినిధులు ఇవ్వలేకపోయారన్నారు. టాటాట్రస్ట్ చెందిన ఇద్దరుట్రస్టీలు వేణుశ్రీనివాసన్, విజయ్‌సింగ్‌లు టాటాసన్స్ లిస్టింగ్‌కు సానుకూలంగా ఉన్న క్రమంలో మిస్త్రీ వ్యాఖ్యలుచేయడం గమనార్హం. టాటా ట్రస్ట్స్ ఛైర్మన్ నోయల్ మాత్రం లిస్టింగ్‌కు విముఖంగా ఉన్నారు. అతిపెద్ద ఎన్‌బిఎఫ్‌సి అయిన టాటాసన్స్‌ను స్టాక్ ఎక్స్ఛేంజిల్లో నమోదుచేయడం వల్లకార్పొరేట్ పాలనను పటిష్టంచేయడంతోపాటు పారదర్శకత జవాబుదారీ తనం పెంచినట్లవుతుందని మిస్త్రీ వాదన. లక్షలమంది రిటైల్ ఇన్వెస్టర్లకు మంచి విలువలు అందించినట్లవుతుంది. టాటాట్రస్ట్స్ బలమైన డివిడెండ్ ను ఇవ్వవచ్చని అన్నారు. ట్రస్టీల మధ్య గత ఏడాది అక్టోబరులో విభేదాలు పొడసూపాయి. టాటాసన్స్‌లో 66శాతం వాటా టాటాట్రస్ట్స్‌కు ఉండగా 18.37శాతం వాటా షాపూర్జీ పల్లోంజీ కుటుంబానిది. గతంలో కూడా టాటాసన్స్ లిస్టింగ్‌కు మిస్త్రీ పిలుపునిచ్చారు. టాటాసన్స్‌లోని తన వాటా విలువద్వారా నిధులు సమీకరించి రుణాలు తీర్చుకోవాలని షాపూర్జీ పల్లోంజీ గ్రూప్ భావిస్తోంది.





## డీజిల్, ఏటిఎఫ్‌లపై సుంకాల పెంపు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 11:** ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు సరఫరా చేస్తున్న డీజిల్, ఏవియేషన్ ఇంధనం ఎటిఎఫ్‌లపై ఎగుమతి సుంకాలను పెంచుతూ కేంద్రం నిర్ణయించింది. ఆర్థికశాఖ నోటిఫికేషన్ ప్రకారం ఎగుమతి సుంకాలు డీజిల్‌పై రూ.55.5 లీటరుకు పెరిగింది. ప్రస్తుతం లీటరుకు 21.5 మాత్రమే వసూలవుతోంది. ఇక ఏటిఎఫ్‌పై సుంకాలు 29.5 నుంచి లీటరుకు 42 రూపాయలకు పెంచుతున్నట్లు కేంద్రం ప్రకటించింది. పెట్రోలుపై ఎలాంటిసుంకాలను పెంచడంలేదని ప్రకటించింది. ఈ మార్పులు తక్షణమే అమలుకు వస్తా యని చెపుతున్నారు. కేంద్ర ఎక్సైజ్‌చట్టం 1944 పరిధిలో ఈసవరణలు చేసినట్లు ఆర్థికశాఖ చెప్పింది. అలాగే ఆర్థిక చట్టాల్లోని సరైన సెక్షన్లను అనుసరించి సుంకాలను ఎంచామని ఆర్థికశాఖ వెల్లడించింది. పశ్చిమాసియా ఉద్రిక్తతలతో గ్లోబల్ చమురుమార్కెట్లలో అనిశ్చితి నెలకొంది. బ్రెంట్ ముడిచమురు బ్యారెల్‌కు 100 డాలర్లకు పెరిగింది. దీనితో సరఫరా సమస్యలుపెరిగిపోయాయి. అమెరికా, ఇజ్రాయెల్ ఇరాన్‌లతో ఉన్న వివాదం మొత్తం హార్ముజ్ జలసంధినిమూసివేసేంతవరకూ వెళ్లింది. దీనితో చమురురవాణా మొత్తం నిలిచిన సంగతి తెలిసిందే. అంతర్జాతీయంగా కూడా ధరలు పెరుగుతున్నప్పటికీ దేశంలో ఇంధన కొరత లేకుండా ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయెల్, డీజిల్ సమృద్ధిగా సరఫరా అవుతుందని, వ్యయభారం పెరగడంతో సుంకాలు పెంచక తప్పలేదని చెపుతోంది.

## చిన్న బ్యాంకుల్లోనే వడ్డీరేట్లు ఎక్కువ

**ముంబయి, ఏప్రిల్ 11:** స్మాల్‌ఫైనాన్స్ బ్యాంకులు డిపాజిటర్లను ఎక్కువ రాబట్టేందుకు వడ్డీరేట్లు గణనీయంగా పెంచుతున్నాయి. పెద్దబ్యాంకులకంటే చిన్న బానయంకులే అధికంగా అంటే 8.10శాతంవరకూ వడ్డీరేట్లను ఆఫర్‌చేస్తున్నాయి. మార్కెట్ రిస్క్ లేకుండా స్థిరమైన రాబడులు వచ్చేందుకు ఈడిపాజిట్లు దోహదంచేస్తాయని అందువల్ల డిపాజిట్లవైపే ఎక్కువ మొగ్గుచూపిస్తున్నారు. అయితే ఆర్బీఐ పాలసీ నిర్ణయాలకు అనుగుణంగా వడ్డీరేట్లు తరచూ మారుతుంటాయి. డిపాజిట్ల కాలపరిమితిని అనుసరించి బ్యాంకులు కూడా వడ్డీరేట్లను సవరిస్తాయి. సూర్యోదయ్ స్మాల్‌ఫైనాన్స్ బ్యాంకు 30నెలల కాలానికిగాను 8.10శాతం రిటర్నులు ఇస్తోంది. ఇఎస్ఎఎఫ్ స్మాల్‌ఫైనాన్స్ బ్యాంకు 501 రోజులకుగాను 8శాతం వడ్డీ ఇస్తోంది. ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు 7.75శాతం 371 రోజులు, మూడేళ్ల కాలపరిమితి డిపాజిట్లకు వడ్డీ ఇస్తోంది. జనస్మాల్‌ఫైనాన్స్ బ్యాంకు ఏడాది, మూడేళ్లకు 7.50శాతం, మూడేళ్లు, ఐదేళ్లలోపు డిపాజిట్లకు 7.77శాతం ఇస్తోంది. ఉజ్జీవన్ స్మాల్‌ఫైనాన్స్24 నెలలకు గాను 7.55శాతం, ఎయు స్మాల్‌ఫైనాన్స్ 30 నెలల నుంచి 36 నెలల కాలానికిగాను 7.10శాతం వడ్డీ ఇస్తోంది. వడీరేట్లు అన్నీ కూడా .3 కోట్లలోపు డిపాజిట్లకు వర్తిస్తాయి. సీనియర్ సిటిజన్లకు మరికొంత ఎక్కువ బేసిస్ పాయింట్లు కలుస్తాయి.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Plot No. B-11, B-12, Industrial Estate, Anantapur.-515004. Phone:9848996402 Mail. vaartthaatp@gmail.com, RNI No.70088/97. Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.No. HSD/337/18-20 Air Surcharge: Delhi: 40 Ps.